పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
N 24 NEWS · AWJA NEWS · MEDIA TODAY
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 161 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 12-9-2026 పేజీలు 12 వెల 5/-

## డాలర్‌కు పగ్గం.. బ్రిక్స్‌కు జవసత్వాలు!

### కొత్త ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దిశగా బ్రిక్స్ దేశాల అడుగులు

**బ్రిక్స్ బిజినెస్ ఫోరం భేటీలో దేశాధినేతల కీలక ప్రసంగాలు**
**వాణిజ్యానికి అవరోధాలను తొలగించాలి: ప్రధాని మోదీ**
**ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బ్రిక్స్ దేశాల వైపు మళ్లుతోంది: పుతిన్**
**బ్రిక్స్ దేశాల మధ్య లావాదేవీలకు స్థానిక కరెన్సీ: పెజెష్కియాన్**
**నేటి ఉదయం బ్రిక్స్ ప్రధాన సదస్సు ప్రారంభం**
**పుతిన్, పెజెష్కియాన్‌లతో విడివిడిగా ప్రధాని మోదీ భేటీ**
**పుతిన్‌కు 'తిరుక్కురళ్' పుస్తకాన్ని బహూకరించిన మోదీ**
**రష్యా పర్యటనకు రావాలని మోదీకి పుతిన్ ఆహ్వానం**




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: మీడియా టుడే**
ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై పెత్తనం చెలాయిస్తున్న డాలర్‌కు చెక్ పెట్టడం, తద్వారా వాణిజ్య అడ్డంకులను తొలగించి... కొత్త ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తెరపైకి తేవడమే లక్ష్యంగా బ్రిక్స్ దేశాల అడుగులు పడుతున్నాయి. పశ్చిమాసియా సంక్షోభం సహా ఇటీవలి పరిణామాలతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యానికి, సరఫరా వ్యవస్థలకు ఎదురైన ఇబ్బందులకు చెక్‌పెట్టడం దిశగా చర్యల కోస ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ సదస్సును వేదికగా చేసుకుంటున్నాయి. శనివారం నుంచి ప్రారంభమవుతున్న బ్రిక్స్ సమావేశాలకు సన్నాహకంగా.. శుక్రవారం జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరం లీడర్ల సమావేశంలోనే.. ఆ దిశగా సంకేతాలు ఇచ్చాయి. వాణిజ్య అడ్డంకులను తొలగించి, జాతీయ కరెన్సీలతో లావాదేవీలు పెంచాలని.. పెట్టుబడులకు కొత్త మార్గాలు తెరవాలని ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పిలుపునిచ్చారు. ప్రపంచ వాణిజ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి సముద్ర మార్గాలు సురక్షితంగా ఉండటం, స్వేచ్ఛా నౌకాయానం, నావికుల భద్రత అత్యంత కీలకమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. నౌకాయాన స్వేచ్ఛకు భారత్ గట్టిగా మద్దతు ఇస్తుందని చెప్పారు. బ్రిక్స్ దేశాలు పెరుగుతున్న ఆర్థిక బలాన్ని పెట్టుబడులు, వాణిజ్యం, సాంకేతిక, వ్యాపార భాగస్వామ్యాలుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. "బ్రిక్స్ కూటమి, భాగస్వామ్య దేశాలు కలిపి ప్రపంచ జనాభాలో సగం, ప్రపంచ జీడీపీలో 40శాతం, ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతుకుపైగా వాటా కలిగి ఉన్నాయి. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ జీడీపీ 2.5 రెట్లు మాత్రమే పెరిగితే.. బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ 4.5 రెట్లు పెరిగింది.

# కమీషన్లు నాకెందుకు!?

## దేవుడు నాకు అన్నీ ఇచ్చాడు.. ఇంకా కక్కుర్తి ఎందుకు!?

**డబ్బులు కావాలనుకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో**
**వేల కోట్లు సంపాదించేవాడ్ని.. కక్కుర్తిపడే జాతకం కాదు నాది**
**జెన్‌జీ గురించి కాదు.. ఆల్ఫా, బీటాల గురించి ఆలోచిస్తున్నా**
**పేదలకు న్యాయం జరగాలనే విద్య, న్యాయ శాఖలు తీసుకున్నా**
**చట్టాన్ని కేంద్రం ఆమోదించగానే అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ**
**స్కిల్ డెవలప్‌మెంట్‌పై అధ్యయనానికి విదేశాలకు ఎమ్మెల్యేలు**
**కేటీఆర్‌ను చూసి అసహ్యించుకునేవాళ్లే, అసూయ పడేవాళ్లు లేరు**
**ఫీజు రీయింబర్స్‌మెంట్ పాపం నాది కాదు.. కేసీఆర్ సర్కారుది**
**కాలేజీలపై దాడులు చేసి మరీ ఫిరాయింపుల్ని ప్రోత్సహించింది**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, సన్నిహితుల కాలేజీలకే నిధులిచ్చింది**
**పాలమ్మితే, పూలమ్మితే వందల కోట్లు వస్తాయా!?:**
**అసెంబ్లీలో విద్యా విధానంపై లఘు చర్చలో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబరు 11 మీడియా టుడే**
"నేను కమీషన్లు తీసుకుంటున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఆ అవసరం నాకేంటి!? దేవుడు నాకు అన్నీ ఇచ్చాడు. కేవలం 17.5 ఏళ్లలోనే జడ్పీటీసీ నుంచి సీఎం దాకా అన్ని పదవులూ వచ్చాయి. కోట్ల మందిలో ఒకరికి ఇచ్చే అవకాశం ఇచ్చాడు. విద్య, వ్యాపారం.. పెళ్లి, పిల్లలను ఇచ్చాడు. ఇంకా నాకు కక్కుర్తి ఎందుకు ఉంటుంది?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తన బంధువులే జాతీయ నాయకత్వ స్థాయి వరకూ వెళ్లినా సీఎం కాలేకపోయారని, దేవుడు తనకు ఆ అవకాశం ఇచ్చాడని చెప్పారు. 'తెలంగాణ విద్యా విధానం'పై శుక్రవారం శాసన సభలో జరిగిన లఘు చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "నాకు డబ్బులే కావాలనుకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఈపాటికి వేల కోట్లు సంపాదించి ఉండేవాడిని. పుప్పాలగూడ, మంచిరేవులలో నేను ఎకరాల్లో రియల్ వ్యాపారం చేస్తున్నప్పుడు మైహోం వంటి వాళ్లు హైదరాబాద్‌లో గజాల్లో వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు. నాతో చదువుకున్నవారు ఇప్పుడు అమెరికాలో బిలియనీర్లుగా ఉన్నారు. నేనూ వాళ్లతో వెళ్లి ఉంటే సంపాదించుకుని ఉండేవాడిని. కానీ, అవేవీ మానసిక సంతోషాన్ని ఇవ్వవనే నేను ప్రజా జీవితంలోకి వచ్చాను. కేసీఆర్ కుటుంబంలా కక్కుర్తి పడే జాతకం నాది కాదు. నాతో ఉన్నవారికి సహాయం చేసే జాతకం నాది" అని వ్యాఖ్యానించారు. తనకు ఏమీ పైశాచిక కోరికలు ఉండవని, తాను ఇంటికి వెళ్లగానే రెండు నిమిషాల్లో నిద్ర పడుతుందని అన్నారు. ప్రస్తుతం జెన్‌జీ గురించి చర్చలు జరుగుతున్నాయని, కానీ తాను జెన్ ఆల్ఫా, జెన్ బీటాలకూ ఉపయోగపడే విద్యా విధానం గురించి ఆలోచన చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తలరాతని మార్చేది విద్య ఒక్కటేనని సంపూర్ణంగా విశ్వసించి.. ప్రపంచంలోని అత్యుత్తమ విధానాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నానన్నారు. "రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. ఈ విధానాన్ని కేంద్రం అడాప్ట్ చేసుకుని పీఎం సేత్ కార్యక్రమం చేపట్టింది. దాని కింద నాలుగు క్లస్టర్లనూ తెలంగాణకు తెచ్చుకున్నాం. కేంద్రం సహకరిస్తే అభినందనలు చెబుతూనే ఉంటాం. అలాగే, మా ప్రభుత్వం మంచి పనులు చేసినప్పుడు మాకూ అభినందనలు తెలపాలి" అని వ్యాఖ్యానించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలని, కానీ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో 17 మందికి ఒకరు ఉన్నారని, అందుకే, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పది వేల మంది టీచర్లను రిక్రూట్ చేసినట్లు చెప్పారు. బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో విద్యకు బడ్జెట్లో 6.53 శాతం కేటాయింపులుంటే.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 8.53 శాతానికి పెంచానని, మూలధన పెట్టుబడిని కూడా కలిపితే ఇది 18 శాతం దాకా ఉంటుందని వివరించారు.

# ప్రతి జిల్లా పరుగులు పెట్టాలి!

## ప్రజా సమస్యల పరిష్కారంలో 3 శాతమైనా మెరుగుపడాల్సిందే

**పనిచేయని వారిని బదిలీ చేయండి**
**సామర్థ్యం ఉన్న వారిని ఎంచుకోండి**
**భూములిచ్చిన వారికి ఉద్యోగం ఇవ్వాలి**
**అవసరమైతే నైపుణ్య శిక్షణ ఇవ్వండి**
**జాబ్‌మేళాలపై అవగాహన కల్పించండి**
**ఐటీఐ, పాలిటెక్నిక్‌లను పరిశ్రమలకు అనుసంధానించాలి: సీఎం చంద్రబాబు**
**కలెక్టర్లకు పలు అంశాలపై దిశా నిర్దేశం**
**వచ్చిన రోజే ఫైళ్లు క్లియర్ చేయాలి: సీఎం**



**అమరావతి, సెప్టెంబరు 11: మీడియా టుడే**
ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి విషయంలో జిల్లాలు వెనకబడ్డాయని, పీజీఆర్ఎస్ దరఖాస్తులను ప్రజల సంతృప్తి మేరకు పరిష్కరించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే, మండల స్థాయిలో అధికారులు నాలుగుసార్లయినా గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. ఇక నుంచి తప్పనిసరిగా గ్రామస్థాయి పర్యటనలు ఉండాలన్నారు. ఆ వివరాలను కూడా ప్రభుత్వానికి తెలియజేయాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీల్లోనూ ఈ ప్రక్రియ జరగాలని సీఎం పేర్కొన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి పీజీఆర్ఎస్(ప్రజా సమస్యల ఫిర్యా దు వ్యవస్థ) దరఖాస్తుల పరిష్కారంలో 3 శాతమైనా మెరుగుపడాలని, ఏడాదికి 10 శాతం వృద్ధి సాధించాలని చెప్పారు. సమర్థవంతంగా పనిచేయని ఉద్యోగులను పక్కన పెట్టి, ఫలితాలు సాధించే వారికే బాధ్యతలు అప్పగించాలన్నారు. కలెక్టర్ల సదస్సు రెండోరోజు సీఎం ప్రజాఫిర్యాదుల వ్యవస్థపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. పరిశ్రమల కోసం భూములిచ్చిన కుటుంబాలను ఆదుకోవాలి. ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు రావాల్సిందే. దీనికిగాను పరిశ్రమలకు ఎలాంటి నైపుణ్యాలు అవసరమో తెలుసుకుని వాటిపై ప్రజలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. భూములిచ్చినా ఉద్యోగాలు రాలేదన్న అసంతృప్తి ఏ ఒక్కరిలో ఉండకూడదు. నైపుణ్యం పోర్టల్ ద్వారా నిర్వహిస్తున్న జాబ్‌మేళాలు, ఇస్తున్న ఉద్యోగాలపై ప్రజలకు కనీస అవగాహన లేదు. దీనిపై విద్యాశాఖ అధికారులు దృష్టిసారించాలి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలతో పరిశ్రమలను అనుసంధానించి అవసరమైన నైపుణ్యాలు పొందేలా చూడాలి.'

**భూసమస్యలన్నీ మార్చి నాటికి పరిష్కారం**
వందల ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను మార్చి నాటికి పరిష్కరించాలని సీఎం చంద్రబాబు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు వివిధ జిల్లాల్లో 22ఏ జాబితాలో ఉన్న 232 అంశాలను పరిష్కరించామని రెవెన్యూ అధికారులు చెప్పారు. సుమారు రూ.5,000 కోట్ల విలువైన 31 వేల ఎకరాల భూములకు విముక్తి కల్పించామన్నారు. రైల్వేకోడూరు కండిషనల్ పట్టాల సమస్య, అనంతపురంలోని బంజరు భూముల సమస్యలను ఈ నెలలోనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. రీసర్వే పూర్తయిన భూములకు బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రత కల్పించాలి. నవంబరు 1 నుంచి రియల్‌టైమ్‌లో అనుసంధానించాలి. 45 రోజుల్లో బ్యాక్‌లాగ్‌లో ఉన్న భూ వివరాలు బ్లాక్‌చెయిన్‌లో పెట్టాలి." అని దిశానిర్దేశం చేశారు.

## ఓ వీరప్పన్.. ఓ రేవంత్!

**వీరప్పన్ అటవీశాఖ మంత్రి అయితే ఎలా ఉండేదో**
**భూ దందాల రేవంత్ సీఎం అవడంతో అలాగే ఉంది**
**కనీవినీ ఎరుగని స్థాయిలో రాష్ట్రంలో భూ దోపిడీ**
**హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాలపై రేవంత్ కన్ను**
**మంత్రులు కాదు.. అలీబాబా, 40 దొంగలు**
**నిషేధిత జాబితాలో భూములు పెట్టిన కాంగట?స్రను**
**ప్రజలు నిషేధించాలి: కేటీఆర్**



**హైదరాబాద్, సెప్టెంబరు 11: మీడియా టుడే**
గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ అటవీశాఖ మంత్రి అయితే పరిస్థితి ఎలా ఉండేదో భూ దందాలు చేసే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అవడంతో అలాంటి పరిస్థితే నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నేరపూరిత మనస్తత్వంతో ఒక ముఠాను ఏర్పాటు చేశారని, ఆ ముఠా కనుసన్నల్లోనే 22ఏ దందా నడుస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కాకముందు రేవంత్ ఆర్టీఐని అడ్డం పెట్టుకొని బ్లాక్‌మెయిల్ చేసి బతికేవారని ఆరోపించారు. భూములను కాపాడాల్సిన కాపలాదారులే కబ్జాదారులుగా మారారని, దేశచరిత్రలో కనీవినీ ఎరుగని భూ దోపిడీ ఇక్కడే జరుగుతోందన్నారు. ఈ వ్యవహారాలపై రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రతి స్కీం వెనుక ఒక స్కామ్ ఉంటుందని, గుడి, బడి, ఆస్పత్రి, స్మశానం నిర్మించాలంటే ప్రభుత్వం దగ్గర గజం భూమిలేదని, కానీ హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములపై సీఎం కన్ను పడిందన్నారు. అస్మదీయుల కోసం హిల్ట్ పాలసీని తీసుకొచ్చారని, పది వేల ఎకరాలను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అడ్డికి పావుశేరు లెక్కన భూములను విక్రయిస్తున్నారని మండిపడ్డారు. మూసీ పేరుతో వేల ఎకరాలు మింగే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఫార్మాసిటీని రద్దుచేసి ఫ్యూచర్ సిటీ పేరుతో భూ దందా చేస్తున్నారని, రూ.200 కోట్ల విలువైన భూమిని రూ.7 కోట్లకే కట్టబెట్టారని విమర్శించారు.

## బలపడనున్న అల్పపీడనం..

**నేడు ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు**
**దక్షిణ కోస్తాలో మోస్తరు వానలు**




**అమరావతి, మీడియా టుడే**
నైరుతి రుతుపవనాల సీజన్‌లో తొలిసారిగా అల్పపీడనం ప్రభావంతో ఉత్తరకోస్తాలో వర్షాలు కురుస్తున్నాయి. గురువారం ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శుక్రవారం ఉదయానికి ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాకు ఆనుకుని పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. శుక్రవారం సాయంత్రానికి ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని సముద్రంలో కొనసాగు తున్న అల్పపీడనం పశ్చిమ వాయవ్యంగా పయనించే క్రమంలో శనివారానికి తీవ్ర అల్పపీడనంగా బలపడనున్నది. ఆ తరువాత ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్ వైపు పయనించనున్నది. అల్పపీడనం ప్రభావంతో ఉత్తరకోస్తాలో శుక్రవారం పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం ఎనిమిది గంటల వరకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు కోస్తాలో ఎక్కువచోట్ల, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## అమెరికాపై ఇరాన్ చావుదెబ్బ

**బహ్రెయిన్‌లోని అమెరికా నేవల్ బేస్‌ను ధ్వంసం చేసిన ఇరాన్**
**అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్, నేవీ సెంట్రల్ కమాండ్‌కు ఇదే ప్రధాన కేంద్రం**
**జోర్డాన్‌లో ఒక ఏ-10 థండర్‌బోల్ట్, 8 ఎఫ్-15 యుద్ధ విమానాలూ ధ్వంసం**



**వాషింగ్టన్/టెహ్రాన్, సెప్టెంబరు 11: మీడియా టుడే**
తమ దాడులతో ఇరాన్ పూర్తిగా ధ్వంసమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటిస్తున్నప్పటికీ తన సత్తా తగ్గలేదని ఇరాన్ మరోసారి నిరూపించింది. పశ్చిమాసియాలో అమెరికా మిలిటరీకి అత్యంత కీలకమైన స్థావరాలను తీవ్రంగా దెబ్బతీసింది. ముఖ్యంగా అమెరికా నేవీ సెంట్రల్ కమాండ్‌కు, ఫిఫ్త్ ఫ్లీట్‌కు ప్రధాన కార్యాలయంగా ఉన్న బహ్రెయిన్‌లోని నేవల్ సపోర్ట్ యాక్టివిటీ (ఎన్ఎస్ఏ- బహ్రెయిన్)ను ఇటీవల ధ్వంసం చేసింది. ఈ విషయాన్ని అమెరికా నేవీ తాత్కాలిక కార్యదర్శి హంగ్ కావోనే స్వయంగా చెప్పటం గమనార్హం. ఇటీవల ఇరాన్ చేసిన క్షిపణి దాడులతో ఎన్ఎస్ఏ బహ్రెయిన్ దాదాపు పూర్తిగా ధ్వంసమైందని, అందులోని సిబ్బందిని ఇతర ప్రాంతాలకు తరలించినట్లు ఎపోక్ టైమ్స్ వార్తా సంస్థకు కావో తెలిపారు. దానిని పునరుద్ధరించే అవకాశం ఉందా లేదా? అనే అంశాన్ని తమ నిపుణుల బృందం పరిశీలిస్తోందని చెప్పారు. ఇప్పట్లో ఇక్కడ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని నేవీ అధికారులు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో అమెరికా నేవీకి ఎన్ఎ?సఏ -బహ్రెయిన్ చాలా ఏళ్లుగా ప్రధాన స్థావరంగా ఉంది. ఇరాన్ దాడుల్లో జోర్డాన్‌లోని అమెరికా యుద్ధ విమానాలు కూడా దెబ్బతిన్నాయి. గత మంగళవారం రాత్రి ఇరాన్ జరిపిన దాడిలో మువాఫక్ సాల్తీ ఎయిర్ బేస్‌లో నిలిపి ఉంచిన ఒక ఏ-10 థండర్ బోల్ట్-2తోపాటు 8 ఎఫ్-15 యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయని అమెరికా అధికారులను ఉటంకిస్తూ రాయిట ర్స్ వార్తా సంస్థ తెలిపింది. ఏ-10 విమానానికి చెందిన ఒక రెక్క పూర్తిగా తెగిపోయిందని, ఎఫ్-15 విమానాలు మాత్రం స్వల్పంగానే దెబ్బతిన్నాయని ఆ అధికారులు వెల్లడించారు. ఇరాన్ క్షిపణులను అడ్డుకొనేందుకు అమెరికా అత్యంత ఖరీదైన 30 పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణులను వినియోగించాల్సి వచ్చిందని రాయిటర్స్ పేర్కొంది. కాగా, అమెరికా కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ మే నెల రిపోర్టులో ఇరాన్‌తో యుద్ధంలో 42 యుద్ధ విమానాలు కోల్పోయినట్లు తెలిపింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ యుద్ధంలో 18 మంది అమెరికా సైనికులు చనిపోగా, 800 మంది వరకు గాయపడ్డారని రిపోర్టులు వెలువడ్డాయి. యుద్ధంలో తమకు జరిగిన నష్టంపై అమెరికా బహిరంగంగా ప్రకటన చేయటంపై ఇరాన్ సెటైర్లు వేసింది. నష్టం గురించి ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు సంతోషం అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శుక్రవారం ఎక్స్‌లో పేర్కొన్నారు.

# బీసీల ధర్మ పోరాట దీక్ష విజయవంతం



**నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 11**

కేంద్రం చేపడుతున్న జాతీయ జనగణనలో బీసీ కులగణన అంశం లేకపోవడాన్ని నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ధర్మ పోరాట దీక్షకు పిలుపునివ్వడం జరిగింది.అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ ప్రజలు బీసీల ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. బీసీ కులగణనను చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఏదైతే క్యాబినెట్లో తీర్మానించి శుక్రవారం వెనుకడుగు వేయడం సమంజసం కాదని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం జాతీయ జనగణనలో బిసి కుల గణన అంశాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో వంద సంవత్సరాల క్రిందట బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన బీసీ కులగణన తర్వాత ఇప్పటి వరకు బీసీల కుల గణన చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు.ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్క జంతువు లెక్క ప్రభుత్వం దగ్గర ఉంది కానీ బీసీల లెక్క లేకపోవడం విచారకరమని అన్నారు.బీసీలు ఎంతమంది ఉన్నారు అనే అంశం తెలిస్తే ఎక్కడ తమ పీఠాలు కదిలిపోతాయోనని బీసీల కులగణనను ప్రభుత్వాలు చేయడం లేదని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నాడు.బిసి కుల జరిగిన రోజే బీసీలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస ఆంజనేయులు అన్నారు వెంటనే బీసీ కులగణణ అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్తో పాటు బుస్స ఆంజనేయులు కొయ్యాడ శంకర్, శ్రీలత,బగ్గలి అజయ్, చంద్రకాంత్,సాయి బసవ,అపర్ణ, సురేందర్, సదానంద్, గంగాధర్,ఆర్టీసీ శ్రీనివాస్, నరసయ్య, అనిల్, జయ,రుక్మిణి, నరేందర్,దారం భూమన్న, సత్యనారాయణ, అంకంరావు తదితర బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాయత్రీ బ్యాంక్ 26వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా

**కోదాడ, సెప్టెంబర్ 11 (మీడియా టుడే)–:** ది గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 26వ వార్షికోత్సవ వేడుకలను కోదాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఖాతాదారులు బ్యాంక్‌ను సందర్శించి, బ్యాంక్ యాజమా న్యానికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ పున్న సత్యం, ఏరియా బిజినెస్ మేనేజర్ కె.సుధీర్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ కె. కుర్ర కిషోర్ పాల్గొన్నారు.ఖాతాదారులైన స్వామి శ్రీనివాసరావు, చల్లా వెంకటేశ్వరరావు, వెంకటాద్రి, సత్యనారాయణ, షేక్ రషీద్, అడ్వకేట్ యశ్వంత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని బ్యాంక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.రీజినల్ హెడ్ పున్న సత్యం మాట్లాడుతూ... “గాయత్రీ బ్యాంక్ గత 26 సంవత్సరాలుగా ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొని, వారికి మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందిస్తూ ముందుకు సాగుతోంది. ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా సేవింగ్స్, కరెంట్ ఖాతాలు, డిపాజిట్లు, గోల్డ్ లోన్లు మరియు వివిధ రుణ సదుపాయాలను అందిస్తున్నాము .ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ వేగవంతమైన, సులభమైన మరియు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలను అందించడమే మా లక్ష్యమని తెలిపారు. స్థానిక ప్రజలు, వ్యాపారులకు అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తూ ప్రాంతీయ అభివృద్ధికి బ్యాంక్ తన వంతు కృషి చేస్తోందన్నారు .భవిష్యత్తులో కూడా ఖాతాదారుల సహకారం, విశ్వాసంతో గాయత్రీ బ్యాంక్‌ను మరింత అభివృద్ధి



పథంలో ముందుకు తీసుకెళ్తామని” రీజినల్ హెడ్ పున్న సత్యం తెలిపారు.గత 26 సంవత్సరాలుగా బ్యాంక్‌పై విశ్వాసం, ఆదరణ చూపిస్తున్న ఖాతాదారులకు బ్యాంక్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# అచ్చంపేటలో ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 13):** అటవీ సంరక్షణ, వన్యప్రాణుల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ శుక్రవారం అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని అచ్చంపేటలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జి టి డి అచ్చంపేట నుంచి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వరకు అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాగర్ కర్నూల్ జిల్లా అటవీ అధికారి శ్రీ రేవంత్ చంద్ర, అచ్చంపేట, అమ్రాబాద్ డివిజనల్ అధికారులు శ్రీ యాష్ ప్రకాశ్ సింఘాల్,, శ్రీ చంద్ర శేఖర్ ఏ సి ఎఫ్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, ఫారెస్ట్ బీట్ అధికారులు, ఇతర సిబ్బంది మరియు జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిబ్బంది ర్యాలీలో పాల్గొని అటవీ సంరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.ర్యాలీ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో డిఎఫ్ఓ నాగర్ కర్నూల్ పాల్గొని అటవీ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులు, ప్రకృతి సంపదను కాపాడేందుకు అటవీ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అటవీ సంపదను కాపాడిన అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.అటవీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఎదుర్కొనే సవాళ్లను ప్రస్తావిస్తూ, అటవీ సంరక్షణలో అప్రమత్తత, అంకితభావం, సమన్వయం ఎంతో ముఖ్యమని తెలిపారు. భవిష్యత్ తరాలకు పచ్చని అడవులు, సమృద్ధిగా ఉన్న వన్యప్రాణి సంపదను అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని అటవీ అమరవీరుల సేవలను స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించారు. అటవీ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అటవీ అమర వీరుల కుటుంబీకులకు సన్మానం చేశారు.

# పద్మశాలి మహిళ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 11):** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాల్లో శుక్రవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 2026–28 సంవత్సరానికి పద్మశాలి మహిళ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలిగా పులిజాల కళ్యాణి, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శ్రావణి, కోశాధికారిగా కోట ప్రశాంతి మరియు కార్యవర్గ సలహాదారులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి మహిళ సంఘం నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన పులిజాల కళ్యాణి మాట్లాడుతూ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం మరియు పద్మశాలి మహిళ సంఘం అభివృద్ధికి తోడ్పడు తానని, పద్మశాలి సంఘం, శివాలయ కమిటీ చేసే ఉత్సవ కార్యక్రమాలు దిగ్విజయం కావడానికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలి పారు. మహిళ సంఘం అధ్యక్షు రాలుగా తనకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, ఆలయ కమిటి అధ్యక్షులు వనం పర్వతాలు, మహిళ సంఘం అధ్యక్షురాలు



దాసపత్రి శకుంతల, కోట దశరథం, పులిజాల శ్రీనివాసులు, చిలువేరు ధనరాజ్, దాసు శ్రీనివాసులు, కర్నాటి రాములు, వనం గీత, గుర్రం హైమావతి లు పాల్గొన్నారు.

### వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా

# ఆర్గనైజర్స్‌కు ప్రత్యేకంగా సమావేశం

**-ఎస్ ఐ. బి అశోక్**



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 11**

గణపురం మండలంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణపురం మండలం పరిధిలో వినాయకమండపాలు నిర్వహిస్తున్న ఆర్గనైజర్స్ అందరూ సెప్టెంబర్ 12–2026, శనివారం సాయం త్రం 4:00 గంటలకు గణపురం పోలీస్ స్టేషన్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని గణపురం పోలీసులు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుంది. వినాయక చవితి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు శాంతియుతం గా జరుపుకుటకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గణపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.కరుణాకర్ రావు పాల్గొంటారు.కావున గణపురం మండలం పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరడమైనది.

# పర్యావరణ హిత గణపతే ముద్దు


### సృజనాత్మక ‘ఎకో-ఏకదంత’ కార్యక్రమాన్ని నిర్వహించిన గీతం విద్యార్థులు




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 11 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు, గణేష్ చతుర్థిని పర్యావరణపరంగా బాధ్యతా యుతంగాజరుపుకోవడాన్ని ప్రోత్సహిం చేందుకు, ఆసక్తికరమైన, సృజనా త్మకమైన ‘ఎకో–ఏకదంత’ కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించారు. వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయంగా సహజమైన మట్టిని ఉపయోగించి గణేష్ విగ్రహాలను తయారు చేసి, వారు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. జీవవిచ్ఛిన్నమయ్యే పదార్థాలను ఎంచుకోవడం, విషపూరిత రంగులు, ప్లాస్టిక్ అలంకరణలకు దూరంగా ఉండటం, వ్యర్థాలను తగ్గించడం, సురక్షితమైన, నిర్దేశిత నిమజ్జన పద్ధతులను పాటించడం యొక్క ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం చాటి చెప్పింది. గణేష్ చతుర్థి విశ్వాసం, కళ, సమాజం, వేడుకలను అందంగా ఏకం చేస్తుంది. అయితే, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ), జీవవిచ్ఛిన్నం కాని అలంకరణలు, హానికరమైన పెయింట్స్ వంటి పదార్థాల వాడకం నిమజ్జనం సమయంలో జలాశయాలు, చెరువులు, నీటి వనరులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. హరితమయమైన, మరింత బాధ్యతాయుతమైన గణేష్ చతుర్థి దిశగా మొదటి, అత్యంత ముఖ్యమైన అడుగుగా సహజమైన మట్టి విగ్రహాలను ఎంచుకోవాలని ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమం ముగిసింది.

# ఈనెల 17 న పబ్లిక్ గార్డెన్‌లో ఘనంగా ప్రజా పాలనా దినోత్సవం

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 11:** ఈనెల 17 వతేదీన నాంపల్లి లోని పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే తెలంగాణా ప్రజా పాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం నిర్వహణా ఏర్పాట్లపై గురువారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, క్రిస్టినా చొంగ్తూ, శిఖా గోయల్, హైదరాబాద్ సి.పీ సజ్జనార్, ఆర్టీసీ ఎండి నాగి రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి తదితర సీనియర్ అధికారులు హాజయ్యారు.ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా పాలనా దినోత్సవాన్ని పబ్లిక్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 17 న ఉదయం అసెంబ్లీ ఎదురుగా గల అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పించిన అనంతరం పబ్లిక్ గార్డెన్ కు వస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపంవద్ద, పబ్లిక్ గార్డెన్ లో సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. నగరంలోని పలు ప్రధాన భవనాలకు , చారిత్రక కట్టడాలకు విద్యుత్ దీపాల అలంకరణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ కు గానూ ఈనెల 15 న పూర్తి డ్రెస్ రిహార్సల్స్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రజాపాలన దినోత్సవానికి వేయి మంది స్వయం సహాయక మహిళలతో పాటు రెండు వేల మంది హాజరవుతారని పేర్కొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం

**నూతన సభ్యులకు సీపీ డా. రమేష్, IPS, అభినందనలు**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 11:** సైబరాబాద్ పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఎస్సై శ్రీనివాస్ (హెచ్‌సీ--3046), ఉపాధ్యక్షుడిగా ఇన్‌స్పెక్టర్ శ్రీకర్‌బాబు (19435) ఎన్నికయ్యారు. ఎస్సై/ఏఎస్సై కేటగిరీలో ప్రియదర్శిని (3251), హెడ్ కానిస్టేబుల్ కేటగిరీలో కార్తిక్ శ్రీనివాస్ (3276), పోలీస్ కానిస్టేబుల్ కేటగిరీలో రాజేందర్ (5180) వైస్ ప్రెసిడెంట్లుగా ఎన్నికయ్యారు.వివిధ పదవులకు మొత్తం 29 మంది సభ్యులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ ద్వారా సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# మననూర్ ఐటిడిఏకు టివి టిజి కళాశాల తిరిగి ఇవ్వాలని వినతి


**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 11):**




అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ ఐటీడీఏ లో చెంచు టివి టిజి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన టీజీటీ డబ్ల్యూ ఆర్ సి ఓ ఈ టివి టిజి బాలురు కళాశాలలను అచ్చంపేట నియోజకవర్గంలో కొనసాగించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ కోరింది. ఈ మేరకు ఐటిడిఏ ఇంచార్జి పిఓ సలోని చాబ్రాకు వినతిపత్రం అందజేశారు. దూర ప్రాంతానికి వెళ్లి చదువుకోలేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వారు తెలిపారు ఇప్పటికే చేరిన వారిలో 50 మంది అడ్మిషన్లు రద్దు అయ్యాయని పేర్కొన్నారు.

# అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో వెలగని హైమాక్స్ లైట్లు

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 11):**



అచ్చంపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హైమాక్స్ లైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సాయంత్రం వేళలో ఈ చౌరస్తాలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని వెలుగు లేక కాలినడకన వెళ్లే పాదా చార్యులు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి లక్ష్మీ టాకీస్ వరకు దారి పొడవున వీధి దీపాలు వెలగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే లైట్లు పునరుద్ధరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# ఎన్ఎస్‌యుఐ నూతన అధ్యక్షులు యశ్వంత్ సన్మానించిన ఐఎన్‌టి యు సి తాలూకా నేతలు

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 11):**



ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఎన్ఎస్యుఐ అధ్యక్షులు యశ్వంత్ ని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారిని గుర్తిస్తుందని, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులుగా యశ్వంత్ ని నియమించినందుకు అచ్చంపేట ఐఎన్టీయూసీ హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి మంచి గుర్తింపు ఉంటుందని, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ నాయకత్వంలో పని చేస్తున్నందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గర్వంగా ఉందన్నారు.కాలర్ ఎగరేసి నేను కాంగ్రెస్ కార్యకర్తను అని చెప్పుకునే ధైర్యం కూడా ఉందని, ఇది కాంగ్రెస్ పార్టీ నిబద్ధత సన్మాన కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, తాలూకా కార్యదర్శి శ్రీరామ్ నాయక్, టౌన్ అధ్యక్షులు సలేశ్వరం, బల్మూర్ మండల అధ్యక్షులు చందు నాయక్, అచ్చంపేట మండల అధ్యక్షులు మౌలానా, ఐఎన్టీయూసీ బల్మూర్ మండల ఉపాధ్యక్షులు రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోతిరాం నాయక్,

మీడియా టుడే
శనివారం, సెప్టెంబర్ 12, 2026

# 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా జట్టు ఎంపికలు

**మహబూబ్‌నగర్. సెప్టెంబర్11(మీడియా టుడే):-**
ఈనెల 26, 27 తేదీలలో హనుమకొండలోని జే. ఎన్. స్టేడియంలో జరిగే 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అంతర్ జిల్లాల అండర్-14, అండర్-16, అండర-18, అండర్-20. బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే మహబూబ్ నగర్ జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు ఈనెల 12వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వహిస్తారని జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర తెలిపారు. ఆసక్తి గల బాలబాలికలు తమ ఎస్. ఎస్. సీ. మెమో లేదా తహశీల్దారు ద్వారా కుల ధృవపత్రం, లేదా మున్సిపల్ కమిషనర్ నుండి పుట్టిన తేదీ ధృవపత్రం వెంట తీసుకొని జిల్లా స్టేడియం మైదానంలో అథ్లెటిక్స్ కోచ్ సునీల్ కుమార్ కు ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని కోరారు00.

## ఘనంగా ఆచార్య వినోభాబావే 131వ జయంతి



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 11.**
భూధాన్ ఉద్యమ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినోభా భావే చిత్ర పటానికి పూల మాలలతో సత్కారించి వారి సేవలను స్మరించుకోవడం జరిగింది. ఆచార్య వినోభాభావే గారు మహాత్మా గాంధీ సమాకాళీకులు, మరియు స్వాతంత్ర సమర యోధులు కూడా. వీరు భారత దేశమంతా పర్యటించి భూస్వాముల భూములను సేకరించి నిరుపేదలకు పంచిపెట్టే ప్రయత్నంలో భాగంగా భూదానోద్యమాన్ని ప్రారంభించారు. వారి ఆశయాలను కొనసాగించేందుకు నూతనంగా ఏర్పాటైనా సంగారెడ్డి జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందా శ్రీనివాస్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ గంగారాం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజా గౌడ్, నాయిబ్రాహ్మణ జిల్లా కో ఆర్డినేటర్ ఎ నరేందర్, ు =ూ నాయకుడు మాణిక్యం ముదిరాజ్, యువజన సంఘం సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి 'ప్రేరణ' ఉత్సవాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కల్మల్‌చెరువు) విద్యార్థి ఎంపిక



**గరిడేపల్లి: సెప్టెంబర్ 11: మీడియా టుడే:**
కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన 'ప్రేరణ' ఉత్సవాలకు జాతీయ స్థాయిలో సూర్యాపేట జిల్లా కల్మల్‌చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి గుండబోయిన శ్రీరామ్ ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 20 మంది విద్యార్థులలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి శ్రీరామ్ ఒకరుగా నిలవడం విశేషం.?నవంబర్ 2026లో జిల్లా స్థాయిలో నిర్వహించిన పరీక్ష ఆధారంగా ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు జిల్లా నోడల్ స్కూల్ (జవహర్ నవోదయ) ప్రిన్సిపాల్ శ్రీ ఆదినారాయణ తెలిపారు. ఎంపికైన శ్రీరామ్‌కు గుజరాత్‌లోని వద్‌గర్‌లో ఉన్న చారిత్రాత్మక వెర్నాకులర్ పాఠశాలలో (ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రాథమిక విద్యనభ్యసించిన పాఠశాల) నవంబర్ 15 నుండి నవంబర్ 21 వరకు విలువలతో కూడిన విద్య పై ప్రత్యేక జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు.

**?పాఠశాలలో ఘనంగా సన్మానం:**
శ్రీరామ్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల జడ్పీహెచ్‌ఎస్ కల్మల్‌చెరువు ప్రధానోపాధ్యాయులు శ్రీ పిడమర్తి వీరబాబు మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో శ్రీరామ్‌ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. శ్రీరామ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు




**మహబూబ్‌నగర్. సెప్టెంబర్11(మీడియా టుడే):-**
మహబూబ్ నగర్ జిల్లా ఏదిరలోని మహత్మ జ్యోతి రావు పూలే (బుర్గుపల్లి) ఏదిర గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు, పరిశుభ్రత పాటించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేటిపిపి చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో బైఠాయించిన ఉద్యోగులు

**వైటిపిఎస్‌లో ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలి**

**కేటీపీపీ వద్ద భారీ నిరసనకు టీజీపీఈఏ పిలుపు**



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 11**
గణపురం మండలం చెల్పూర్ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం అన్ని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపిలో చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో ఉద్యోగులు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆగస్టు 29న టీజీపీఈజేఏసీ ప్రతినిధులు ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంల సీఎండీలతో నిర్వహించిన సంయుక్త సమావేశంలో పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఆయా సమస్యలపై రెండు వారాల్లో మరోసారి సమావేశం నిర్వహించి చర్చిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. అయితే ఇచ్చిన హామీకి విరుద్ధంగా జెన్‌కో యాజమాన్యం యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని బూడిద నిర్వహణ విభాగం, బొగ్గు నిర్వహణ విభాగాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు టెండర్లను ఖరారు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు టీజీపీఈజేఏసీ నేతలు ఆరోపించారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కేంద్ర టీజీపీఈజేఏసీ పిలుపు మేరకు కేటీపీపీ ప్రధాన ఇంజనీర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. యాదాద్రి విద్యుత్ కేంద్రంలోని బూడిద, బొగ్గు నిర్వహణ విభాగాల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ టెండర్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మన హక్కులు మన సంస్థలు మన బాధ్యత" అనే నినాదంతో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలను తక్షణమే నిలిపివేయాలని, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఈఏ కేటీపీపీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జపాన్‌లో గరిడేపల్లి ఉపాధ్యాయుడికి అంతర్జాతీయ ప్రశంసలు

**రీసెర్చ్ పేపర్ ప్రజెంటేషన్‌కు జపాన్ విద్యాశాఖ సంచాలకుల నుంచి ప్రశంసాపత్రం**

**అధ్యయన పర్యటన ప్రతినిధి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు చారుగుండ్ల రాజశేఖర్‌కు వెల్లువెత్తుతున్న అభినందనలు**




**గరిడేపల్లి: సెప్టెంబర్ 11: మీడియా టుడే:**
జపాన్‌లో జరిగిన అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటనలో స్థానిక ఉపాధ్యాయుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు చారుగుండ్ల రాజశేఖర్ ప్రత్యేక గుర్తింపు పొందారు. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ నేతృత్వంలో సెప్టెంబర్ 5 నుంచి 12 వరకు జరిగిన ఈ పర్యటనలో రాష్ట్రం నుంచి 29 మంది ఉపాధ్యాయులు, విద్యా నిపుణుల బృందం పాల్గొంది.?ఈ అధ్యయనంలో భాగంగా జపాన్‌లోని ప్రముఖ విద్యాసంస్థలను సందర్శించిన బృందం.. అక్కడి ఆధునిక విద్యా విధానాలు, రోబోటిక్స్, సాంకేతిక విద్య, ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి, మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల (జఔచీ) విద్యా పద్ధతులను లోతుగా పరిశీలించింది.?ఈ సందర్భంగా చారుగుండ్ల రాజశేఖర్ సమర్పించిన రీసెర్చ్ పేపర్ ప్రజెంటేషన్ అంతర్జాతీయ వేదికపై విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ప్రతిభను అభినందిస్తూ జపాన్ అంతర్జాతీయ విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ ఆఖావో ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందజేశారు.?అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటి గరిడేపల్లి ప్రాంతానికి, రాష్ట్రానికి పేరుప్రఖ్యాతులు తెచ్చిన రాజశేఖర్‌ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్, విజయీభవ ట్రస్ట్, కోదాడ అవొపా ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, కందిబండ వెంకటేశ్వరరావు, పైడిమర్రి నారాయణ రావు, పైడిమర్రి సత్యబాబు, అవొపా జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, మండల విద్యాధికారి ( ఎంఈఓ ) ఛత్రు నాయక్ మరియు స్థానిక ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉగ్రవాదం ప్రపంచానికే పెను ముప్పు: లక్ష్మారెడ్డి

**వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో మృతి చెందిన వారికి ఘన నివాళి**

**25 ఏళ్ల క్రితం అల్‌ఖైదా జరిపిన దాడిని గుర్తు చేసుకున్న KLR**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 11 న్యూస్**
: ప్రపంచానికి భవిష్యత్‌లోనూ ఉగ్రవాదం పెను ముప్పుగా మారే ప్రమాదం ఉందని కాంగ్రెస్ పార్టీ నేత, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 11, 2001న జరిగిన అమెరికా ఉగ్రదాడికి 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆయన మృతులకు నివాళు లర్పించారు. 25 ఏళ్ల క్రితం అల్‌ఖైదా ఉగ్రవాదులు జరిపిన దాడిలో 2,977 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో నాలుగు విమానాలను హైజాక్ చేసి వరల్డ్ ట్రేడ్ సెంటర్‌తో పాటు ఇతర ప్రాంతాలపై దాడులు జరిపారని గుర్తుచేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ప్రపంచం ఈ విషాద ఘటనను ఎప్పటికీ మరచిపోదన్నారు.

**భారత్‌పై ఉగ్రవాద ముప్పును అరికట్టాలి**
భారత్‌లోనూ ఉగ్రవాద మూలాలను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని లక్ష్మారెడ్డి కోరారు. ముంబై వరుస పేలుళ్లు, పార్లమెంట్‌పై దాడి, అక్షరధామ్ ఆలయం, ఢిల్లీ పేలుళ్లు, హైదరాబాద్‌లో గోకుల్ చాట్, లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లు, ఉరీ ఆర్మీ క్యాంప్, పుల్వామా జవాన్లపై ఆత్మాహుతి దాడి, పహల్గాం ఉగ్రదాడి వంటి ఘటనలను ఆయన ప్రస్తావించారు. ప్రపంచ దేశాలు ఆర్థిక, దౌత్య సంబంధాలతో ముందుకు సాగుతున్న తరుణంలో ఉగ్రవాదం పెను ప్రమాదంగా మారడం ఆందోళనకరమన్నారు. అన్ని దేశాలుకలిసికట్టుగా ఉగ్రవాదంపై పోరాటం చేయాల్సినఅవసరం ఉందని సూచించారు. అదేవి ధంగా సైబర్ టెక్నాలజీ, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి యువతనుమభ్యపెట్టి ఉగ్రవాదం వైపు మళ్లించే ప్రమాదం ఉందని, కేంద్ర నిఘా వర్గాలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని లక్ష్మారెడ్డి సూచించారు. జై భారత్... జై కాంగ్రెస్.

# తెలంగాణ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శం

**సిపిఐ రాష్ట్ర నాయకుడు గన్నా చంద్రశేఖర్ -పానుగోడులో 80వ సాయుధ పోరాట వార్షికోత్సవం**

**అమరజీవి అనుమాల లింగయ్య సేవలు అమోఘం- సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి**



**గరిడేపల్లి: సెప్టెంబర్ 11: మీడియా టుడే:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిస్వార్థమైనదని, ఆ వీర గాథ నేటి తరానికి ఆదర్శమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భావి తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.?తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 80వ వార్షికోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గురువారం ప్రత్యేక సభ నిర్వహించారు. సాయుధ పోరాట యోధుడు, పొనుగోడు మాజీ సర్పంచ్, తన ఆస్తిలో సొంత కుమారుడితో సమానంగా పార్టీకి వాటా పంపిణీ చేసిన అమరజీవి అనుమాల లింగయ్య స్తూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ--- నైజాం నవాబు నిరంకుశత్వానికి, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా "భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం" 1946 నుండి 1951 వరకు కమ్యూనిస్టుల నాయకత్వంలో చారిత్రాత్మక పోరాటం జరిగిందని గుర్తుచేశారు. 225 ఏళ్ల నిజాం పాలనలో మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ప్రజలపై వేధింపులు, మోయలేని పన్నులు మోపుతూ, మహిళలను తీవ్ర చిత్రహింసలకు గురిచేశారని మండిపడ్డారు. ఈ అరాచకాలను అడ్డుకోవడానికి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీల పిలుపుతో ప్రజలు ఆయుధాలు పట్టి 3,000 గ్రామాల్లో స్వయం పాలన సాధించారని వివరించారు.

**?చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ:**
ఈ వీరోచిత పోరాటం ద్వారా కమ్యూనిస్టులు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, ఈ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించారని చంద్రశేఖర్ గుర్తుచేశారు. కానీ, బీజేపీ మాత్రం ఈ పోరాటాన్ని హిందూ-ముస్లింల ఘర్షణగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. దేశంలో ఉన్న అనేక సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి తెలంగాణ సాయుధ పోరాటమే ప్రధాన మార్గదర్శకంగా నిలిచిందన్నారు.?ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బిల్లా కనకయ్య, మండల నాయకులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, రంగాపురం సర్పంచ్ కట్టా కళ్యాణి, ప్రతాని సైదులు, చేవ్వా వెంకన్న, ఇతర కమ్యూనిస్టు ప్రజాసంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువుల్లో ఆర్థోపెడిక్ సర్జరీ శిక్షణలో డా పి పెంటయ్య



**కోదాడ, సెప్టెంబర్ 11 (మీడియా టుడే)-:**
జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (×జూ=) ఆర్థిక సహకారంతో హైదరాబాద్ లోని శ్రీ పి వి నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం నందు నిర్వహిస్తున్న పశువుల్లో ఆర్థోపెడిక్ సర్జరీ పై మూడు రోజుల శిక్షణ కు హాజరైన కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య . ఈ శిక్షణకు ఎంపిక చేయబడిన పశువైద్యులు హాజరు కాగా మహారాష్ట్రకు చెందిన ప్రముఖ ఎముకల ప్రత్యేక సైంటిస్ట్ డా హరిప్రసాద్ ఐతాల్ ప్రత్యేకంగా పాల్గొని కాలు విరిగి పండు పడి నడవలేని ఒక ఆ ఆవుకి "బాహ్య వలయ రింగుల రాడ్ల కట్టు కై అరుదైన పరికరాలు తీసుకు వచ్చి అరుదైన ఎముకల శస్త్ర చికిత్స నిర్వహిస్తూ అలాగే గాడ్ ఆఫ్ ఎముకల స్పెషలిస్ట్ గా పేరుపొందిన ప్రొఫెసర్ డా రఘునాథ్ వంటి అనుభవ శాలీ శిక్షకులతోపశు వైద్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తో కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో మునుముందు పశువుల్లో అత్యంత జటిలమైన సమస్యలకు సైతం శస్త్ర చికిత్సలుచేయడానికి పయోహపడుతుందని అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు.

# ఈనెల 15 నుండి విద్యార్థులకు కంటి పరీక్షలు

## జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి




**వరంగల్, సెప్టెంబర్ 11(మీడియా టుడే):**
ఈ నెల 15 నుండి డిసెంబర్ 31 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో శుక్రవారం ఆర్ బి ఎస్ కె వైద్యులు, సిబ్బంది, ఆప్థాల్మిక్ అధికారులు, డైస్ ఆప్టిమిస్ట్ లకు ఈ నెల 15 నుంచి పాఠశాలలో నిర్వహించబోతున్న పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షల శిబిరాల గురించి సంసిద్ధత సమావేశం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్ష శిబిరంలు వారంలో 3, 4 రోజులు ఉంటాయని, వరంగల్ జిల్లాలో 5 ఆర్ బి ఎస్ కె టీమ్ లు , టీమ్ కు ఒక ఆప్టిమిస్ట్, ఆప్తాల్మిక్ అధికారి తో కలిసి జిల్లా లోని అన్ని పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. రిఫ్రాక్టివ్ ఎర్రర్ వున్న వారికి కంటి అద్దాలకు సిఫారసు చేస్తారని, ఇతర కంటి సమస్యలను గుర్తిస్తే వారిని ఉన్నత ఆసుపత్రి కి రిఫర్ చేస్తారన్నారు. ప్రతి ఒక టీమ్ రోజుకు 300 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ చేయాలని అన్నారు. అదే రోజు, రోజు వారి నివేదికను జిల్లా, రాష్ట్ర కార్యాలయాలకు పంపాలన్నారు. కార్యక్రమంకు సంబంధించిన కార్యాచరణ ను తయారు చేయాలని, విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, స్థానిక వైద్య అధికారి, ఇతర సిబ్బంది తో సమన్వయము చేసుకొని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ/ ప్రోగ్రాం అధికారి(సి ఎచ్ ఐ) డా.ప్రకాష్, ఆర్ బి ఎస్ కె వైద్య అధికారులు, స్టాఫ్, ఆప్తాల్మిక్ అధికారి, డైస్ ఆప్టిమిస్ట్ పాల్గొన్నారు.

# ఏఐ అనలాగ్, ఇంజనీరింగ్ భవిష్యత్తుపై ఆతిథ్య ఉపన్యాసం

**పటాన్ చెరు ప్రతినిధి,
మీడియా టుడే, సెప్టెంబర్ 11 :**
ఆస్టర్ క్వాంటా వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారిప్రదీప్‌వి.పైదా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఏఐ అనలాగ్, ఇంజనీరింగ్ భవిష్యత్తు' అనే అంశంపై శుక్రవారం విజ్ఞానదాయకమైన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం నిర్వహించింది. ఈ ఉపన్యాసంలో ఏఐ, అనలాగ్ టెక్నాలజీల కలయిక, వీఎల్ఎస్ఐ డిజైన్, సిస్టమ్ ఆవిష్కరణలపై వాటి ప్రభావం, ఇంకా ఇంజనీరింగ్ లో అభివృద్ధి చెందుతున్న పోకడలు, అవకాశాలను విశ్లేషించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థులను విమర్శనాత్మకంగా ఆలోచించడానికి, ప్రశ్నలు అడగడానికి, ఇంజనీరింగ్ సవాళ్లను పరిష్కరించడానికి ఆచరణాత్మక పద్ధతులను అన్వేషించడానికి ప్రోత్సహించారు. ఏఐ-సిద్ధంగా ఉన్న సెమీకండక్టర్ డిజైన్ పరిసరాలను అభివృద్ధి చేస్తూ, సెమీకండక్టర్ డిజైన్ ను వేగవంతంగా, మరింత సరసమైనదిగా, అందుబాటులోకి తీసుకు రావాల్సిన ఆవశ్యకతను పైదా వివరించారు. సర్క్యూట్ సిమ్యులేషన్ కు వెళ్లే ముందు, విద్యార్థులు మొదట కాగితంపై సమస్యలను ఊహించుకుని,పరిష్కరించాలని ఆయన సూచించారు. అలాగే స్పెసిఫికేషన్ షీట్లను తెలివైన సర్క్యూట్ డిజైన్లుగా మార్చగల ఏఐ సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. విద్యార్థులను లోతుగా ఆలోచించేలా, నిరంతరం నేర్చుకునేలా, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో నైపుణ్యం సాధించేలా ప్రోత్సహిస్తూ, గీతం విద్యార్థులకు ఆస్టర్



క్వాంటా సేవలను, పారిశ్రామిక అవకాశాలను విస్తరించడానికి ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకునేందుకు గల అవకాశాలపై ఆయన ఆసక్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్.ఎం., పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్ లాంటిప్రతిపక్ష నాయకుడు ఉండటం మనకు సిగ్గుచేటు

## టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇందిర శోభన్

**నిజామాబాదు సెప్టెంబర్ 11
(మీడియా టుడే ప్రతినిధి):**
ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి , టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇందిర శోభన్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడ్తూ మా ప్రభుత్వం వచ్చి సుమారు 1000రోజులు పూర్తి అయినది.దాంట్లో భాగంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏదయితే వాగ్దానాలు చేసామో అవి తుచా తప్పకుండ అమలు చేసాం.మరి ఫార్మ్ హౌస్ లో పడుకున్న కెసిఆర్ మా పార్టీ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకంగా నినాదాలు, ధర్నాలు చేయండి అని పిలుపునివ్వడం అదే సమయంలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న సమయంలో కెసిఆర్ సూచనల మేరకు ఒక పక్కన అల్లుడు, కుమారుడు వారి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి మన స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం, మహిళల ముందు చొక్కాలు విప్పుకొని అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి మరియు తాత మధు పై సస్పెండ్ చేయడం జరిగింది.స్పీకర్ ని అవమానించి నందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడం జరిగింది .కెసిఆర్ ని నిద్రలేపెందుకు మా నాయకులు నర్సారెడ్డి 1000డప్పులతో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఆ ప్రదేశంను పసుపు నీళ్లతో శుభ్రం చేయడం దొరల అహంకారని తెలియజేస్తుందని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కి రాష్ట్రంలో పుట్టగతులు ఉండవని ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర అధికార ప్రతినిధి ఇందిర శోభన్ మాట్లాడుతు ఈరోజు ప్రతి పక్ష నాయకుడిగా అసెంబ్లీకి రాకుండా ప్రజాధనం వృధా చేసున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటి వరకు దాదాపు 24కోట్లు ఖర్చు చేసారని, కేవలం 1000రోజుల్లో 3రోజులు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు ఉండటం మనకు సిగ్గుచేటని, బిఆర్ఎస్ అధికారంలోకి రాకముందు రాష్ట్ర ఆర్థిక స్థితి బాగుండేదని కెసిఆర్ వచ్చాక రాష్ట్రమును అప్పుల తెలంగాణగా మార్చారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులను కడ్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని ఇవి ప్రతి పక్ష నాయకులకు కనపడట్లేదా అని ప్రశ్నించారు? తెలంగాణలో ఉన్న ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలకు కెసిఆర్ గురించి బిఆర్ఎస్ గురించి తెలిసేలా కాంగ్రెస్ నాయకులువివరించాలన్నారు. 1000రోజుల పాలనను అసెంబ్లీలో చర్చిస్తారానే ఉద్దేశ్యంతో కేటీఆర్,హరీష్ రావ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ ముందు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించరని, స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని, మహిళా పోలీసుల ముందు చొక్కాలు విప్పి నీచంగా ప్రవర్థించరాని, ఇటువంటి వాటిని తెలంగాణ సమాజం క్షమించదన్నారు.ఈరోజు సబితమ్మ, సునీత లక్ష్మరెడ్డి, కోవా లక్ష్మి ను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్‌డ్రామాలు చేస్తుందని, వీళ్ళు ఒక్కపుడు కాంగ్రెస్ పార్టీలో అధికారం అనుభవించి బిఆర్ఎస్ లోకి వెళ్లారని, ఇప్పటికయినా వీళ్ళు బిఆర్ఎస్ మాయలో పడి తెలంగాణ ప్రజలకుమోసం



చేయకుండా ఉండాలని తెలిపారు.రాష్ట్రలో అనేక సార్లు బిఆర్ఎస్‌పార్టీ దళితులను అన్ని రకాలుగా మోసం చేస్తూనే ఉందని, బిఆర్ఎస్ పార్టీకి దళితులు తగిన గుణ పాఠం చెబుతారన్నారు.అదే విధంగా బీజేపీ ప్రభుత్వం కూడా దళితుల పట్ల కపట ప్రేమ చూపుతుందని, బిఆర్ఎస్, బీజేపీ రెండు ఒకే దొరనితో వెళ్తున్నాయని, రోబోయే రోజుల్లో బిఆర్ఎస్, బీజేపీ లకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.
ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరత్, రత్నాకర్ గౌడ్, గాదారి గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ గౌడ్, బున్నే రవిందర్, జిల్లా ౹౹ సెల్ అధ్యక్షులు యాదగిరి, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి భక్త వత్సలం, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, పోల ఉషా, స్వప్న, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్, రఘు, సాయికుమార్, గణేష్, సుభాష్, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివోఏల సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి

**మీడియా టుడే నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి
(సెప్టెంబర్ 11):**
వివో ఎలా సర్ఫ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావును ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీజా శ్రీనివాసులు కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూవివోఏలకు ఉద్యోగుల ప్రభుత్వం గుర్తించి నెలకు 18000 ఇవ్వాలని ఏఐటియుసి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు బిజ్జా శ్రీనివాసులు వివోఏల సర్ఫ్ ఉద్యోగుల జీవితాలు అచోర గోచరంగా మారాయని అన్నారు, గత 25 సంవత్సరాల నుండి వెట్టిచాకిరికి గురవుతున్నారని, ప్రస్తుతం రూ,5000,లు నెలకు జీతాలు చెల్లిస్తున్నారు, నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని చిన్న గ్రామపంచాయతీలకు 20 లక్షల నుండి 50 లక్షల వరకు స్పెషల్ పండు కింద ఇవ్వాలని, సెల్ఫ్ ఉద్యోగులకు 18000 నెలకు ఇవ్వాలని, గ్రామాలలో మహిళ సంఘాల ద్వారా ఏ ప్రతి పని అయినా బలవంతంగా చేయించుకుంటారని, కానీ జీతం పెంచడంలో పూర్తి విఫలం చెందారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానన్న హామీని అమలు చేయాలని నెలకు 18000 ఇస్తానని చెప్పి నేటికీ వాగ్దానంగానే మిగిలిపో యిందని అన్నారు, వెట్టి చాకిరికి గురవుతున్న ఏకైక సంస్థ వివో ఏల సంస్థని అన్నారు,ఈ విషయమై సాంబశి వరావు సానుకూలంగా స్పం దించి అసెంబ్లీలో ప్రస్తావి స్తానని తెలిపారని వారన్నారు, ఇప్పటికైనా వివో లను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిం చాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మధు గౌడు, శివ కృష్ణ, విష్ణు, అనిత తదితరులు పాల్గొన్నారు,



# బిఆర్ఎస్ , బిజెపి రెండు కూడా దళిత వ్యతిరేక పార్టీలే

**బిఆర్ఎస్ కు దళితుల పట్ల చిన్న చూపు ఉంది..**
**వారి ప్రభుత్వ హయాంలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు..**
**బిజెపి రామ్ లీలా మైదానాన్ని శుద్ధి చేయడం వారి దళిత వ్యతిరేకతకు నిదర్శనం..**
**సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి దళితులను ఎందుకు ఆహ్వానించలేదు..**
**ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైంది..-కెసిఆర్ కు అన్ని విషయాలపై అవగాహన ఉంది..**
**కానీ ఆయన ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారు..**



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 11**
దేశంలోనూ మరియు రాష్ట్రంలోనూ దళితులపై వ్యతిరేక ధోరణి కొనసాగుతుంది...కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మల్లికార్జున్ ఖర్గే రామ్ లీలా మైదానంలో సమావేశం తర్వాత ఆ స్థలాన్ని గంగాజలంతో శుద్ధి చేయడం, బిఆర్ఎస్ పార్టీ దళిత స్పీకర్ను అవమానించడం, ఎర్రవెల్లి ఫామ్ హౌస్ ను పసుపులతో శుద్ధి చేయడం ఇవన్నీ వారి దళిత వ్యతిరేక ధోరణికి నిదర్శనం... రెండు పార్టీలు.. దళితుల పట్ల తమ పైశాచిక ఆనందాన్ని ప్రదర్శిస్తున్నారు గత దశాబ్ద కాలంగా రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదు..అసెంబ్లీ సమావేశాలలో ప్రశ్నించకుండా సభ సమయాన్ని వృధా చేస్తున్నారు...కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు.. మహిళా కానిస్టేబుల్ ల పట్ల బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరు బాధాకరం..నేరెళ్ల బాధితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు..బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇసుక లారీలను అడ్డుకున్నందుకు కేటీఆర్ నియోజకవర్గ అయినా నేరెళ్లలో దళిత సోదరులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు.. పేరుకు మాత్రమే అంబేద్కర్ సచివాలయం..సచివాలయం కు పేరు మాత్రమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం అని పెట్టారు. కానీ అగ్రవర్ణాల వారితో మాత్రమే అక్కడ పూజా సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.. కానీ.దళితుల, గిరిజనులను ను ఆహ్వానించలేదు.. పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహాన్ని కూడా జిహెచ్ఎంసి వాహనాల్లో తరలించారు..

**ప్రతిపక్ష పాత్ర పోషించడంలో బిఆర్ఎస్ విఫలమైంది..**
బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను చూసి ఈర్ష పడుతుంది.. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో పూర్తిగా విఫలమైంది.. ప్రభుత్వ పథకాలలో ఏమైనా లోపాలు ఉంటే ఎత్తిచూపాల్సిన ప్రతిపక్ష పార్టీ తమ వైఫల్యాలను తప్పిపుచ్చుకోవడానికి అసెంబ్లీ సమావేశాలు జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగడుతుందని దురుద్దేశంతో సభ నడవకుండా బి ఆర్ ఎస్ ప్రయత్నించింది.. అందులో భాగంగానే స్పీకర్ వాళ్ళ అమ్మను అవమానించారు.. పోలీసులను బిఆర్ఎస్ నాయకులు దుర్భాషలాడారు, దాడులకు పాల్పడ్డారు.

**కెసిఆర్ కు అన్ని విషయాలపై అవగాహన ఉంది..**
ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ కు రాష్ట్రం పై పూర్తిస్థాయి అవగాహన ఉంది.. రేవంత్ రెడ్డి లాంటి యువ నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లడంలో ఆయన విలువైన సూచనలు చేయవచ్చు..
కానీ ఆయన వారి సంబంధికులకు ఏమైనా జరిగితేనో చనిపోతే మాత్రమే బయటకు వస్తున్నారు.. ఆయనకు అనుభవంతో మంచి సూచనలు ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోవచ్చు ప్రతిపక్ష నాయకుడిగా తన పాత్ర పోషించవచ్చు కానీ అలా చేయకుండా కేవలం ఫామ్ హౌస్ కు మాత్రమే పరిమితం అవుతున్నారు అని అన్నారు...

# విద్యుత్ అధికారులను అడ్డుకున్న రైతులు

**చివ్వెంల, సెప్టెంబర్ 11
(మీడియా టుడే):**



చందుపట్ల గ్రామంలో రైతులకు విద్యుత్‌పై అవగాహన సదస్సు నిర్వహించేందుకు వచ్చిన విద్యుత్ శాఖ ఏఈ, డీఈ, ఇతర అధికారులను గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో రైతులు అడ్డుకున్నారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను 24 గంటల పాటు అందించాలని, అది సాధ్యం కాకపోతే కనీసం 14 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాపై అవగాహన సదస్సులకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం కూడా రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని అన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రైతుల పొలాల వద్దకు వచ్చి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని కోరారు.దీంతో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి పొలాల వద్దకు వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, డీఎస్ఓ జిల్లా కార్యదర్శి భాషిపంగు సునీల్, గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు కోడిబండ్లయ్య, రవి, రైతులు గుద్దేటి చిన్న వెంకన్న, శిగ వీరస్వామి, చెరుకు నగేష్, ధరావత్ భాస్కర్, ధరావత్ హేముల, భూక్య ఎంకన్న, నల్లగొండ లింగయ్య, నాగేష్, రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు

**మహబూబ్‌నగర్. సెప్టెంబర్11(మీడియా టుడే):-**



మహబూబ్ నగర్ జిల్లా 5వ డివిజన్ లో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు అఖిల్, వరుణ్ తేజ్, నేహల్ కరీంనగర్ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి యోగ క్రీడా పోటీలలో పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు.పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులను ఈ స్థాయికి ప్రోత్సాహం అందించిన పీఈటి శ్రీనివాస్ అభినందించారు.

# దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం దుర్మార్గమైన చర్య

**బీఆర్ఎస్ పార్టీ దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**డి హెచ్ పి ఎస్ డిమాండ్.**




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 11):**
దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేశారనే ఘటనపై దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దళితులు నడిచిన ప్రదేశం అపవిత్రమైందన్న భావనతో దానిని శుద్ధి చేయడం అత్యంత దుర్మార్గమైన, కుల వివక్షను ప్రతిబింబించే చర్య అని నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం ఒక వ్యక్తిని మాత్రమే అవమానించిన చర్యగా చూడరాదని, ఇది మొత్తం దళిత సమాజం ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యగా పరిగణించాలని వారు అన్నారు. కులం ఆధారంగా మనుషుల మధ్య ఉన్నత నీచ భావాలను ప్రదర్శించడం ప్రజాస్వామ్య సమాజానికి అవమానకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనను బహిరంగంగా ఖండించడంతో పాటు, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డి హెచ్ పి ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కుల వివక్ష, అంటరానితనం. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రతి చర్యను డి హెచ్ పి ఎస్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని, రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమిస్తుందని వారు తెలిపారు. కుల వివక్ష నిర్మూలన కేవలం చట్టాలతోనే సాధ్యం కాదని, కుల దురహంకార భావజాలానికి వ్యతిరేకంగా సామాజిక చైతన్య ఉద్యమం కూడా అవసరమని వారు అన్నారు. దళితులు నడిచిన నేలను శుద్ధి చేయాల్సిన అవసరం లేదని, మారాల్సింది నేల కాదని కుల వివక్షతో కలుషితమైన మనస్తత్వాలని వారు పేర్కొన్నారు. దళితుల ఆత్మగౌరవం, సమానత్వం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం డి హెచ్ పి ఎస్ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు కొత్త రామస్వామి, బండి శ్రీను, కల్మూరి విష్ణు, బండి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలి

**ఆధునిక సాంకేతికతతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం.**

**ప్రజావాణి, భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, సెప్టెంబర్ 11 (మీడియా టుడే)**
:జిల్లాలో రెవెన్యూ సేవలను మరింత వేగవంతం చేసి, ప్రజలకు వేగంగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గ్రామీణ రెవెన్యూ సర్వేల నుంచి మొదలుకొని ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం వరకు ప్రతి అంశంలోనూ పారదర్శకత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యల తీవ్రతను తగ్గించి, ప్రజలకు మేలైన సేవలు అందించడమే లక్ష్యంగా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో వెబెక్స్ ద్వారా భూ భారతి, ప్రజావాణి దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, సర్వే శాఖలు సంయుక్తంగా చేపడుతున్న గ్రామ సర్వే ప్రక్రియ ఇకపై మరింత సమర్థవంతంగా పని చేయాలని తెలిపారు. తహసీల్దార్లు, సర్వేయర్లు సమన్వయంతో ప్రతివారం పురోగతి నివేదికలు అందిస్తూ, సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించేందుకు అధునాతన ఏఐ, డిజిటల్ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో గంటల సమయం పట్టే నివేదికలు, డ్రాఫ్టింగ్ పనులను సాంకేతికత ద్వారా కేవలం కొన్ని నిమిషాల్లోనే నాణ్యతతో పూర్తి చేయవచ్చని వెల్లడించారు. దీనివల్ల అధికారుల పనిభారం తగ్గడమే కాకుండా, పౌరులకు వేగవంతంగా సేవలు అందుతాయన్నారు.

**భూసమస్యలపై ప్రత్యేక దృష్టి :**
మండలాల వారీగా దీర్ఘకాలంగా వేధిస్తున్న ప్రధాన భూసమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక జాబితా రూపొందించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులతో పాటు 60 రోజులకు పైబడి పెండింగ్‌లో ఉన్న భూభారతి కేసులను ప్రాధాన్యతాక్రమంలోపరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి. హరి సింగ్ డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సంబంధిత సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 కరెంట్ ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదు

**- రైతుల పంటలు ఎండిపోతే రైతుల ఆగ్రహానికి గురి కాక తప్పదు**

**రైతులకు సరిపడా కరెంట్ ఇవ్వకుంటే హైవేను దిగ్బందిస్తాం, సబ్స్టేషన్లు ముట్టడిస్తాం**

**సూర్యాపేట ఎస్ఇ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్.**



**సూర్యాపేట బ్యూరో, సెప్టెంబర్ 11(మీడియా టుడే)**
ప్రస్తుతం ఎల్నివో వర్షాభావ పరిస్థితుల్లో ఉన్న కొద్దిపాటి బోరు బావుల కింద రైతులు వేసుకున్న పంటలు సాగు చేసుకుందామంటే రైతులకు కరెంట్ ఇచ్చే సోయి ప్రబుత్వానికి లేదని రైతుల పంటలు ఎండిపోతే ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడ నియోజకవర్గంలో కరెంట్ కోతలు నివారించాలని రైతులకు కనీసం 12గంటల నాణ్యమైన విద్యుత్ను అందించాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలసి ఎస్ఇ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఎస్ఇ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులున్నాయని ఉన్న కొద్దిపాటి బోరు బావుల కింద తిండి గింజల మందం సాగు చేసుకుంటే కరెంట్ కోతలతో వేసుకున్న పంటలు కళ్లముందే ఎండిపోతుంటే భరించలేని రైతులు రోడ్లపైకి వచ్చి దర్నాలు చేసిన నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రబుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రబుత్వం బొగ్గు అమ్ముకొని రైతును రోడ్డు మీద పడేస్తుందన్నారు. కృష్ణానీటిని పక్క రాష్టానికి తీసుకుపోతుంటే నిద్ర పోతున్నారని నిజంగా పంటలు పండితే దాన్యం ఎక్కడ కొనాల్సి వస్తుందోనని రైతులు పంటలు పండించకుండా ప్రభుత్వం కరెంటు, నీళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పచ్చని పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉంది కాబట్టి రైతుల పక్షాన నాణ్యమైన విద్యుత్ను కనీసం 12గంటలైనా ఇవ్వాలని, చెరువులు నింపుకునేందుకు భూగర్భజలాలు పెరగడానికి ఉపయోగపడే సాగర్ నీళ్ళను రైతులకు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇటీవల మిర్యాలగూడెంలో కేటీఆర్ సభ పెట్టి చెప్పినట్లుగా ఆయకట్టు ప్రాంతానికి ఏ రకంగా నీళ్ళు ఇస్తారో క్యాలండర్ ప్రకటించాలని లేని పక్షంలో తప్పకుండా పాదయాత్ర మొదలు పెడుతామన్నారు. కరెంట్ నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని రైతుల మోటార్లు కాలిపోతున్నాయని దీంతో అదనపు భారం పడుతుందని ట్రాన్సఫార్మర్లు కాలిపోతే నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. పదేళ్ళ కేసీఆర్ పాలనలో కనురెప్ప పాటు కూడా కరెంట్ పోని రాష్ట్రంలో మళ్ళీ కరెంటు ఎప్పుడు ఉంటుందో తెలియని ఆయోమయ పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉన్నతాధికారులకు సూచనలు చేసి సక్రమంగా నాణ్యమైన విద్యుత్ను రైతులకు అందించి పంట పొలాలను కాపాడాలన్నారు. అలాగే రైతులకు ఎన్నెన్ని రోజులు నెలకు ఎన్నిసార్లు ఎప్పుడెప్పుడు కోతలు అయ్యేంత వరకు నీళ్లను విడుదల చేస్తారో క్యాలండర్ను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు వెంటనే మరమత్తు చేయాలని, ఉదయం సాయంత్రం వేలల్లో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని, విద్యుత్ ట్రిప్పింగ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రస్తుతం ఎస్ఇని కలసి విన్నవించామని తీరు మారకుంటే సక్రమమైన విద్యుత్ రాకపోతే హైవేని దిగ్బందిస్తామని, రైతుల సమన్వయంతో అన్ని సబ్స్టేసన్లు ముట్టడిస్తామని రైతుల పక్షాన రైతుల కోసం బీఆర్ఎస్ ముందుండి పోరాడుతుందన్నారూ.

# వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌పై అవగాహన

**జయముఖి ఫార్మసీ కళాశాలలో క్విజ్ పోటీలు**



**నర్సంపేట పట్టణం సెప్టెంబరు 11,మీడియా టుడే.**
కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) పిలుపు మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట జయముఖి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027'పై అవగాహన కార్యక్రమం, క్విజ్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. 30వ జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'మై భారత్' పోర్టల్ ద్వారా విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. వాసుదేవమూర్తి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమన్నారు. స్వామి వివేకానంద ఆలోచనలు, ఆదర్శాలు యువతకు మార్గదర్శకమని తెలిపారు. 'వికసిత్ భారత్ఏ2047' లక్ష్య సాధనలో విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలతో భాగస్వాములు కావాలని సూచించారు. క్విజ్, సాంస్కృతిక, 'ఇన్నోవేట్ ఫర్ భారత్' వంటి పోటీలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గోపు శ్వేత మాట్లాడుతూ 15--29 ఏళ్ల యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' మంచి వేదిక అన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్విజ్‌తో పాటు ఇన్నోవేషన్, సాంస్కృతిక విభాగాల్లోనూ చురుగ్గా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు బ్లీచింగ్ చల్లింపు



**అనంతగిరి సెప్టెంబర్ 11 మీడియా టుడే–:**
అనంతగిరి మండలంలోని పాలవరం గ్రామంలో దోమల నివారణ, పారిశుధ్య పరిరక్షణలో భాగంగా బ్లీచింగ్ చల్లింపు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, మురుగు కాలువలు, నీరు నిలిచే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్టపల్లి నరేష్‌గౌడ్ మాట్లాడుతూ.. వర్షాల నేపథ్యంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తేనే గుర్తింపు

**ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి**



**నడిగూడెం, సెప్టెంబర్ 11(మీడియా టుడే)–:**
క్రీడల్లో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటి జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో శుక్రవారం విజేతలను అభినందించారు. మెడల్స్ అందజేసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు అండర్ 14 విభాగంలో కబడ్డీ, కోకో పోటీలలో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ 17 విభాగంలో కోకో, వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించారు. కబడ్డీలో ద్వితీయ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. క్రీడల్లో రాణించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. గెలుపు, ఓటమి సహజమని రెండింటిని సమానంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఫిజికల్ డైరెక్టర్ సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను చాటడంతో ఫిజికల్ డైరెక్టర్ సుశీలను కూడా అభినందించారు.

# తల్లిదండ్రుల కడుపులో నుండి వికలాంగులుగా పుట్టడమే బ్రతుకు భారమా!

**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)రిపోర్టర్ ఇంటర్వ్యూ**



**ఖమ్మం** : తల్లిదండ్రుల కడుపులో నుండి వికలాంగులుగా పుట్టడమే మా మా బ్రతుకు భారమా అని ఖమ్మంలో ఒక వికలాంగుడు ఆవేదన చెందుతున్నాడు. గొల్లపల్లి అరుణ్ రజక కులమునకు చెందినవాడు. అరుణ్ వికలాంగుడు అయినప్పటికీ శ్రీదేవి అనే యువతని వివాహం చేసుకొని ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చిన ఆ కుటుంబంలో బ్రతుకు భారమైపోయింది. అరుణ్ గతంలో అనేకమైన సినిమాల్లో నటించాడు. సినిమాల్లో నటించక ముందు డాన్స్ నేర్చుకోవాలని ఎంతో ఆశ కలిగి ఉన్న అరుణ్ అద్దె ఇంట్లో ఉంటూ... ఇల్లు కిరాయి కట్టుకోలేక, ఇటు డాన్స్ నేర్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీని డాన్స్ నేర్చుకోగలిగాడు చిరంజీవి , లారెన్స్ ఇన్స్పిరేషన్ తో, కానీ బ్రతికేది ఎట్లా, అనేకుల దగ్గరికి వెళ్ళి ఏదైనా పని ఉంటే ఇవ్వండి అని అడుక్కున్నప్పటికి ఎవరు పని ఇవ్వలేదు. అయినా కానీ కష్టపడి కొంతకాలం డాన్స్ నేర్చుకున్న తర్వాత ఒక అవకాశం వచ్చింది. సినిమాలు నటించడానికి, లారేన్ నటించిన స్టైల్, సినిమాలో మొదటిగా అవకాశం వచ్చింది. తదుపరి ముని, డాన్, కాంచన, కన్నడంలో ఉపేంద్ర సరసన నటించడానికి అవకాశం వచ్చి నటించిన తగిన ఫలితం రాకపోయింది. చిన్న చిన్న ఈవెంట్లు చేసుకుని బ్రతకాలని ఆలోచన వచ్చినప్పుడు ఈవెంట్లు వైపు వెళ్తే మేము వికలాంగులము మాకు ఎవరు ఇస్తారు ఈవెంట్లు అనే ఆలోచన మొదలైన తరుణంలో కొంతమంది కనికరించి ఈవెంట్లు ఇచ్చినప్పటికిని తగిన ఫలితం రాకపోయింది. గతంలో అనేకసార్లు తినటానికి తిండి లేని సమయంలో టీ తాగి రోజులు గడుపుకున్న రోజులు చాలా ఉన్నాయి. నేను చదివింది పదవ తరగతి నాకు ఎవరు ఉద్యోగం ఇస్తారు! నేను ఎలా బ్రతుకగలను నేను వివాహం చేసుకుంటే నా భార్యను ఎలాగూ పోషించగలను, మాకు పిల్లలు అయితే ఎలాగు వారి ఆలనా పాలన చూడగలము అనే ఆవేదన తనను కృంగదీసే పరిస్థితుల్లో కూడా ఏదో ఒక చిన్న సన్న పనిచేసుకుంటూ ఇప్పటివరకు కుటుంబాన్ని నడుపుకుంటూ వస్తున్నాడు. నాలాగా ఎంతోమంది వికలాంగులు ఉన్నారు. నేనే ఇన్నిశ్రమలు అనుభవిస్తూ ఉంటే అస్సలు నడవలేని వికలాంగుల పరిస్థితి ఏమిటి అని చాలా ఆవేదనలో బ్రతుకు నడుస్తా ఉంది. తల్లిదండ్రులు ఉండి పోషించుకునే వికలాంగులు కొంతమంది అయితే, తల్లిదండ్రులు లేక వారిని చూసేవారు లేక ఎవరు వారిని బ్రతికించాలి అనే ఆవేదన వారి జీవితాలను కుదిపివేయదా! దేవుని వరము ఏమో తెలియదు కానీ మన ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఉన్నప్పటికిని ఏ ఒక్కరు కూడా ఎవరికి సహాయం చేసే పరిస్థితులు లేకపోలేదు. కనీసం కొంతమంది నైనా కళాకారుల జాబితాలో చేరుస్తారని గవర్నమెంట్ కి విన్నవించుకుంటున్నాము. ఇప్పుడు రోజు వారీ కొద్ది కూలికి గవర్నమెంట్ హాస్పిటల్ పార్కింగ్ లో పనిచేస్తున్నాను. వికలాంగులమైన మాకు సొంతింటి కలను నెరవేర్చమని గవర్నమెంట్ కి విన్నవించుకుంటున్నాను.

## సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 11**

గణపురం మండల కేంద్రంలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ గణపురం మండల శాఖ ఆధ్వర్యంలో గణపురం తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, బీజేవైమ్ రాష్ట్ర నాయకులు మంద మహేష్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు మిట్ట కుమార్, బీజేపీ మండల నాయకులు చెలుమల్ల ప్రవీణ్ కుమార్ మాదాసు మొగిలి గౌడ్, కుక్కముడి రమేష్, పెండ్యాల శ్రీకాంత్, మాడి శెట్టి సాంబశివుడు, గౌరిశెట్టి సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

## రూ.19 లక్షల వ్యయంతో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులకు శంకుస్థాపన



**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 11 :**

పటాన్ చెరువు పట్టణంలోసైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( సి ఎం సి ) నిధులు రూ.19 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను శుక్రవారం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. పటాన్ చెరు డివిజన్ ను అన్ని రంగాలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర బిక్షపతి, శ్రీధర్ చారి,టప్ప కుమార్, రాజిరెడ్డి, శాంతినగర్--శ్రీనగర్ అధ్యక్షులు అంజిరెడ్డి, ఏ. వెంకట్ రెడ్డి, టైలర్ విజయ్, రవీంద్ర చారి, కార్ రాజు, డిఈ కృష్ణవేణి, ఈఈ సురేష్ కుమార్, ఏఈ లావణ్య, కాంట్రాక్టర్ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల తయారీలో విద్యార్థుల ప్రతిభ

**పర్యావరణ పరిరక్షణే లక్ష్యం.**

**ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో కాలుష్యంపై అవగాహన**




**నర్సంపేట, సెప్టెంబరు 11,మీడియా టుడే .**

పర్యావరణ పరిరక్షణ, జలకాలుష్య నివారణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు బంకమట్టితో వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను స్వయంగా తయారు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలిగించని విధంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో సులభంగా కరగకపోవడంతోపాటు చెరువులు, కుంటలు, ఇతర జలవనరుల్లో కాలుష్యానికి కారణమవుతున్నాయని తెలిపారు. విగ్రహాలకు ఉపయోగించే రసాయనిక రంగులు నీటిలో కలవడం వల్ల జలచర జీవులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.ప్రతి ఒక్కరూ బంకమట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రజలంతా తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీపై అవగాహన కల్పించడంతోపాటు, వాటి ప్రాధాన్యం, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్రను తెలియజేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేయడం ద్వారా సంప్రదాయాన్ని కొనసాగించడంతోపాటు ప్రకృతిని కాపాడుకోవచ్చని వివరించారు.మట్టి వినాయకుల తయారీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# పంచాయతీలకు నిధుల బదలాయింపుపై కాంగ్రెస్ సంబరాలు

**సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం**

**గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం దోహదం చేస్తుంది: కాంగ్రెస్ నాయకులు**



**మల్లంపల్లి, సెప్టెంబర్ 11( మీడియా టుడే)**


గ్రామ పంచాయతీలకు నిధుల బదలాయింపుపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ మల్లంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. మల్లంపల్లి సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ల్యద శ్యామ్‌రావు, మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రభుత్వ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.గ్రామ పంచాయతీలకు నిధులు నేరుగా వాటి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని నాయకులు పేర్కొన్నారు. పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజల అవసరాల కోసం వినియోగించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే పంచాయతీలకు ఆర్థిక వనరులు అందుబాటులో ఉండటం ఎంతో కీలకమని, ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ద్వారా గ్రామ పాలన మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. నిధుల కొరత లేకుండా పంచాయతీలకు నిరంతరంగా నిధులు అందించి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు."గ్రామాల అభివృద్ధే ప్రజా పాలన లక్ష్యం. పల్లెల ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అండ్ హెల్త్ వింగ్ అధ్యక్షులు ఆనందపు రవిబాబు, ఆత్మ చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టిరెడ్డి రాంరెడ్డి, సర్పంచులు సలుగుల సంతోష్, రమణారెడ్డి, పసుల కార్తీక్, స్థానిక ఉపసర్పంచ్ అంకం సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పొనుగోటి రవీందర్, పత్తిపాక కుమారస్వామి, ముజాల కుమారస్వామి, వనమా శ్రీనివాస్, గొర్రె కుమార్, చందా రాము, కొంగరి నరేందర్, జింక వేణు, దయ్యాల చంద్రమౌళి, చిన్నబోయిన మహేందర్, అయిత బద్రి, మంద కుమార్, కావటి కుమార్, ల్యాడా లక్ష్మణ్, మోసిన్, రాజేశ్వరరావు, షాపూర్ సుధాకర్, పర్వత శ్రీను, గుండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

**దళితులు ఉన్నత స్థానాల్లో ఎదిగితే బీఆర్ఎస్‌కు ఓర్వలేకపోతోంది.**

**స్పీకర్‌ను, ఆయన కుటుంబాన్ని కించపరిచే వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

**తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ అధికార ప్రతినిధి దూడెం వెంకట రమణ.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 11 (మీడియా టుడే):** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. దళితులు ఉన్నత పదవుల్లోకి ఎదగడాన్ని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ అధికార ప్రతినిధి దూడెం వెంకట రమణ, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య తదితరులు విమర్శించారు.శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. స్పీకర్ పదవికి, శాసనసభ గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను సహించేది లేదని స్పష్టం చేశారు.దూడెం వెంకట రమణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దళితులపై నిజమైన ప్రేమ లేదని ఆరోపించారు. రాజ్యాంగపరంగా అమల వుతున్న రిజర్వేషన్లు మినహా దళితుల సంక్షేమం, సాధికారత కోసం ఆయన మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదని విమర్శించారు. గతంలో దళితుడైన మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో ఆయనకు తగిన హోదా, గౌరవం ఇవ్వలేదని ఆరోపించారు.ప్రస్తుతం దళితుడైన గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభ స్పీకర్‌గా ఉన్నారని, ఆయనను గౌరవిస్తూ శాసనసభలో 'అధ్యక్షా' అని సంబోధించాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ సభకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడిగా హోదా, సదుపాయాలు అనుభవిస్తూ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడం శాసనసభ పట్ల బీఆర్ఎస్‌కు ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోందన్నారు .ప్రజా సమస్యలపై చర్చించకుండా గందరగోళం ఎందుకు?శాసనసభలో ప్రజా సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం ఉన్నప్పటికీ దాన్ని వినియోగించుకోకుండా బీఆర్ఎస్ నాయకులు సభ వెలుపల గందరగోళం సృష్టిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు .చొక్కాలు విప్పి, పోలీసుల పట్ల ఇష్టారీతిన వ్యవహరించడం ప్రజాప్రతినిధులకు తగదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంబోధించడం, విలేకరుల సమావే శాల్లో ఇష్టానుసారంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానించడమేనన్నారు .బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల చొక్కాలు ధరించి నినాదాలు, రాతలు ప్రదర్శిస్తూ అసెంబ్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిం చడం శాసనసభ నియమ నిబంధనలకు విరుద్ధమని అన్నారు. వారిని అడ్డుకున్న పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, పోలీసు వ్యవస్థను కించపరిచేలా వ్యవహరించడం సమర్థనీ యం కాదన్నారు.పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్, హరీశ్‌రావు తదితర బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోలీసుల పట్ల వ్యవహరిస్తున్న తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే అది శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా ఉండాలని సూచించారు. శాసనసభ, స్పీకర్ పదవి, రాజ్యాంగం, పోలీసు వ్యవస్థ వంటి ప్రజాస్వామ్య సంస్థలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కాంగ్రెస్ నేతలు అన్నారు. రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం, సామాజిక వర్గాలను కించపరిచే వ్యాఖ్యలకు రాజకీయాల్లో తావివ్వకూ డదన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ డిమాండ్**



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 11**

తెలంగాణ దళిత సమాజానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీలోకి ప్రవేశించే క్రమంలో చోటుచేసుకున్న ఘటనలను ఆయన తీవ్రంగా ఖండించారు.శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసభ్యకర పదజాలంతో దూషించారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దళితుడైన గడ్డం ప్రసాద్‌కుమార్‌కు శాసనసభాపతి పదవి కల్పించిందన్నారుఈ విషయాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు ఆయనను అవమానించేలా వ్యవహరించారని ఆరోపించారు.అలాగే, కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వద్ద కాంగ్రెస్ దళిత నాయకులు చావు డప్పులు మోగించి నిరసన తెలిపిన అనంతరం అక్కడ పసుపు నీళ్లు చల్లి శుభ్రం చేసిన ఘటన అత్యంత అమానవీయమైందని బట్టు కరుణాకర్ అన్నారు. దళితులను అవమానించే చర్యలను తెలంగాణ సమాజం సహించబోదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై కేసీఆర్ వెంటనే తెలంగాణ దళిత సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# అలీ సాగర్ అభివృద్ధికి చర్యలు

**నిజామాబాదు సెప్టెంబర్ 11 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ జిల్లాలో గల ప్రముఖ పర్యాటక ప్రదేశము అలీ సాగర్ ను అభివృద్ధి కి చర్యలు తీసుకొనున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ భుజంగరావు తెలిపారు .క్షేత్ర పర్యటనలో భాగంగా అలీ సాగర్ ను ఆకస్మికంగా సందర్శించి పార్కు, ఉద్యానవనము బోటింగ్ పాయింట్ , హరిత హోటల్ ను సందర్శించారు.హరిత హోటల్‌లో పర్యాటకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఓటింగ్ సిబ్బందికి పర్యాటకుల బోటింగ్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి వారికి వివరించారు.రాబోవు రోజుల్లో అలీ సాగర్ ను అభివృద్ధి పరచడానికి కాంపౌండ్ వాల్ మరియు తీగల వంతెన, రాత్రి విడిది కోసం ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు.ఆయన వెంట ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ శ్రీ సందీప్,జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి పవన్ కుమార్ లు పాల్గొన్నారు.



# అటవీ అమరవీరులకు ఘన నివాళి




**నిర్మల్ సెప్టెంబర్ 11మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా చించోలి సమీపంలోని గండి రామన్న అర్బన్ పార్క్ వద్ద ఉన్న అటవీ అమరవీరుల స్థూపం వద్ద అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధికారి నాగిని మను అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు.అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన అటవీ అమరవీరుల సేవలను అధికారులు స్మరించుకున్నారు. వారి త్యాగాలు అటవీ శాఖ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో అటవీ శాఖలో విధులు నిర్వహిస్తూ అమరులైన సిబ్బంది కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. వారి సేవలను గుర్తుచేసుకుని కుటుంబ సభ్యులకు గౌరవం తెలిపారు.కార్యక్రమంలో బాసర సర్కిల్ నిఘా విభాగం అటవీ మండలాధికారి శివకుమార్, ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావు, జిల్లా అటవీ క్షేత్ర అధికారులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డులో రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**సూర్యాపేట /హుజూర్ నగర్, సెప్టెంబర్ 11. మీడియా టుడే :**

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో రూ.15 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు గురువారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు హాజరయ్యారు. 2వ వార్డు కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డులలో మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత ఇస్తున్నామని, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.1వ వార్డు కౌన్సిలర్ మోదల సైదులు కామేశ్వరి, 3వ వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, 4వ వార్డు కౌన్సిలర్ దొంతి రెడ్డి పద్మ, 5వ వార్డు కౌన్సిలర్ యారగని సుష్మ మురళి, 7వ వార్డు కౌన్సిలర్ వల్లెపు నాగరాజు, 8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్, 9వ వార్డు కౌన్సిలర్ బోల్లెద్దు ధనమ్మ జైల్, 10వ వార్డు కౌన్సిలర్ చెన్నగాని సైదులు, 11వ వార్డు కౌన్సిలర్ పులిచింతల వెంకటరెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ అమరారపు ప్రవీణ్, 15వ వార్డు కౌన్సిలర్ నల్గొండ చంటి సుజాత, 16వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోతుల భద్రమ్మ రమేష్, 17వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ అమర్ సంధ్య, 18వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్, 22వ వార్డు కౌన్సిలర్ అమరబోయిన ఊహా సతీష్, 23వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు, 24వ వార్డు కౌన్సిలర్ యడ్ల విజయ్, 26వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ లలిత శ్రీనివాస్, 28వ వార్డు కౌన్సిలర్ నందిగామ శ్రీనివాస్ మరియు వార్డు పెద్దలు, యువజన నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గామల్లెబోయిన ఉపేందర్ ఎంపిక



**నేలకొండపల్లి సెప్టెంబర్ 11 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్ ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. గురువారం యాదగిరిగుట్టలో నిర్వహించిన ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలో ఉపేందర్‌ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగాఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపేందర్.గ్రామస్థాయి నుంచి యువజన ఉద్యమంలో చురుకుగా పనిచేస్తూ మండల,జిల్లా స్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపేందర్‌కు రాష్ట్ర కమిటీలో చోటుదక్కడం నేలకొండపల్లిమండల యువజనఉద్యమానికి దక్కినగౌరవంగా పలువురు నాయకులు ఉపేందర్ నుకొనియాడారు. యువత సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఏఐవైఎఫ్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఉపేందర్ ఎన్నిక పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగంహేమంతరావు, సిపిఐ ఖమ్మంజిల్లా కార్యవర్గ సభ్యుడుకర్నాటి భాను ప్రసాద్, నేలకొండపల్లి మండల సిపిఐ మాజీ కార్యదర్శి కనకబండి సీతారాములు, నేలకొండపల్లిమండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావుతో పాటు పలువురు సీపీఐ నాయకులు, ఏఐవైఎఫ్.నాయకులు, కార్యకర్తలుఉపేందర్.కుఅభినందనలుతెలిపారు.యువజన ఉద్యమంలో మరింత క్రియాశీలంగా పనిచేస్తూ నిరుద్యోగం.డ్రగ్స్ నియంత్రణ, విద్య,ఉపాధి తదితర సమస్యలపై యువత తరపున పోరాటాలను ఉధృతం చేయాలని వారు ఆకాంక్షించారు.

## వనపర్తి జిల్లా ఆధ్యాత్మిక, ఆయుర్వేద, ప్రాచిన చరిత్రకు సంబందించిన చేతి వ్రాతలు సేకరించి వాటిని డిజిటలైజేషన్ చేసేందుకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యన్. ఖీమ్యా నాయక్ అధ్యక్షతన జిల్లా కమిటీ ఏర్పాటు



**జిల్లా వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి శ్రీ రమేష్ రెడ్డి సెప్టెంబర్ 11**

శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో కమిటీ సభ్యులతో తొలి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని ప్రజలు తమ ఇళ్లలో భద్రపరుచుకున్న ప్రాచిన చేతి వ్రాతలు, దేవాలయాలు, మఠాలు, దర్గాలలో భద్రపరుచుకున్న వారసత్వ గ్రంథాలు, ఆయుర్వేద గ్రంథాలు తదితర చేతి వ్రాతలను గుర్తించి వాటిని డిజిటలైజ్వషన్ చేసి తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీయనుకోవాలని కమిటీ సభ్యులను సూచించారు.తమ ఇళ్లల్లో చుట్టుపక్కల ఉన్న గ్రంథాలు, పురాతన చేతిరాతలు విద్యార్థులకు తెలిసే అవకాశం ఉన్నందున కళాశాల ప్రిన్సిపాల్ లను కమిటీ సభ్యులుగా తీసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ లు తమ విద్యార్థుల ద్వారా చేతి వ్రాతల వివరాలు సేకరించి నిర్ణీత ప్రొఫార్మాలో వివరాలను ముందుగా సేకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నరేందర్ కుమార్, ఎఫ్ సెక్షన్ సూపర్డెంట్ సునీత డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాంటెక్‌లో ఘనంగా పోలాల అమావాస్య వేడుకలు

**- ఎడ్లను అలంకరించి గ్రామంలో ఊరేగింపు ఆలయాల్లో ప్రత్యేక పూజలు.**

**- విక్రమ్‌శీల్ బుద్ధ విహార్‌లో బుద్ధ వందనాలతో ముగిసిన వేడుకలు**




**రాంటెక్ సెప్టెంబర్ 11 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలో గురువారం పోలాల అమావాస్య వేడుకలను గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రైతులు తమ ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో ఊరేగించారు. బ్యాండ్ భజంత్రాలతో ఎడ్లను ఇంటిం టికీ తీసుకెళ్లి, అనంతరం ఎడ్లన్నింటినీ ఒకచోటకు చేర్చి సామూహికంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఎడ్లను గ్రామంలోని మహదేవ్ మందిరానికి నేరుగా తీసుకెళ్లారు. అక్కడ గ్రామ ప్రజలంతా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్లకు పూజలు చేసి, రైతులకు పశువుల పట్ల ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు. మహదేవ్ మందిరం నుంచి ఎడ్లను పోచమ్మ మందిరం వద్దకు తీసుకెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం హనుమాన్ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణలు చేశారు.ఆ తర్వాత గ్రామ సంప్రదాయంలో భాగంగా సోమవంశీ భోజంగ్‌రావు పాటిల్ చేతుల మీదుగా మామిడి తోరణాన్ని తెంపే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయాన్ని కొనసాగించారు. తోరణం కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు తమ తమ ఇళ్లకు చేరుకుని ఎడ్లకు మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎడ్లకు పిండి పదార్థాలు, వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించారు. వ్యవసాయ పనుల్లో తమకు తోడుగా నిలిచే ఎడ్లను పూజించడం ద్వారా రైతులు తమ కృతజ్ఞతను చాటుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, చిన్నారులు, మహిళలు, రైతులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. బుద్ధ విహార్‌లో ప్రత్యేక పూజలు పోలాల అమావాస్య వేడుకల్లో భాగంగా గ్రామంలోని దళిత ప్రజలు కూడా ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఎడ్లను వెంట తీసుకుని విక్రమ్‌శీల్ బుద్ధ విహార్ వద్దకు చేరుకున్నారు. అక్కడ బుద్ధ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బౌద్ధ సంప్రదాయాల ప్రకారం బుద్ధ వందనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుని బోధనలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. గ్రామంలో సంప్రదాయ పద్ధతిలో ప్రారంభమైన పోలాల అమావాస్య వేడుకలు బుద్ధ విహార్ వద్ద బౌద్ధ సంప్రదాయాలతో కొనసాగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు కలిసిమెలిసి వేడుకల్లో పాల్గొనడంతో రాంటెక్‌లో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయాలను పరిరక్షిస్తూ, పశువుల పట్ల గౌరవాన్ని చాటుతూ నిర్వహించిన పోలాల అమావాస్య వేడుకలు ఘనంగా ముగిశాయి...

# శ్రీశైలంలో సమృద్ధిగా నీళ్లు ఉన్నా సాగుజాలాలు అందించలేని అసమర్ధ ప్రభుత్వం

**రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీపై ఉన్న ద్యాస రైతులపై లేదు**

**కె.ఎల్. ఐ పంపులు 24గంటలు నడపాలి-అంతరాయం లేని కరెంట్ ఇవ్వాలి.**

**సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి డిమాండ్**



రేవల్లి మండలం గౌరీదేవిపల్లి వద్ద మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం స్టేజ్ 3 పంప్ హౌస్ ను పరిశీలించిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టులో సమృద్ధిగా నీళ్లు ఉన్నా సాగుజాలలు అందించలేని అసమర్థ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నిరంజనరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఏదెచ్చగా ఆంధ్రా ప్రభుత్వం నీళ్లను తరలిస్తుంటే ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్థూ ఉమ్మడి పాలమూరు రైతులను హరిగోస పెడుతుందని దుయ్యబట్టారు. కె.ఎల్. ఐ పంపులు 24గంటలు నడిపి రైతులకు సాగు జలాలు అందించాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కామెంట్స్.. .వానాకాలం సీజన్ స్టార్ట్ అయినప్పటి నుండి ప్రభుత్వాన్ని అలెర్ట్ చేస్తున్నాం.ఎగువ నుండి వరద వస్తుందని చెప్పినం..180 పై చిలుకు నీళ్ళు శ్రీశైలం లో ఉన్నాయి..మొదటి రోజు నుండే నీళ్ళు లేవని ప్రభుత్వం చెప్తుంది.పోతిరెడ్డిపాడు నుండి ఏపీ నీళ్ళు తరలించుకు పోతుందిరోజుకు పది నుండి పన్నెండు టీ ఏం సి ల నీళ్ళు ఏపీ తీసుకెళ్తుంది..తెలంగాణ రెండు వందల రోజులు పంప్ లు నడిపితే 40 టీ ఏం సి నీళ్ళు మాత్రమే తీసుకోగలదు. .కల్వకుర్తి పంప్ లు ఐదు కలిపితే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ఒక్క మోటర్....అటువంటి పంప్‌లు పది పెట్టారు.. పదేళ్లలో ఒక్కనాడు కూడా పంప్ లకు ఇబ్బంది లేదు..కల్వకుర్తి పంప్ లకు కరెంట్ ఇబ్బంది లేకుండా డెడికేటెడ్ లైన్ ఉంటుంది.ప్రభుత్వం దొంగల్లాగా పంప్ లు నడుపుతుంది.కే ఎల్ ఐ పంప్ ల్లో మొన్న ఒకటి రిపేర్ అయింది.పవర్ సప్లయ్ సరిగా లేక మోటర్ బేరింగ్ పోయింది.ఉన్న నీళ్ళు తెలివిగా వాడుకోవడం చేతకావడం లేదు.కరెంట్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వట్లేదు..కేసీఆర్ రైతుల ప్రయోజనాలు నెరవేరాలని నిరంతరాయంగా సరఫరా చేయాలని ఎస్పీడిసిఎల్ అగ్రిమెంట్ చేశారు .ఇప్పుడున్న నీళ్ళు మనం వాడుకునే అవకాశం ఉంది.. 854 ఎత్తు వరకు పోతిరెడ్డిపాడు,840 వరకు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ డ్రా చేస్తుంది.ఈ రోజుకు 124 టీ ఏం సి ల నీళ్ళు ఉన్నాయి.శ్రీశైలం లో ఉన్న నీళ్ళు యాసంగి పంటకు కూడా ఇవ్వొచ్చు..పాలమూరు జిల్లా బిడ్డ అంటావ్ గా సిగ్గుపడాలి..సి ఎం సొంత ఊరు పరిసర ప్రాంతాల్లో కే ఎల్ ఐ నీళ్ళు రావట్లేదు..ముప్పై మూడు నెలలుగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పెట్టారు.ఫ్యూచర్ సిటీ,అన్నదమ్ముల దందా మీద వున్న శ్రద్ధ రైతులకు నీళ్ళు ఇవ్వడంలో లేదు..మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్. .ఆంధ్రాకు నీళ్ళు పోతున్నాయి.. .తెలంగా ణకు నీళ్ళు రావట్లేదు. .ఆంధ్రా అనధికారికంగా నీళ్ళు తరలించుకుపోతుంది. సీఎం,జిల్లా మంత్రులు ఏం చేస్తున్నారు..మోటర్లకు విద్యుత్ సరఫరా చేయడం లేదు.కరెంట్ సాకుతో ఏపీ దోపిడీకి సహకరిస్తున్నారు. గుడిపల్లి మోటర్లు మేము వస్తున్నామని మోటర్లు ఆన్ చేశారు..పంటలు ఎండిపోతే ప్రభుత్వానిదే బాధ్యత..పాలమూరు ఎడారి కాకుండా కాపాడాల్సిన అవసరం ఉంది.మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి కామెంట్స్...రైతులకు నీళ్ళు ఇచ్చే సోయి ప్రభుత్వానికి లేదు..బీఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ప్రభుత్వం అలెర్ట్ అవుతుంది.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పాదయాత్ర చేస్తామంటే సీఎం రెండు రోజులు పర్యటించారు.అయినా పనులు ముందుకు సాగడం లేదు..కేసీఆర్ హయాంలో వరద వచ్చే ముందే అలెర్ట్ చేసేవాళ్ళు...నీళ్ళు వచ్చినా లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం ఆలస్యం చేసింది..మేము వస్తే మోటర్లు ఆన్ చేశారని రైతులు చెప్తున్నారు..పంటలు కాపాడాలని ప్రభుత్వానికి సోయి లేదు..ఈ వానాకాలం సాగు మీద ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ఇవ్వలేదు.దీంతో రైతులు గందరగోళానికి గురవుతున్నారు..రైతులకు సాగు నీళ్ల ఇచ్చే వరకు అండగా ఉంటాం..రైతుల సంక్షేమం,శ్రేయస్సు మాకు ముఖ్యం..మోటర్లు ఆపకుండా నడపాలి..విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి..మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కామెంట్స్..పంపులు ఆపకుండా నడపడం లేదు..ఆంధ్రాకు 15 రోజుల్లో డెబ్బై టీ ఏం సి నీళ్ళు వెళ్ళాయి..మోటర్లకు విద్యుత్ సరఫరా లేకపోవడం దారుణం..రైతులకు నీళ్ళు ఇవ్వాలని ఒక్క ఎమ్మెల్యే ఐనా మాట్లాడారా? అధికారులను ప్రభుత్వం బెదిరిస్తుంది..సీఎం సొంత ఊర్లో కరెంట్ లేక రైతులు రోడ్డెక్కారు..కే ఎల్ ఐ మాకు అప్పజెప్పండి. మేము నడిపిస్తాం..ఎమ్మెల్యే లకు రైతుల సంక్షేమం పట్టింపు లేదు.రైతులు అధైర్య పడొద్దు...మీకు అండగా ఉంటాం..మీ పంటలు కాపాడే బాధ్యత మేము తీసుకుంటాం..మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి కామెంట్స్..సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగం గొంతు కోస్తున్నారు..బీఆర్ఎస్ నాయకులు వస్తున్నారనే భయంతో మోటర్లు ఆన్ చేశారు.రైతులు మీద ప్రేమ లేదు.సీఎం కిపాలమూరు జిల్లా మీద ప్రేమ ఉంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలి.మోటర్లు ఆన్ చేయకుంటే పంప్ హౌస్ ల వద్ద టెంట్ వేసుకొని కూర్చుంటాం.. కరెంట్ ఇవ్వకుండా కట్ చేస్తే నీ పవర్ కట్ చేస్తారు ప్రజలు నందిమల్ల అశోక్

# జ్వరంతో ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలి

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఎక్స్‌రే, ల్యాబ్, ఇతర సదుపాయాలను**

**పూర్తిస్థాయిలో వినియోగించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 11.**

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖిల్లాఘనపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముందుగా ఆసుపత్రిలోని ల్యాబ్, ఎక్స్‌రే గదిని కలెక్టర్ పరిశీలించారు. ప్రయోగశాలలో అందుబాటులో ఉన్న పరీక్షలు, రోజువారీగా నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి అందుబాటులో ఉన్న ఎక్స్‌రే యంత్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ జ్వరంతో ఆసుపత్రికి వచ్చే రోగులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జ్వర లక్షణాలతో వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. సకాలంలో వ్యాధిని గుర్తించి, అవసరమైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే క్షయ వ్యాధి అనుమానం ఉన్న రోగులను గుర్తించి, అవసరమైన వారికి ఎక్స్‌రే పరీక్షలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రులకు ప్రభుత్వం అందించిన ఎక్స్‌రే యంత్రాలను నిరుపయోగంగా ఉంచకుండా, అవసరమైన రోగులకు పరీక్షలు నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, సంబంధిత వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులపై కలెక్టర్ వైద్యులను, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రసవాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై కూడా కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు అవసరమైన వైద్య సేవలు, ప్రసవ సమయంలో అందించాల్సిన సౌకర్యాలను సమర్థవంతంగా కల్పించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు, ఇతర ప్రాంతాల్లో పరిశుభ్రతను ఎల్లప్పుడూ కాపాడాలని కలెక్టర్ ఆదేశించారు. రోగులకు, వారి సహాయకులకు పరిశుభ్రమైన,సురక్షితమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ బాలుర హాస్టల్ నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖిల్లాఘనపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరిన ప్రస్తుత పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికా రులకు పలు సూచనలు చేశారు. శిథిలావస్థకు చేరిన వసతి గృహ భవనానికి సంబంధించి పూర్తి వివరాలతో ఫైల్‌ను సిద్ధం చేసి సమర్పించాలని ఎస్సీ సంక్షేమ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత భవనం పరిస్థితి, నూతన భవనం నిర్మాణం ఆవశ్యకత తదితర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. విద్యార్థుల వసతికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు తాత్కాలికంగా వసతి కల్పించేందుకు అనువైన భవనాన్ని గుర్తించి, అవసరమైన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాత్కాలిక భవనం గుర్తింపు, నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం వంటి చర్యలను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాంజీరావు, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో కలకలం

.ఓ వ్యక్తి ఒంటికి నిప్పంటించుకుని పోలీస్ స్టేషన్లోకి పరుగు

. మంటలను ఆర్పే ప్రయత్నంలో ఇద్దరు పోలీసులకు గాయాలు

వరంగల్-మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్లో ఘటన




**వరంగల్, సెప్టెంబర్ 11( మీడియా టుడే ):**

వరంగల్ జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఘటన కలకలం రేకెత్తించింది. భార్యాభర్తల వివాదంలో భర్త తన అత్త వల్ల తాను మానసికంగా ఇబ్బందులు పడుతున్నానని ఆగ్రహంతో ఒంటిపై పెట్రోల్ పోసుకొని పోలీస్ స్టేషన్లోకి వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలు కాగా మంటలను ఆర్పేయడానికి ప్రయత్నించిన ఇద్దరు పోలీసులకు గాయాలైన సంఘటన శుక్రవారం జిల్లాలో కలకలం రేపింది. బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన కట్ల హర్షిత్ కు తన భార్యతో గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. తన అత్త వల్లనే మా భార్యా భర్తల మధ్య గొడవలు జరుగుతున్నా, తాను మానసికంగా ఇబ్బందులు పడుతున్నానని మనస్థాపనతో ఒంటిపై పెట్రోల్ పోసుకొని పోలీస్ స్టేషన్లోకి పరుగులు తీశాడు. దీంతో అకస్మాత్తుగా జరిగిన సంఘటనతో అప్రమత్తమైన పోలీసులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇద్దరు పోలీసులకు సైతం గాయాలయ్యాయి. కాలిన గాయాలతో ఉన్న హర్షిత్ ను చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాలను తగ్గించే సర్క్యులర్‌ను ఉపసంహరించాలి

## మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన కార్మిక నేతలు



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 11**

మున్సిపల్ కార్మికులకు ప్రస్తుతం అమలవుతున్న వేతనాలను తగ్గించేందుకు జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక నేతలు గురువారం మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు.మున్సిపల్ కార్మికులు ప్రజలకు నిత్యం పారిశుధ్యం, చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత వంటి కీలక సేవలను అందిస్తున్నారని వారు మంత్రికి వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇప్పటికే అమలవుతున్న వేతనాలను తగ్గించడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వేతనాలను తగ్గించే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని, సంబంధిత సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని మంత్రి శ్రీధర్ బాబును కార్మిక నేతలు కోరారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# 13న కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

**మునగాల, సెప్టెంబర్ 11 (మీడియా టుడే)–:**

ఈ నెల 26 నుంచి 29 వరకు వేములవాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లను ఈ నెల 13న ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు అల్లం ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి నామ నరసింహారావు, గురువారం ఒక ప్రక టనలో తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. జూనియర్ బాలుర విభాగంలో 20 సంవత్సరాల లోపు, 75 కిలోల లోపు బరువు ఉండాలని, సబ్ జూనియర్ బాలికల విభాగంలో 16 ఏళ్ల లోపు వయస్సు, 55 కిలోలలోపు బరువు కలిగి ఉండాలని సూచించారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్ కార్డు టెన్త్ మెమో జిరాక్స్ వెంట తీసుకొని రావాలని, వివరాలకు సెల్ 9573962957, 9704095937 ప్రదించాలని కోరారు.

# సైన్స్ డ్రామా పోటీలో జిల్లా ప్రథమ స్థానం సాధించిన క్రిష్ణవేణి విద్యార్థులు




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 11:రామన్నపేట,ప్రతినిధి**

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రం లో నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ డ్రామా కాంపిటీషన్ పోటీలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జిల్లా ప్రథమ స్థానం సాధించి,రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు.పర్యావరణ పరిరక్షణ లో భాగంగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాయగిరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ డ్రామా కాంపిటీషన్ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం పర్యావరణం అసమతుల్యత వల్ల మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలు,సముద్రాల కాలుష్యం వల్ల ప్రపంచ దేశాలకు ఎదురవుతున్న నష్టాలపై కనిపిప్పు కలిగించే విధంగా "సేవ్ ఓషియన్ సేవ్ ఫ్యూచర్ జనరేషన్"థీమ్ తో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ డ్రామా పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. జిల్లా స్థాయి లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను,వారికి ప్రోత్సాహం అందించిన గైడ్ టీచర్ మురళి, సహకారం అందించిన ఉపాధ్యాయులు పునందాస్,అలీం,కల్పన తదితరులను కరెస్పాండెంట్ తో పాటు, ప్రిన్సిపాల్ బి.సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె.మణి,ఇతర సిబ్బంది అభినందించారు.

# అల్మాస్‌గూడలో రూ.30 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం

## స్థానికుల సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నాయకత్వం



**బాలాపూర్ (మీడియా టుడే) సెప్టెంబర్ 11 న్యూస్**

అల్మాస్‌గూడ గ్రామ పరిధిలో జీహెచ్ఎంసీ సాధారణ నిధులు రూ.30 లక్షల వ్యయంతో చేపడుతున్న బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అల్మాస్‌గూడ సీవైఆర్ కాలనీ నుంచి విశాఖనగర్, హైమాత గుడి మీదుగా బీఎన్‌రెడ్డినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి గత కొంతకాలంగా అధ్వానంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను ఆరు నెలల క్రితం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) దృష్టికి తీసుకెళ్లారు. రహదారి పరిస్థితిని వివరించి, తగిన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు .సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కేఎల్ఆర్, రోడ్డు నిర్మాణానికి అవసరమైన ఎస్టిమేట్ సిద్ధం చేసి నిధులు మంజూరు చేయాలని శంషాబాద్ జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. దీంతో అధికారులు అంచనాలు రూపొందించి రూ.30 లక్షల నిధులు మంజూరు చేశారు. అనంతరం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాలనీ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, దిండు శ్రీనివాస్‌గౌడ్, విశాఖనగర్ కాలనీ అధ్యక్షుడు బొజ్జ రవీందర్‌రెడ్డి, శ్రీనునాయక్, జైపాల్, సిద్ధేశ్వర్‌రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీత

## స్నేహపూర్వక వాతావరణంలో పోటీల్లో పాల్గొనాలి

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 11 (మీడియా టుడే):**

క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొంది స్తాయని మండల విద్యాధికారి సైదులు, ఎస్సై కృష్ణారెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ది మాస్టర్ మైండ్ పాఠశాలలో శుక్రవారం గజ్వేల్ డివిజన్ ట్రస్మ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌ను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిం చాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి పెరుగుతాయని తెలిపారు. గెలుపోటములనుసమానంగా స్వీకరిస్తూ స్నేహపూర్వక వాతావరణంలో పోటీల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.

**31 పాఠశాలలు.. 3 వేల మంది విద్యార్థులు**

గజ్వేల్ డివిజన్ ట్రస్మ అధ్యక్షుడు మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 31 ప్రైవేట్ పాఠశాలలు స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు. సుమారు 250 టీమ్‌లకు చెందిన 3 వేల మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. గెలిచిన జట్టు, ఓడిన జట్టు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ట్రస్మ కుటుంబంలో భాగమేనని పేర్కొన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో పోటీ స్ఫూర్తిని పెంపొందించడమే ఈ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.


**ట్రస్మ సంఘానికి అభినందనలు**

ది మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి,అక్షర పాఠశాల జగదేవ్‌పూర్ కరస్పాండెంట్ రామస్వామి మాట్లాడుతూ జగదేవ్‌పూర్‌లో డివిజన్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడా పోటీల నిర్వహణకు సహకరిస్తున్న ట్రస్మ సంఘం, వివిధ పాఠశాలల యాజమాన్యాలకు స్వాగతం పలికి శు



భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర కోశాధికారి, సర్పంచ్ పానుగట్ల శ్రీనివాస్ గౌడ్, ట్రస్మ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జి. ఇన్నారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి సంతోష్, కోశాధికారి విశ్వనాథ్, స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ ఇన్‌చార్జి ప్రభాకర్ రెడ్డితో పాటు పాఠశాలల కరస్పాండెంట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పీకర్ కు దళితులకు కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి




**భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడే సెప్టెంబర్ 11**

చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గౌరవ శాసనసభ స్పీకర్ పై రాష్ట్రంలోని దళితుల పై అత్యంత హేయంగా, అవమానకరంగా, కించపరుస్తూ మాట్లాడిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ క్షమాపణ చెప్పి రాజీనామా చెయ్యాలని మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ , జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్యమాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన స్పీకర్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళిత జాతిని అవమాన పరిచేవిధంగా కులం పేరుతో దూషిస్తూ మాట్లాడిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కేటీఆర్ హరీష్ రావు పై చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత కేసీఆర్ వహించి తెలంగాణ దళిత జాతికి క్షమాపణ చెప్పి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. దళితులు ఎర్రవెల్లి ఫాంహౌస్ ముట్టడి చేస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేసి దళిత జాతిని అవమానం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నా అభివృద్ధిని, అందిస్తున్నా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సమావేశాలు జరుగుతున్నా సమయంలో చేస్తున్నా అరాచకాలు సిగ్గుచేటు అని అన్నారు..అసెంబ్లీ ఎన్నికలు జరిగి వెయ్యి రోజులు గడిచిన కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితం అయి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయిస్తున్నారు అని అన్నారు.. అసత్యపు ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు అని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ సర్పంచులు బండి భగవాన్ కొడారి అశోక్ గుంటుపల్లి నాగమల్లేశ్వర్ రావు నక్క భాస్కర్ మటికే సుజాత రవీందర్ జన్నే సురేష్ మాజీ సర్పంచులు చిలుకల రాయకోమురు కామిడి రత్నాకర్ రెడ్డి కొక్కుల సదానందం మన్నెం శ్రీనివాస్ చింతల స్వప్న సుమన్ మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి గోపగాని కొమురయ్య సీనియర్ నాయకులు మెరుగు సంపత్ గుండ చందర్ నర్రా శివరామ కృష్ణ బుర్ర లక్ష్మణ్ గౌడ్ గుర్రపు తిరుపతి మద్దన నాగరాజు కావాటి మల్లయ్య బుర్ర మల్లేష్ గౌడ్ చిలుముల మొగిలి పోలోజు సంతోష్ పర్లపల్లి కుమార్ పింగిలి సతీష్ రెడ్డి శ్రీపతి అశోక్ కొర్రి సాంబశివుడు పుల్ల సమ్మయ్య సింగిశాల మోహన్ రావు యూత్ కాంగ్రెస్ నాయకులు దూడపాక సురేందర్ మేడిపల్లి శ్రీనివాస్ సర్వ శరత్ ఈగల నాగరాజు అల్లంరాజు చింత నిప్పుల మధు వెలగొండ చిరంజీవి గోపగాని శివకృష్ణ నీలేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి గౌరవం.. కుటుంబాలకు 'వీర్' భరోసా

- టిజీ వీర్ ఫ్యామిలీ కార్డుల పంపిణీ.
- సంక్షేమ ప్రయోజనాలు సులభంగా పొందేలా ప్రత్యేక వ్యవస్థ.
- అర్హతగల ప్రయోజనాలు జాప్యం లేకుండా అందేలా చర్యలు: ఎస్పీ డా. జి. జానకి షర్మిల.

**నిర్మల్ సెప్టెంబరు 11**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ మరో కీలక అడుగు వేసింది. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ద్వారా అందే సంక్షేమ ప్రయోజనాలను సులభంగా పొందేలా టీజీ వీర్ ఫ్యామిలీ కార్డులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా శుక్రవారం నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ అమరవీరుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ చేతులు మీదుగా కార్డులను పంపిణీ చేశారు.అమరవీరుల కుటుంబాలకు అందాల్సిన ఆర్థిక సహాయం, పింఛన్లు, కారుణ్య నియామకాలు, ప్లాట్ లేదా ఇంటి స్థల కేటాయింపులు తదితర అర్హతగల సంక్షేమ ప్రయోజనాల వివరాలను ఈ వ్యవస్థలో క్రమబద్ధంగా నమోదు చేస్తారు. సంబంధిత ప్రయోజనాల పురోగతిని కూడా సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది .కేంద్రీకృత రికార్డుగా కుటుంబ వివరాలుఅమరవీరుల సేవా వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, వారికి అందిన లేదా అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలను ఒకే చోట నమోదు చేసి నిర్వహించే విధంగా టీజీ వీర్ ఫ్యామిలీ కార్డు, సంబంధిత పోర్టల్‌ను రూపొందించారు.

దీనివల్ల కుటుంబాలకు అవసరమైన సేవలను వేగంగా అందించడంతో పాటు, సంక్షేమ ప్రయోజనాల అమలులో పారదర్శకత



పెరుగుతుందని అధికారులు తెలిపారు.తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ ఆదేశాల మేరకు 2026 ఆగస్టులో ఈ కార్యక్రమానికి సంబంధించిన చర్యలు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు .అమరవీరుల సేవలు చిరస్మరణీయంఈ సందర్భంగా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. వారి కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి సంక్షేమ ప్రయోజనం కుటుంబాలకు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్.నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఈవో ఎండి. యూనస్ అలీ, సిఐలు కృష్ణ, సమ్మయ్య, సత్యనారాయణ, ఆర్ఐ లు రాంనిరంజన్, రామకృష్ణ, ఎస్సై లు లింబాద్రి, ఆర్ ఎస్సై లు, పోలీస్ అసోసియేషన్ సభ్యులు సాయి కుమార్, సాయి కృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.పోలీస్ అమరవీరుల కుటుంబాల సంక్షేమమే పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యం అని అధికారులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ సేవలు ప్రజలకు సత్వరం అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ కె. కిషోర్ కుమార్



**వరంగల్/దుగ్గొండి, సెప్టెంబర్ 11 ( మీడియా టుడే):**

దుగ్గొండి తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ కే.కిషోర్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ రికార్డుల నిర్వహణ, రీ-సర్వే పనులు, ఎస్ఐఆర్ ప్రక్రియ, రికార్డు గది నిర్వహణను అదనపు కలెక్టర్ పరిశీలించారు. మీ సేవ ద్వారా జారీ చేస్తున్న వివిధ ధ్రువపత్రాలు, దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ అంశాలపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సత్వరంగా, పారదర్శకంగా అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యాలయ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు.

# సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షులుగా బొలుమాల జలంధర్

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 11**




: సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి ఉస్తేం శ్రీనివాస్ సూచనతో, మానకొండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ పిట్టల రాములు నిర్ణయం మేరకు (=×ౡజ)అర్ టీ ఐ పి సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు గా బోలుమాల జలంధర్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నియమాక పత్రం అందజేశారు

# గుర్నాథ్ పల్లి సబ్ సెంటర్లో పోషకాహార వారోత్సవాలు.



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 11**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ తోట అలివేలు మంగమ్మ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ ఆవుల నరసింహ హాజరైనారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పోషణ కలిగినటువంటి ఆహార పదార్థాలు ఆకు కూరలు పాలు గుడ్లు బెల్లం పల్లీలు నువ్వులు మునగ ఆకు మొదలగు ఆహార పదార్థాలు రోజువారి తినే ఆహారంలో తీసుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంతుల ప్రశాంత్, వార్డ్ మెంబర్స్ జక్క రఘు, నకరికంటి గీత, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, ఆశ కార్యకర్త కేతం సౌజన్య, గర్భవతులు బాలింతలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల కోసం రైతుల వినూత్న నిరసన

**అనంతగిరి సెప్టెంబర్ 11 మీడియా టుడే -:**



ఎండిపోతున్న పొలంలో మోకాళ్లపై కూర్చొని రైతుల నిరసన్నకొత్తగూడెం కాలువకు నీటిని విడుదల చేయాలని డిమాండ్నఎకరాకు రూ.20 వేల పెట్టుబడి పెట్టాం.. పంటలు ఎండిపోతున్నాయని ఆవేదనకొత్తగూడెం మేజర్ కాలువకు నీటిని విడుదల చేసి నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరుతూ గొంద్రియాల రైతులు ఎండిపోతున్న పొలంలో మోకాళ్లపై కూర్చొని దండం పెడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. ముత్యాల బ్రాంచ్ కెనాల్‌కు 15 రోజులుగా నీరు వస్తున్నా కొత్తగూడెం మేజర్ కాలువకు నీరు విడుదల చేయడం లేదని ఉపసర్పంచ్ బండ్ల రమేష్ అన్నారు. ఎకరాకు రూ.20 వేల వరకు పెట్టుబడి పెట్టామని, నీరు అందక పంటలు ఎండిపోతే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలువకు నీరు విడుదల చేసి చెరువులు నింపితే భూగర్భజలాలు పెరిగి బోర్ల ద్వారా పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తక్షణమే నీటిని విడుదల చేయడంతోపాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. కార్యక్రమంలో నెలకుర్తి పుల్లారావు, జల్లా కరుణ, బండ్ల నరేష్ పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు కావలసిన అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

### శాంతి యుతంగా ఉత్సవాలను జరుపుకోవాలి"

### గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 11**

:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం సర్కిల్ కార్యాలయం పరిధిలోని గణపురం ,రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల పరిధిలో వినాయక మండప ఉత్సవాల నిర్వాహకులు తెలంగాణ ప్రభుత్వం పోలీస్ రెవెన్యూ విద్యుత్ శాఖలు జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించవలసిందిగా గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్

# రాష్ట్ర స్థాయి కబడ్డీకి సిద్దిపేట జట్లు రెడీ - 450 మందిలో 84 మంది ఎంపిక

### గజ్వేల్ వేదికగా జిల్లా స్థాయి ఎంపికల- నాలుగు విభాగాల్లో 450 మంది పోటీ

### - తుది జట్ల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం



**గజ్వేల్: సెప్టెంబర్ 11మీడియా టూ డే**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని హౌసింగ్ బోర్డ్ క్రీడా ప్రాంగణంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసి యేషన్ ఆధ్వ ర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయ కొట్టి క్రీడలు ప్రారంభించారు.సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే సిద్దిపేట జిల్లా జట్ల ఎంపిక ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. సబ్-జూనియర్ బాలురు,సబ్ -జూనియర్ బాలికలు,జూనియర్ బాలురు జూనియర్ బాలికలు అనే నాలుగు విభాగాల్లో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు.ఈ ఎంపికల్లో సబ్-జూనియర్, జూనియర్ బాలురు బాలికల విభాగాలకు చెందిన సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొని తమ కబడ్డీ నైపుణ్యాలను ప్రదర్శించారు. క్రీడాకారుల ప్రతిభ ఆటతీరు ఫిట్‌నెస్ సాంకేతిక నైపుణ్యాలు సామర్థ్యాలను పరిశీలించి ప్రతిభావంతులను ఎంపిక చేశారు.నాలుగు విభాగాల్లో నిర్వహించిన ఎంపికల అనంతరం ప్రతి విభాగం నుంచి 21 మంది చొప్పున క్రీడాకారులను ప్రత్యేక శిక్షణా శిబిరానికి ఎంపిక చేశారు.నాలుగు విభాగాల నుంచి మొత్తం 84 మంది క్రీడాకారులు శిక్షణా శిబిరంలో పాల్గొననున్నారు.ఈ ప్రత్యేక శిక్షణా శిబిరంలో క్రీడాకారులకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు ఫిట్‌నెస్ ఆటతీరుపై ప్రత్యేక శిక్షణ అందించి వారి ప్రతిభను మరింత మెరుగుపరుస్తారు. అనంతరం శిక్షణా శిబిరంలో వారి ప్రదర్శన ఆధారంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే తుది సిద్దిపేట జిల్లా జట్లను సిద్ధం చేయనున్నారు.ఈ ఎంపికలను సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి.సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎంపికల కార్యక్రమాన్ని గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్ వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగ్ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు బొగ్గుల చందు భాగ్యలక్ష్మి కనకసేన రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేశబోయిన నర్సింహులు గజ్వేల్ కోర్టు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ చారి గజ్వేల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పండరి అలాగే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రమేష్ రాజు,కోశాధికారి కుంట సత్యం సంయుక్త కార్యదర్శులు అంగడి నరేంద్రబాబు,చిల్లి మహేష్, చిన్న నర్సు,కరుణాకర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.సుమారు 450 మంది క్రీడాకారుల నుంచి ప్రతిభావంతులను గుర్తించి నాలుగు విభాగాలకు ఒక్కో విభాగంలో 21 మంది చొప్పున మొత్తం 84 మంది క్రీడాకారులను శిక్షణా శిబిరానికి ఎంపిక చేయడం ద్వారా జిల్లా స్థాయి ఎంపికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర స్థాయి పోటీల్లో సిద్దిపేట జిల్లా తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేలా జట్లను సిద్ధం చేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివ కుమార్ తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

### శాంతి యుతంగా ఉత్సవాలు నిర్వహించాలి"-గణపురం ఎస్సై భోగరాల అశోక్

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్11:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం మండలంలోని వినాయక మండపాల ఉత్సవ నిర్వాహకులు తెలంగాణ ప్రభుత్వం పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖలు జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించవలసిందిగా గణపురం ఎస్సై బోగరాల అశోక్ విజ్ఞప్తి చేశారు.ప్రతి వినాయకమండపనిర్వహకులు నిర్వాహకులవివరాలు, వినాయక మండప వివరాలు మరియు నిమజ్జనం కొరకు వినియోగించే వాహనం వివరాలను ఈ కింది పోలీస్‌పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. https:// policeportal.tspolice.gov.in సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి అవసరమైనఅనుమతి పొందాలి.ప్రతి వినాయక మండపంలో కనీసం ఒక సీసీటీవీ కెమెరాఏర్పాటు చేసుకోవాలి. డీజే లు అధిక శబ్దంతో కూడిన సౌండ్ బాక్సులు ఉపయోగించరాదు. కేవలం భక్తి గీతాలు మాత్రమే వినిపిస్తూ అనుమతించబడిన శబ్ద పరిమితులనుపాటించాలి. విద్యుత్ వైర్లు, లైటింగ్ తదితర ఏర్పాట్లు సురక్షితంగా ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖ సూచనలు పాటించాలి. మండపాల ఏర్పాటుతో ప్రజలకు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదని, నిమజ్జనం సమయంలో పోలీస్ శాఖ సూచన మార్గం, సమయము మరియు నిబంధనలను పాటించాలని, మండపం వద్ద మరియు నిమజ్జనం సందర్భంగా మద్యం,మత్తు పదార్థాలను వినియోగించరాదని అన్నారు. మండపం పరిసరాలను పరిశుభ్రంగా మరియు సురక్షితంగా ఉండాలి .భక్తి,క్రమశిక్షణ, ఐక్యతతో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకుందాం. ప్రశాంతమైన,సురక్షితమైన వినాయక చవితి ఉత్సవాలకు ఈ సహకారం ఎంతో అవసరమని గణపురం పోలీస్ స్టేషన్ ఎస్సై భోగరాల అశోక్ సూచించారు.

# విబిజి రాంజీ పథకం పై సమీక్ష



**నడిగూడెం, సెప్టెంబర్ 11(మీడియా టుడే)-:**

మండలంలోని వల్లాపురం గ్రామంలో విబిజి రాంజీ పథకం కింద చేపట్టాల్సిన పనుల గురించి ఏపివో శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సమిక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి పనుల గుర్తింపుపై గ్రామసభలో చర్చించారు. గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఇంకుడు గుంతలు, పంట నీటి కుంటలు, సామాజిక ఇంకుడు గుంతలు, పశువుల కొట్టాలు, సాగునీటి కాల్వల మరమ్మతులు, మరుగు దొడ్లు తదితర పనులను గుర్తించారు.గుర్తించిన పనుల అవసరం, ప్రాధాన్యతలను సమీక్షించి, ప్రజలకు అత్యవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసి గ్రామసభలో తీర్మానం చేయాలని నిర్ణయించారు. నీటి సంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, పశుపోషణ, గ్రామీణ మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామసభలో నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కేసగాని సరితలక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి అమలుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రణబోతు మల్లారెడ్డి,ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ తంగెళ్ల నాగరాజు,వి బిజిరాంజీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా మరికల్ జిల్లా పరిషత్ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 11:**

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలు వివిధ ఆకారాలలో చూడముచ్చటగా తయారు చేశారు.మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ బహుమతులు అందజేశారు.సీనియర్స్ లో మొదటి బహుమతి వైష్ణవి రెండో బహుమతి నితిన్ జూనియర్స్ లో మొదటి బహుమతి నరేష్ రెండో బహుమతి కార్తీక్ అందుకొన్నారు. గ్రామంలో మన ఇండ్లలో మట్టి వినాయకులను ప్రతిష్టించి భక్తి శ్రద్దలతో పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ వెంకటయ్య మల్లయ్య శివప్రసాద్ అంజిలయ్య రాజశేఖర్ హన్మయ్య శశిధర్ పాండురంగాచారి శ్రీలక్ష్మి రమాదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల జిల్లాలో డ్రగ్స్ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

**డ్రగ్స్ సమాచారం ఇచ్చిన వారికి రూ.10,000 బహుమతి.**

**విద్యార్థులు, యువతకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు.**

**గంజాయి మొక్కలు సాగు చేయకుండా నిఘా ఉంచాలి.**

**సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ.**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 11)**

గద్వాల జిల్లాలో డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా పారద్రోలడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నషాముక్త భారత్ అభియాన్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ముఖ్యంగా కళాశాలలలో డ్రగ్స్ నిర్మూలనపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అబ్కారీ, పోలీస్ శాఖలు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం తీసుకునే వారిపై నిఘా ఉంచుతూ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ లతోపాటు విద్యాసంస్థల వద్ద ఉండే దుకాణాలు, ఇండ్ల యజమానులకు ఎవరైనా ఆయా ప్రదేశాల్లో డ్రగ్స్ తీసుకోవడం, రవాణా చేస్తుంటే సమాచారం ఇవ్వాల్సిందిగా కోరాలన్నారు విద్యాసంస్థల సమీపంలో పొగాకు, గుట్కా విక్రయాలు కూడా జరగకుండా ఆయా దుకాణాల యజమానులకు ఆదేశాలు జారీచేయాలని డీఈఓకు సూచించారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కొందరు యువత స్టెరాయిడ్స్ వాడుతున్నట్లు తెలిసిందని, వీటి వలన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నందున కట్టడి చేయాలన్నారు. ముఖ్యంగా జిమ్ ట్రైనర్స్, ఆర్ఎంపి లకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆదేశించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి మొక్కలు సాగు చేయకుండా వ్యవసాయ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. డ్రగ్స్ కార్యకలాపాలు, రవాణా చేసే వారిపై సమాచారం ఇచ్చే పౌరులకు రూ.10,000 నగదు బహుమతి ఇస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రకటించారు.ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ సరఫరాను సమూలంగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను ఇప్పటికే నిర్వహించినట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండడంతో చెక్ పోస్టుల వద్ద కూడా విస్తృత తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ సరఫరా కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇటీవల డ్రగ్స్ కేసులు పెరుగుతున్నందున అరికట్టేందుకు ఈగల్ విభాగంతోను సమన్వయం చేసుకుంటూ ముందుకెళు ్తున్నామన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వ్యవసాయ శాఖ అధికారులు కూడా గంజాయి నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అబ్కారి, రవాణా, ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్ ను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గండీడ్ మండల కేంద్రంలో ఘనంగా ఎస్ జీ ఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలు



**మహబూబ్‌నగర్. సెప్టెంబర్11(మీడియా టుడే):**-మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాల (బాలుర) గండీడ్ నందు స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్-14 మరియు అండర్-17 బాలుర ఖో-ఖో మరియు కబడ్డీ క్రీడోత్సవాలను విద్యాధికారి ఆర్. జనార్ధన్ గురువారం ప్రారంభించారు.విద్యార్థులలో క్రీడల వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని మండల విద్యాధికారి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గండీడ్ గ్రామ సర్పంచ్ ఆర్. భగవంత్ రెడ్డి హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, స్థానిక పీడీ ఎం. రాములు, వివిధ పాఠశాలల పీఈటిలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.కబడ్డీ పోటీలు:- లిఅండర్-17: ప్రథమ బహుమతి - ఆదర్శ మోడల్ స్కూల్, ద్వితీయ బహుమతి - జెడ్. పి ఎచ్. ఎస్. (బీ) వెన్నచేడ్- అండర్-14: ప్రథమ బహుమతి - పీ.ఎం. జె.పి.ఎచ్.ఎస్ (బీ) గండీడ్, ద్వితీయ బహుమతి - ఆదర్శ మోడల్ స్కూల్ఖో-ఖో పోటీలు:- అండర్-17: ప్రథమ బహుమతి -జెపిఎచ్ఎస్. వెన్నచేడ్, ద్వితీయ బహుమతి -జె.పి.ఎచ్.ఎస్. కొమిరెడ్డిపల్లి- అండర్-14: ప్రథమ బహుమతి - జె.పి.ఎచ్.ఎస్ వెన్నచేడ్, ద్వితీయ బహుమతి - జె.పి.ఎచ్.ఎస్. కొమిరెడ్డిపల్లి గెలుపొందిన వివరాలు పిడి రాములు తెలిపారు.

## ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

**- బ్యాంక్ ఉద్యోగుల సమ్మె**




**నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 11.**

ఐదు రోజుల బ్యాంకింగ్? విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్? చేశారు. ఈ మేరకు యూనైటెడ్? ఫోరం ఆఫ్? బ్యాంక్? యూనియన్? ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ధర్నాకు దిగారు.పనిఒత్తిడితో అల్లాడుతున్నాంయూనియన్? ప్రతినిధులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్?బీఐ,సెబీ,ఎల్?ఐసీ వంటి సంస్థలకు ఇప్పటికే ఐదురోజుల పనివిధానం అమల్లో ఉందన్నారు. అయితే బ్యాంకులకు కూడా ఈ విధానం అమలు చేస్తే తప్పేమిటని ప్రశ్నించారు. బ్యాంకు ఉద్యోగులు పనివేళలు ముగిసినప్పటికీ ఆ రోజు పనిని పెండింగ్?లో పెట్టకుండా పూర్తిచేస్తున్నారన్నారు.సెలవు దినాల్లోనూ విధులు నిర్వర్తించాల్సి వస్తోందన్నారు. సాంకేతికత పెరిగినా పనిభారం మాత్రం తగ్గడం లేదని వాపోయారు. అలాగే ఎన్?పీఎస్? స్థానంలో ఓపీఎస్? అమలు చేయాలని,పెన్షన్? సమస్యలను పరిష్కరించాలని డిమాండ్? చేశారు. యూఎఫ్?బీయూ నిజామాబాద్? యూనిట్? కన్వీనర్? రమేష్?,గురునాథ్?, రాజు,మనోజ్? సింగ్? ,వంశీ,సందీప్?, శ్రీనివాస్? పాల్గొన్నారు

## ఉమ్మడి వరంగల్ జిల్లా యోగా పోటీల్లో నిమ్మ రాజుకు గోల్డ్ మెడల్




**నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 11(మీడియా టుడే న్యూస్ )**

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన నిమ్మ రాజును నర్సంపేట మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఉపా ధ్యక్షుడు సదానందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిమ్మ రాజును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. యోగా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం నర్సంపేటకు గర్వకారణమని సదానందం అన్నారు.యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. యువత యోగా పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు.

## ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

**విద్యార్థులకు యూనిఫాంలు, షూలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ..**

**పాఠశాలల్లో మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం.**



**కోదాడ, సెప్టెంబర్ 11 (మీడియా టుడే)-:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలోని 34వ వార్డు ప్రాథమిక పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండుతో కలిసి ప్రభుత్వం నుంచి సరఫరా అయిన పాఠశాల యూనిఫాంలు, షూలను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు, షూలు అందజేస్తోందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు, పంది తిరపయ్య, గుండెపంగు రమేష్, ఏపూరి రాజు, కాంపాటి పుల్లయ్య, కుడుముల రాంబాబు, వెంకటేష్, మహేష్, కృష్ణమూర్తి,తిరుపతయ్య, సైదులు, అజయ్, వంశీ ఉపాధ్యాయులు, వార్డు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆగమనం పేరుతో ట్రాఫిక్ ఇబ్బందులు చేస్తే కఠిన చర్యలు

**ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (సెప్టెంబర్ 11)**

గద్వాల పట్టణంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా 'గణపతి ఆగమనం' (విగ్రహాల తరలింపు) పేరుతో రహదారులపై సాధారణ ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు హెచ్చరించారు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,అదే సమయంలో ప్రజా భద్రతకు,శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని స్పష్టం చేశారు ఈ మేరకు ట్రాఫిక్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలోతెలిపారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ముఖ్యమైన నిబంధనలు సూచనలు చేశారు ట్రాఫిక్ అంతరాయంపై నిషేధం: విగ్రహాలను తరలించే సమయంలో రహదారులను పూర్తిగా దిగ్బంధించడం లేదా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించడం చేయరాదు. రోడ్డు బ్లాక్ చేయొద్దు: అంబేద్కర్ చౌక్, కృష్ణవేణి చౌక్, సుంకులమ్మ మెట్టు ,మెయిన్ రోడ్, నల్లకుంట - రాజీవ్ మార్గ్, బస్టాండ్ రోడ్డులో విగ్రహాల వాహనాలను నిలిపి డ్యాన్సులు చేస్తూ ట్రాఫిక్ జామ్ చేస్తే కేసులు నమోదు చేస్తాం.డీజేలపై ఆంక్షలు: విగ్రహాల ఆగమనం మరియు నిమజ్జనం సమయంలో హై-వాల్యూమ్ డీజేలు (ఊజీ), సౌండ్ వాల్స్ వాడకంపై నిషేధాలు ఉన్నాయి. రోగులు, వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా నిర్ణీత శబ్ద పరిమితులను పాటించాలి.మండపాల ఏర్పాటుకు అనుమతులు: రహదారుల వెడల్పును దెబ్బతీసేలా, రాకపోకలను అడ్డుకునేలా ఇష్టానుసారంగా మండపాలు ఏర్పాటు చేయకూడదు. ముందస్తుగా తెలంగాణ పోలీస్ పోర్టల్ వంటి అధికారిక మార్గాల ద్వారా అనుమతులు పొందాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం: విగ్రహాల ఊరేగింపుల్లో పాల్గొనేవారు మద్యం సేవించి వాహనాలు నడపడం లేదా హంగామా చేయడం లాంటివి చేస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కఠిన కేసులు నమోదు చేస్తారు. భద్రతా చర్యలు: విద్యుత్ వైర్లకు విగ్రహాలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్ద సీసీటీవీ (జజుఎ) కెమెరాలు మరియు అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అదేవిదంగా నిబంధనలు ఉల్లంఘించే వారిపై మోటారు వాహనాల చట్టం (వీఎ ాఎ్) మరియు ఇతర శాంతిభద్రతల సెక్షన్ల కింద భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ ఎస్సై స్పష్టం చేసారు."పండుగను భక్తితో జరుపుకోండి, ప్రజలకు ఇబ్బంది కలిగించకండి. అత్యవసర వాహనాలైన 108, అంబులెన్స్ లకు దారి ఇవ్వండి. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా విధిస్తాం అని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే 112 నెంబర్ కు లేదా గద్వాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని ట్రాఫిక్ ఎస్సై బాల చంద్రుడు కోరారు.

## మౌలానా అబుల్ కలాం సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపికైన నాగవెల్లి ఉపేందర్









**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 11 న్యూస్**

సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా సేవలందిస్తున్న నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం చిట్యాల ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగవెల్లి ఉపేందర్ ప్రతిష్టాత్మక మౌలానా అబుల్ కలాం సేవారత్న జాతీయ అవార్డు-2026కు ఎంపికయ్యారు.తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, జి.సి.ఎస్. వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన తెలంగాణ లిబరేషన్ డే నేషనల్ అవార్డ్స్-2026 కార్యక్రమంలో నాగవెల్లి ఉపేందర్‌ను ఘనంగా సత్కరించారు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, మాజీ మంత్రి, ప్రముఖ సినీనటుడు బాబుమోహన్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు.కరోనా విపత్తు సమయంలో నిరుపేదలు, సంచార జీవనం సాగించే వారు, కులవృత్తుల వారికి నిత్యావసర సరుకులను అందించడంతో పాటు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ వారిని ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించారు. అలాగే రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం, చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను ఉపేందర్ సుదీర్ఘకాలంగా నిర్వహిస్తున్నారు.గత 20 సంవత్సరాలుగా తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి మౌలానా అబుల్ కలాం సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక చేసి సత్కరించిన వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రాజుకు ఈ సందర్భంగా నాగవెల్లి ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన సామాజిక సేవా బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు.

## గద్వాల జిల్లాలో మోదీజీ 25 సంవత్సరాల సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కార్యశాల కార్యక్రమం





**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 11)**

జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మోదీజీ25 -- సంవత్సరాల సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గద్వాల పట్టణంలోని డికె బంగ్లా లో వివిధ సేవా కార్యక్రమాలు వాటి నిర్వహణ విధానం కార్యాచరణ ప్రణాళికపై మండల కమిటీ సభ్యులకు అవగాహన కల్పించే సమావేశం నిర్వహించరు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా యువ నాయకురాలు శ్రీమతి డి.కె. స్నిగ్ధ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభమయ్యే ఈ సేవా కార్యక్రమాలు నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా వివిధ రూపాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రజాసేవే లక్ష్యంగా, సమాజంలోని వివిధ వర్గాలకు ఉపయోగపడే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీజీ 25 సంవత్సరాల విశేష ప్రజా జీవితాన్ని,దేశ సేవలో ఆయన అందించిన అపూర్వమైన సేవలను వివరించారు.గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన ప్రజా జీవితం నుంచి భారత ప్రధానమంత్రిగా దేశాన్ని అభివృద్ధి సంక్షేమం సుపరిపాలన దిశగా ముందుకు తీసుకెళ్తున్న తీరు గురించి కార్యకర్తలకు వివరించారు.సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడం,ప్రతి మండలంలో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం, సమాజంలోని అన్ని వర్గాలకు సేవా కార్యక్రమాల ప్రయోజనం అందేలా కృషి చేయడం ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యత అని అన్నారు ఈ నెల రోజుల పాటు నిర్వహించనున్న మోదీజీ25--సేవా సంకల్ప్ అభియాన్ జోగులాంబ గద్వాల జిల్లాలో విజయవంతం చేసేందుకు మండల కమిటీలు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవా సంకల్ప్ అభియాన్ కన్వీనర్ రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు అక్కల రమాదేవి జిల్లా ప్రధాన కార్యదర్శి లు శ్యామ్ రావ్ ఎ.ఎ.రెడ్డి, ఉపాధ్యక్షులు మళ్ళెం దొడ్డి వెంకటేస్వర రెడ్డి,సంజీవ రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, కౌన్సిలర్ శాలన్న ,జిల్లా మహిళ మోర్చా సమత మధు గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, ఓబీసీ మోర్చా దాస్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ సీఎం ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ పట్టణం: మీడియా టుడే సెప్టెంబర్ 11, 2026**

జిల్లాలో పెండింగ్లో ఉన్న సీఎం ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సీఎం ప్రజావాణి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదన్నారు. మండలవారిగా పెండింగ్ దరఖాస్తుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పై స్థాయిలో పరిష్కృతం అయ్యే దరఖాస్తులను సంబంధిత పై స్థాయికి పంపాలన్నారు. అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9 వ రాష్ట్రీయ పోషణ మహా (పోషణ మాసం) కు సంబంధించి గోడప్రతులను, డిడబ్ల్యువో విన్నూత్న, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అక్టోబర్ 8 వ తేదీ వరకు పోషణ మాసం కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, తహసిల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 11, 2026**

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో ప్రజలకు ఆయా విభాగాల ద్వారా అందిస్తున్న వైద్యసేవలు, రోజువారీగా సగటున నమోదవుతున్న ఓపీలు, తదితర వివరాలను సమీక్షించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. రోగులకు అన్ని విభాగాల్లో మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జెనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, రేడియాలజీ, ఈఎన్ టి, తదితర విభాగాల్లో సేవల మెరుగుదలకు అవసరమైన పరికరాలు, శస్త్ర చికిత్సల సంబంధిత యంత్రాల వివరాలు ఆయా శాఖాధిపతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సౌకర్యవంతమైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని వివరించారు. సౌకర్యాల కల్పన వల్ల ఆసుపత్రిలో ఎక్కువమంది రోగులకు వైద్య చికిత్సలు అందించేందుకు వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఆసుపత్రిలో పార్కింగ్ ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. పార్కింగ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, అధికారులు రమేష్, సరోజ, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహార లోపానికి గురికాకుండా అవసరమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 11**

9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని తెలిపారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహార లోపానికి గురికాకుండా అవసరమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోషకాహార లోపాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వారికి తగిన వైద్య, పోషకాహార సేవలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. స్థానికంగా లభించే పౌష్టిక విలువలు కలిగిన ఆహార పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పోషణ మాసం కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పోషకాహారంపై అవగాహన పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు సుధారాణి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు ఉపాధి కల్పనే ధ్యేయంగా పని చేయాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, సెప్టెంబర్ 11(మీడియా టుడే)-:**

వి.బి. జీ రాంజీ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 125 రోజులు పనులు కల్పించే విధంగా గ్రామసభ ద్వారా గుర్తించిన పనులను మంజూరు చేయాలని గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ అధికారులను కోరారు. శుక్రవారం నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉపాధి హామీ పనుల గుర్తింపు పై నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతంలోని కూలీలకు ఇబ్బందులు కలగకుండా ఉపాది హామీ పనులు నిరంతరం జరిగే విధంగా ప్రణాళికల సిద్ధం చేయాలని కోరారు. అన్ని రంగాల్లో గ్రామాభివృద్ధి చేసుకొనేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనిషా ప్రదీప్, పోలేబోయిన విజయ నాగరాజు, నాగారపు సరస్వతి రాము, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నజియా రియాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, మాజీ సర్పంచ్ చెల్లంచర్ల సత్యనారాయణ నాయకులు కాసాని వెంకన్న షేక్ లతీఫ్ బాబు, షేక్ జలీల్,పెరుగు ఉపేందర్,దున్న అర్జున్, గుండు విజయ రామారావు, అల్తాఫ్ హుస్సేన్, శ్రీరాముల శేషయ్య, శ్రీరాముల శ్రీనివాస్, రాధా, రాములమ్మ, లక్ష్మి, రేణుక పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశానికి అతిథులుగా ఎంపీడీవో, ఎస్సై

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 11**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజు జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్, వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి హాజరై గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వలిగొండ గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం, సహాకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతగా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సమావేశంలో వార్డు సభ్యులు తమ తమ వార్డుల్లో ఉన్న సమస్యలు, ప్రజల అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వార్డు సభ్యులు తెలియజేసిన ప్రతి అంశాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్ వివరంగా నమోదు చేసి డాక్యుమెంట్ చేశారు. ఆయా వార్డుల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరి సహాకారం అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీసు శాఖకు సహకరించినప్పుడే మండలంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పగలమని తెలిపారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డిని, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీకాంత్ రెడ్డి లను అలాగే నూతనంగా నియమితులైన గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్ ని గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, శాంతిభద్రతలు, ప్రజల సంక్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెత్త బండిలో గణపయ్యలను తరలిస్తున్న అధికారులు

**ఈ విషయంపై భగ్గుమన్న హిందూ సంఘాలు - కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆందోళన**

**బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన అడిషనల్ కలెక్టర్..**

**దీంతో ఆందోళన విరమించిన బిజెపి మరియు ఇతర హిందూ సంఘాలు..**

**వినాయక విగ్రహాలను వేరే ఆటోలో తరలించేందుకు ఏర్పాట్లు చేసిన అధికారులు..**




**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 11**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వినాయక విగ్రహాలను తరలిస్తున్నారు.. అయితే ఇంతవరకు బాగానే ఉంది.. కానీ మెట్పల్లి పట్టణానికి వినాయక విగ్రహాలను తరలించేందుకు గాని మెట్పల్లి మున్సిపల్ కు చెందిన చెత్త తరలించే ఆటో వినియోగించడమే వివాదాస్పదమైంది... ఈ విషయంపై భక్తులు , హిందూ మరియు బిజెపి పార్టీ వర్గాలు ఒక్కసారిగా బగ్గుమన్నాయి.. హిందూ పండుగలపై ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు ఇంత నిర్లక్ష్యమా...? అంటూ అగ్రహావేశాలు వ్యక్తం చేశాయి.. కలెక్టరేట్ ఆవరణలో ధర్నాకు దిగాయి... అప్పటికప్పుడు వేరే ఆటో తీసుకువచ్చి అందులో వినాయక విగ్రహాలను తరలిస్తామంటే బిజెపి కార్యకర్తలు ఒప్పుకోలేదు... జరిగిన సంఘటనపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బాధ్యులైన అధికారులను మరియు మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ధర్నాకు దిగాయి... సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ పరిస్థితిని సమీక్షించారు.. ఆందోళనకారుల ను శాంత పరిచేందుకు జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజ గౌడ్ అక్కడికి చేరుకొని వారితో మాట్లాడి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆందోళన విరమించాలని గణనాధులను జిల్లా వ్యాప్తంగా తరలించేందుకు సహకరించాలి అని అన్నారు..దీంతో ఆందోళన విరమించిన బిజెపి కార్యకర్తలు మరియు హిందూ సంఘాలు..బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి... భోగ శ్రావణి..జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని ఇంట్లో ఏ శుభకార్యం జరిగిన మొదటగా గణనాధుని పూజిస్తాం, సకల విఘ్నాలను తొలగించే అవినాయకుని పండగ జరుపుకోవడానికి దేశవ్యాప్తంగా అందరూ సిద్ధమవుతుంటే మన జిల్లాలో మాత్రం ఇలా చెత్తను తరలించే వాహనంలో వినాయక విగ్రహాలను తీసుకెళ్లాలని చూడడం చాలా దురదృష్టకరం.. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం హిందూ పండుగలు అంటేనే చిన్నచూపు చూస్తుంది.. గత ప్రభుత్వ హయాంలోనూ పండగలపై ఇదే వైఖరి కొనసాగింది ప్రస్తుతం కూడా ఇలాగే ప్రభుత్వ అధికారుల తీరు ఉండడం సరికాదు.. జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయడమే కాకుండా వారితో భేషరతుగా క్షమాపణ చెప్పించాలి లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు

**విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి... యాదగిరి బాబు..**

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దేశవ్యాప్తంగా అందరూ సంబరాలు జరుపుకుంటే మన తెలంగాణ ప్రాంత వాసులు మాత్రం నిజాం పాలన లో మగ్గుతూ బానిసలుగా ఉన్నారు... అలాంటి తెలంగాణ ప్రాంతానికి 1948 సెప్టెంబర్ 17న విముక్తి కల్పించి భారతదేశంలో విలీనం చేశారు...తెలంగాణ తోపాటు పక్కనే ఉన్న కర్ణాటక మరియు మహారాష్ట్రలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతారు కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కానీ అధికారికంగా విమోచన దినోత్సవ వేడుకలు జరపడం లేదు.. ఇకనైనా విమోచన దినాన్ని అధికారికంగా జరపాలి.. అని కోరుతూ ఈరోజు కలెక్టర్ కువినతిపత్రం అందజేశారు..

## గద్వాల పట్టణంలో 21వార్డులో పోషక మాసం కార్యక్రమం ప్రారంభం



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 12)**

జోగులాంబ గద్వాల జిల్లా 21 వార్డు అంగన్వాడీ కేంద్రంలో పోషక మాసం అనే కార్యక్రమాన్ని ప్రారంభించినఅంగన్వాడి అధికారులు వార్డ్ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపోషక మాసం బాలంతలకు గర్భవతులకు పిల్లలకు సంబంధించిన పోషకాలను ఏ విధంగా ప్రతినెల ఉపయోగించుకోవాలో వివరించారు ప్రతినెల పిల్లలు ఎదుగుదల కోసం క్రమం తప్పకుండా ఆకుకూరలు కోడిగుడ్లు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి ఆఫీసర్స్ ఐసిడిఎస్ సునందా జనూరా. రాజేశ్వరి సూపర్వైజర్ వాణి వార్డ్ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ అంగన్వాడీ టీచర్స్ శోభ సునీత శాంత పాల్గొన్నారు

## వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశానికి అతిథులుగా : ఎంపీడీవో, ఎస్సై



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 11**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజు జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్, వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి హాజరై గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వలిగొండ గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం, సహాకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతగా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సమావేశంలో వార్డు సభ్యులు తమ తమ వార్డుల్లో ఉన్న సమస్యలు, ప్రజల అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వార్డు సభ్యులు తెలియజేసిన ప్రతి అంశాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్ వివరంగా నమోదు చేసి డాక్యుమెంట్ చేశారు. ఆయా వార్డుల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరి సహాకారం అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీసు శాఖకు సహకరించినప్పుడే మండలంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పగలమని తెలిపారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డిని, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీకాంత్ రెడ్డి లను అలాగే నూతనంగా నియమితులైన గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్ ని గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, శాంతిభద్రతలు, ప్రజల సంక్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు నిధులపై వెసులుబాటు గ్రామాల ఖాతాల్లోకే ఆదాయం

**అభివృద్ధి పనులకు మరింత ఊతం**

**ప్రభుత్వ నిర్ణయంపై గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ హర్షం**



**నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,సెప్టెంబర్ 11**

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించడం అభినందనీయమని గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ అన్నారు. పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఇకపై ట్రెజరీలో జమ చేయకుండా నేరుగా ఆయా పంచాయతీల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునే అవకాశం కల్పిస్తూ పంచాయతీరాజ్ చట్టం--2018 సవరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించడం హర్షణీయమన్నారు.ఇప్పటివరకు పంచాయతీల ఆదాయాన్ని ట్రెజరీలో జమ చేసిన అనంతరం అవసరాలకు అనుగుణంగా నిధులు డ్రా చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. తాజా నిర్ణయంతో గ్రామసభ తీర్మానం మేరకు నిధులను వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందని, తద్వారా స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.పంచాయతీలకు వచ్చే ప్రతి రూపాయి గ్రామాల అభివృద్ధికే వినియోగించేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని దాడి శివ అన్నారు. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఈ వెసులుబాటు దోహదపడుతుందని తెలిపారు.

## కబడ్డీలో ఇందిరా హైస్కూల్ విజయకేతనం

**- ఉప్పల్ మండల స్థాయి అండర్--17 బాలుర విభాగంలో విజేతగా**

**నిలిచిన నాచారం ఇందిరా హైస్కూల్ - 50 జట్ల మధ్య హోరాహోరీ పోరు..**

**విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**








**ఉప్పల్, సెప్టెంబర్ 11 (మీడియా టుడే):**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ ఉప్పల్ మండల స్థాయి కబడ్డీ పోటీల్లో నాచారంలోని ఇందిరా హైస్కూల్ సత్తా చాటింది. అండర్--17 బాలుర కబడ్డీ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది.నాగోల్‌లోని సంస్కృతి వరల్డ్ స్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో సుమారు 50 జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన పోటీల్లో ఇందిరా హైస్కూల్ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో విజయం సాధించింది.కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, భారత నౌకాదళ మాజీ సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి, తీన్మార్ మల్లన్న సతీమణి మమత, జోనల్ సెక్రటరీ శంకర్ నాయక్, పద్మావతి, పీడీ అంజలి తదితరులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.విజయానికి కృషి చేసిన ఇందిరా హైస్కూల్ పీఈటీ ముత్యం శేఖర్‌ను ప్రిన్సిపాల్ షెనాజ్ బేగం, డైరెక్టర్ అప్సర్ మొహినుద్దీన్, పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ మరిన్ని విజయాలు సాధించేలా కృషి చేస్తామని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## వ్యవసాయ శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన పిఎసిఎస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు ఆత్మకూరు (ఎం)పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి హైదరాబాదులోని మినిస్టర్ కోటర్స్ లో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్లా ఐలయ్య సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్ ,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి మరియు ఆత్మకూరు పట్టణ ఎన్ఎస్యూఐ నాయకులు పైల్ల మహేష్ పాల్గొన్నారు.

## కొలనుపాక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పణ

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:**






యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొలాల అమాస్య సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆర్యవైశ్య ఆలేరు మండల సంఘం అధ్యక్షులు నాగబండి మధుసూదన్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరు రమేష్, ఉపాధ్యక్షులు దిడిగం అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశెట్టి శ్రవణ్ కుమార్, మిరియాల ఉమేష్, దిడిగం సందీప్, దిడిగం సతీష్, గాండ్ల రాజయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

**- ఘనంగా శ్రీ వాగ్దేవి కళాశాలల స్వాగత వేడుకలు**

**ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు -- ఘనంగా స్వాగత వేడుకలు**

**ముఖ్య అతిథి చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం శ్రీ వాగ్దేవి జూనియర్ ఒ ఒకేషనల్ కళాశాలల నూతన విద్యార్థుల స్వాగత వేడుకలు సుమంగళి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వాగ్దేవి జూనియర్ ఒ ఒకేషనల్ కళాశాలల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో కళాశాలల ఫౌండర్ స్వర్గీయ దరిపల్లి అనంత రాములు చిత్రపటానికి ముఖ్య అతిథి చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యారంగ అభివృద్ధికి స్వర్గీయ దరిపల్లి అనంత రాములు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు .ముఖ్య అతిథి చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే కళాశాలల ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు నైపుణ్యాలు, సృజనాత్మకత, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. శ్రీ వాగ్దేవి జూనియర్ ఒ ఒకేషనల్ కళాశాలల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశలో సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర అధ్యయనం ఎంతో ముఖ్యమని అన్నారు. కళాశాలలో అందిస్తున్న విద్యా, వృత్తి విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. శ్రీ సాయి కృప డిగ్రీ ఒ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిరంతరం కృషి చేస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు: స్వాగత వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యాలు, పాటలు, వివిధ కళా ప్రదర్శనలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలకు సభికుల నుంచి విశేష స్పందన లభించింది. నూతన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు మెయిన్, ప్రసన్న, ఆర్తి, మల్లేష్, ధరణి, హర్షా, మహేందర్, శైలజ, రమేష్, శ్యామ్ కుమార్, నాగమల్లెష్, మహబూబ్, సాయి నిహాల్ , తన్వి శ్రీ అక్షరతదితరులు పాల్గొన్నారు. విద్య, క్రమశిక్షణ, నైపుణ్యాలతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే సందేశంతో స్వాగత వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి.



## ఎస్‌జిఎఫ్ చెస్ పోటీలలో మాస్టర్ మైండ్ స్ విద్యార్థుల విజయం



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 11**
జగిత్యాల పట్టణంలో నిర్వహించిన జగిత్యాల మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) చెస్ ఎంపిక పోటీల్లో 'మాస్టర్ మైండ్స్ చెస్ అకాడమీ' విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో 100% విజయం (100% =వంబశ్రీం) సాధించి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అకాడమీ నుండి బరిలోకి దిగిన విద్యార్థులందరూ ఎంపికై తమ ప్రతిభను చాటారు.

**ఇంచార్జ్ రాధికా మేడం వ్యాఖ్య:**
"మండల స్థాయి ఎస్జీఎఫ్ చెస్ పోటీలు చాలా పారదర్శకంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు మంచి ప్రతిభను, క్రీడాస్ఫూర్తిని కనబరిచారు. ఎంపికైన విద్యార్థులందరికీ నా అభినందనలు. రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో కూడా వీరు జగిత్యాల మండలం పేరు నిలపాలని ఆశిస్తున్నాను."

**మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి వ్యాఖ్య:**
"మండల స్థాయిలో విద్యార్థులు చూపిన ప్రతిభ అభినందనీయం. చెస్ పోటీల్లో విద్యార్థుల ఏకాగ్రత, వ్యూహాలు అద్భుతంగా ఉన్నాయి. విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు. జిల్లా స్థాయిలో కూడా వీరు ఇదే ఉత్సాహంతో రాణించి మండల ప్రాతినిధ్యం వహించాలి.' 'మాస్టర్ మైండ్స్ చెస్ అకాడమీ కోచ్ ఖ. అజయ్ వ్యాఖ్య:"మా విద్యార్థులు ఎస్జీఎఫ్ పోటీల్లో 100% విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉంది. పిల్లలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేసిన తీవ్ర సాధన, చెస్ ఎత్తుగడలపై సాధించిన పట్టు ఈరోజు ఈ ఘన విజయానికి కారణమైంది. మాపై నమ్మకంతో పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, సహకరించిన ఎస్జీఎఫ్ నిర్వాహకులకు ధన్యవాదాలు. ఇదే ఉత్సాహంతో రాబోయే జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మా పిల్లలు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారనే నమ్మకం ఉంది."వ్యాయామ ఉపాధ్యాయుల (గ్రాజుం) వ్యాఖ్య:"క్రీడల్లో చెస్ విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడుతుంది. పోటీల్లో క్లిష్టమైన సమయాల్లో కూడా పిల్లలు ఒత్తిడికి గురికాకుండా సరైన ఎత్తులు వేసి విజయం సాధించారు. ఎంపికైన విద్యార్థులందరికీ మా హృదయపూర్వక అభినందనలు."తల్లిదండ్రుల వ్యాఖ్య:"మా పిల్లలు ఈరోజు 100% విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. అకాడమీ కోచ్‌లు పిల్లలకు ఇచ్చిన క్రమశిక్షణ, రోజువారీ సాధన మరియు సరైన మార్గదర్శకత్వమే ఈ విజయానికి కారణం. పిల్లల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి, వారిని విజేతలుగా నిలిపిన మాస్టర్ మైండ్స్ అకాడమీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం."రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు విజయం సాధించి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని అకాడమీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, శిక్షకులు, విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులు డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆత్మకూరు క్లస్టర్ రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన పంటల వివరాల నమోదు (డిజిటల్ పంట సర్వే) కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి బి. రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వం నియమించిన పంట నమోదు సిబ్బంది రైతుల పొలాలను సందర్శించి రైతు సాగు చేస్తున్న పంట, సర్వే నంబర్, సాగు విస్తీర్ణం మరియు ఇతర వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు తాము సాగు చేస్తున్న వరి రకం మరియు సాగు విస్తీర్ణాన్ని పంట నమోదు సిబ్బందికి ఖచ్చితంగా తెలియజేయాలని, పంట నమోదులో నమోదైన వివరాల ఆధారంగానే సన్న రకాల వరికి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ అందించే ప్రక్రియలో పరిగణన జరుగుతుందని తెలిపారు. అలాగే పంట నమోదు వివరాల ఆధారంగానే ప్రభుత్వం పంటల ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు పంట నమోదు సిబ్బంది తమ గ్రామానికి వచ్చినప్పుడు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, తాము సాగు చేస్తున్న పంటకు సంబంధించిన సరైన వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని సూచిం చారు. పంట నమోదు చేయించ ుకోవడం ప్రతి రైతుకు ఎంతో ముఖ్యమైనదని, ఇప్పటివరకు తమ పంట వివరాలను నమోదు చేయించుకోని రైతులు సంబంధిత పంట నమోదు సిబ్బందిని సంప్రదించి వెంటనే నమోదు చేయించుకోవాలని కోరారు. పంట నమోదు కార్యక్రమానికి సంబంధించి ఏవైనా సందేహాలు, సమస్యలు లేదా ఫిర్యాదులు



ఉన్నట్లయితే సమీప రైతువేదికను సంప్రదించాలని తెలిపారు. పంట నమోదు చివరి తేదీ 30-09-2026 అని, గడువులోగా ప్రతి రైతు తమ పంట వివరాలను నమోదు చేయడం జరుగుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి బి రాజశేఖర్ రైతులు నమోదు చేయించుకోవాలని కోరారు.

### రెడ్డి జాతిపైన అసభ్యకరంగా అనుచితమైన వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్

## అలియాస్ తీన్మార్ మల్లన్నపై మోత్కూర్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం




**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం శు క్రవారం రోజు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రెడ్డి జాతి పైన అసభ్యకరంగా అనుచితమైన వ్యాఖ్యలు చేసిన కారణంగా చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోత్కూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు లింగాల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కులాల మధ్య జాతుల మధ్య వైశమ్యాలు సృష్టించి రాజకీయంగా ఎదగాలనుకోవడం మూర్ఖత్వం అని తీన్మార్ మల్లన్నకు రాజకీయంగా గానీ, వ్యక్తిగతంగా కానీ ఏదైనా ఉంటే దాన్ని ఆ వ్యక్తులతో చూసుకోవాలి కాని మొత్తం రెడ్డి జాతినే అవమానించేలా మాట్లాడితే మాత్రం ఊరుకునేది లేదని తీన్మార్ మల్లన్నకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, ముప్ప వెంకటరెడ్డి, బద్దం రామ నర్సింహారెడ్డి, ఫుల్సాని వెంకటరెడ్డి , అమనగంటి వెంకటరెడ్డి, గంటా వేమల్ రెడ్డి, కృష్ణారెడ్డి,సోలిపురం చంద్రారెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సామ నర్సిరెడ్డి, బిల్లా సోమిరెడ్డి,బద్దం మల్లారెడ్డి, ముప్ప మల్లారెడ్డి, ముప్ప తిరుమలరెడ్డి, కొంతం మహేందర్ రెడ్డి, కొప్పుల రవీందర్ రెడ్డి,సామల ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు 7న ఛలో అమరావతి నూతన కమిటీల పరిచయ సదస్సుకు తరలిరావాలి

**రాజపేట మండలం చల్లూరు గ్రామ నూతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ గ్రామ శాఖ నూతన కమిటీల ఎన్నిక**


**ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న బాటలో అసమానతలు లేని సమాజ నిర్మాణంకై పోరాడుదాం**

**ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ**

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మత దురంహకారం కుల వివక్షత సాఘీక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం ఏర్పాటు చేయుటలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎమ్మెసేఫ్ నూతన కమిటీ ఎన్నిక సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిన అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం అదేవిధంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం భవిష్యత్తు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ హాజరు కావడం జరిగింది. సమావేశం అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ వివరాలు:అధ్యక్షుడుగా ఎర్ర స్వామి మాదిగ, అధికార ప్రతినిధిగా గ్యార నాగరాజు మాదిగ,ప్రధాన కార్యదర్శిగా ఎర్ర శ్రీకాంత్ మాదిగ,ఉపాధ్యక్షులుగా బొడ్డు ప్రేమ్ కుమార్ మాదిగ,కార్యదర్శిగా బడే మధు మాదిగ,సహాయ కార్యదర్శిగా కోట భాను మాదిగ,



ప్రచార కార్యదర్శిగా ఇంజ వంశీ మాదిగ,ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీ వివరాలు:అధ్యక్షులుగా బడే రాంచందర్ మాదిగ,అధికారప్రతినిధిగా బడే వంశీ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా ఇంజ నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా కోట పవన్ మాదిగ, కార్యదర్శిగా బడే శివ మాదిగ,సహాయ కార్యదర్శిగా కొండమడుగు జహంగీర్ మాదిగ ,కార్యవర్గంగా బడే మహేందర్ మాదిగ, వల్లూరి స్వామి మాదిగ,గౌరవ సలహాదారులు గ్యార రాములు మాదిగ,కోట ఎల్లయ్య మాదిగ, బడే లక్ష్మయ్య మాదిగ,బడే నర్సింగ్ రావు మాదిగ,వల్లూరి యాదగిరి మాదిగ,



ఎంఎస్ఎఫ్ కమిటీ అధ్యక్షులుగా బడే సన్నీ మాదిగ, ధికార ప్రతినిధిగా గ్యారా భరత్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా బడే సాయి మాదిగ,జిల్లా కమిటీకి గ్రామం నుండి బడే పరుశరామ్ మాదిగలు ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఆలేరు నియోజకవర్గం ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు బీబీనగరం లక్ష్మణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాజాపేట మండల అధ్యక్షులు కోయ బాలరాజ్ మాదిగ,ఎంఎస్పీ రాజాపేట మండల అధ్యక్షులు ఇంజ బాలరాజ్ మాదిగ, ఎంఎస్పీ మండల అధికార ప్రతినిధి బడే ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాజాపేట మండల అధికార ప్రతినిధి బొడ్డు సురేష్ మాదిగ,ఎంఎస్పీ మండల ఉపాధ్యక్షులు ఎర్ర పరుశు రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాజపేట మండల ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి మాదిగ,ఎమ్మార్పీఎస్ రాజాపేట పట్టణ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ మాదిగ,సిరిపంగ కుమార్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కీ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:** ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్గా నియామకమైన మధుయాష్కి గౌడ్ ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలు లక్ష్మమ్మ కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం అందచేసిన బచ్చు రాధా కిషన్



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సోమనబోయిన లక్ష్మమ్మ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కీర్తిశేషులు బచ్చు అండమ్మ రాజయ్య వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు బచ్చు రాధాకిషన్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్,జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్,మాజీ సర్పంచ్ ఉప్పల నరసింహ,మండల నాయకులు మోతె యాదగిరి రెడ్డి,విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్, సాంస్కృతిక విభాగం మండల కార్యదర్శి ఎల్లంకి స్వామి, నాయకులు బాషా బోయిన యాద మల్లయ్య, బూరుగు భాషయ్య, హనుమంతుల కుమార్ ,నిమ్మల రవి, అచ్చంతల శీను, బోయిని సత్తయ్య, కూరెళ్ళ బిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్రపై పరిశోధనకు డాక్టరేట్

**ఓయూ 85వ స్నాతకోత్సవంలో తాళ్ల అజయ్‌కు పట్టా ప్రదానం**

**తల్లిదండ్రులు, ఉద్యమకారులకు డాక్టరేట్ అంకితం**



**మీడియా టుడే, ఉప్పల్,సెప్టెంబర్ 10:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థుల పాత్రపై చేసిన పరిశోధనకు చెన్నారావుపేట (రాజీవ్‌నగర్ కాలనీ)కి చెందిన తాళ్ల అజయ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ 85వ స్నాతకోత్సవంలో భాగంగా ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు పట్టా ప్రదానం చేశారు.'రోల్ ఆఫ్ స్టూడెంట్స్ ఇన్ తెలంగాణ మూవ్‌మెంట్ (1956--2014)' అంశంపై అజయ్ చేసిన పరిశోధనకు ఈ డాక్టరేట్ లభించింది. తెలంగాణ గవర్నర్, ఓయూ ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భారత్ బయోటెక్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డా. కృష్ణ ఎల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొ. కుమార్ మొలుగరం సమక్షంలో అజయ్ డాక్టరేట్ పట్టా స్వీకరించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ తన విద్యా ప్రయాణంలో అండగా నిలిచిన గురువులు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ సాధించడం తన సామాజిక బాధ్యతను మరింత పెంచిందన్నారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన తల్లిదండ్రులకు, తెలంగాణ సాధన కోసం త్యాగాలు చేసిన విద్యార్థులు, ఉద్యమకారులకు ఈ డాక్టరేట్‌ను అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# వృత్తి విద్యతో ఉజ్వల భవిష్యత్తు

**క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు**

**శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు**





**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్ గార్డెన్‌లో శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'ఫ్రెషర్స్ డే' వేడుకలను అత్యంత ఘనంగా, కోలాహలంగా నిర్వహించారు. జూనియర్ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలకడంతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ సింగన బోయిన మల్లేశం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ అనేది బలమైన పునాది లాంటిదని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన వారే జీవితంలో గొప్ప విజయాలు సాధిస్తారని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ నిలుగొండ వెంకటరాజు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో వృత్తి విద్యా కోర్సులకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. వీటిని అభ్యసించడం ద్వారా యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని, త్వరగా స్థిరపడేందుకు ఈ కోర్సులు ోహదపడతాయని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అధికారిక కార్యక్రమం అనంతరం ప్రిన్సిపాల్ స్వయంగా విద్యార్థులతో కలిసి ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని వారిలో మరింత జోష్ నింపారు. విద్యా ర్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, అధ్యాపక బృందం గాజుల వెంకటేష్, మల్లేష్, ఎన్. గీత, సంతోష్, పుష్ప, నర్మద, ఝాన్సీ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఎంతో ఉల్లాసంగా, ఆహ్లాదకరంగా సాగిన ఈ వేడుకలు విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి.

# తుర్కపల్లి ఐటీ పార్క్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**టైర్ల పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:** తెలంగాణ రాష్ట్ర శాసనసభలో తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, పరిశ్రమల కాలుష్య సమస్యలపై ప్రభుత్వ దృష్టికి పలు అంశాలను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలంలో ఐటీ పార్క్ ఏర్పాటు కోసం సుమారు 110 ఎకరాల భూమిని ఇప్పటికే సేకరించడం జరిగిందని తెలిపారు. తుర్కపల్లి మండలం గిరిజన తండాలు, వెనుకబడిన గ్రామాలతో కూడిన ప్రాంతమని, ఇక్కడ ఐటీ పార్క్‌లో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, ఇతర ఉపాధి కల్పించే సంస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరారు. తుర్కపల్లి ప్రాంతంలో ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేసి ప్రముఖ సంస్థలను ఆకర్షిస్తే స్థానిక యువతకు తమ ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి స్థానిక యువతకు తగ్గుతుందని, తద్వారా తుర్కపల్లి ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తుర్కపల్లి ప్రాంతంలో 110 ఎకరాల భూమిని ఐటీ పార్క్ కోసం సేకరించాం. ఇక్కడ పరిశ్రమలు, ఐటీ సంస్థలు ఏర్పాటు చేస్తే స్థానిక నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ఐటీ పార్క్‌ను త్వరగా అభివృద్ధి చేయాలి" అని బీర్ల అయిలయ్య కోరారు.టైర్ల పరిశ్రమల కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి. ఆలేరు నియోజకవర్గంలోని కాటేపల్లి, బొమ్మలరామారం మండలం రంగాపూర్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న టైర్ పరిశ్రమల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీర్ల అయిలయ్య శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. టైర్ పరిశ్రమల నుంచి వెలువడుతున్న పొగ, కాలుష్య కారకాల వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాలుష్యానికి గురయ్యే ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు పెరగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు .ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిం˘క్షణ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని, సంబంధిత అధికారులు టైర్ పరిశ్రమలను సమగ్రంగా తనిఖీ చేసి, కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నాయా లేదా పరిశీలించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కాలుష్య నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని బీర్ల అయిలయ్య కోరారు. తుర్కపల్లి ఐటీ పార్క్ ద్వారా యువతకు ఉపాధి -- కాలుష్య నియంత్రణ ద్వారా ప్రజలకు ఆరోగ్యం అనే లక్ష్యంతో ప్రభుత్వం రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆలేరు నియోజకవర్గ రైతుల సమస్యలపై ఉన్నత స్థాయి భేటీ

**హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో**



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని ఆలేరు నియోజకవర్గంలోని పిఏసిఎస్ చైర్మన్లు, ఆత్మ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆలేరు నియోజకవర్గ రైతు సమస్యలుపై మంత్రితో చర్చించిన అంశాలు: నియోజకవర్గంలోని రైతుల సమస్యల పరిష్కారం, పామాయిల్ మరియు ఇతర పంటల సాగు ప్రోత్సాహం, ఫెర్టిలైజర్లు,రసాయన ఎరువులు తగ్గించి,సేంద్రియ ఎరువులు, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, హార్టికల్చర్,పామాయిల్ సాగుకు సంబంధించిన సబ్సిడీలు కల్పించడం, నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో గోదాములు(+శీఎశీఇఅం) ఏర్పాటుకు సహకారం అందచేయడం. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ"మీకు మంచి ఎమ్మెల్యే ఉన్నాడు. వారు ఏది అడిగినా నా శాఖ ద్వారా పూర్తి సహకారం అందిస్తాను. ఆలేరు నియోజకవర్గ రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాము" అని ఎంతో ఆప్యాయంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు, ఆత్మ చైర్మన్, ఓబిసి ఆత్మకూరు మండల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు



**మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 11** పాన్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామం వల్లభాపూర్ స్టేజ్ వద్ద అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను బీట్ పోలీసులు గుర్తించారు. తేదీ 10.09.2026 న సుమారు 18:00 గంటలకు పాన్ గల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఎల్లస్వామి మరియు బాలరాజు లు వల్లభాపూర్ స్టేజ్ దగ్గర బీట్ డ్యూటీలో ఉండగా, వల్లభాపూర్ గ్రామం వైపు నుండి ఇసుక లోడ్‌తో ఒక ట్రాక్టర్ రాగా, అట్టి డ్రైవర్ ట్రాక్టర్‌ను అక్కడే వదిలి పరారయ్యాడు. పోలీసులు ట్రాక్టర్‌ను పరిశీలించగా ట్రాలీలో పూర్తిగా ఇసుక లోడ్ చేసి ఉండగా, ఇసుక రవాణాకు సంబంధించిన ఎటువంటి అనుమతి పత్రాలు లభించలేదు. అనంతరం ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ ఇంజిన్ నంబర్ యా-34-ు-7407, ట్రాలీ నంబర్ ు+-32-ూా-3200గా ఉన్నాయి. విచారణలో ట్రాక్టర్ డ్రైవర్ గణేష్, =/శీ తూంకుంట గ్రామం, వీపనగండ్ల మండలంగా గుర్తించారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసినందుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదుపాన్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామం వల్లభాపూర్ స్టేజ్ వద్ద అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను బీట్ పోలీసులు గుర్తించారు. తేదీ 10.09.2026 న సుమారు 18:00 గంటలకు పాన్ గల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఎల్లస్వామి మరియు బాలరాజు లు వల్లభాపూర్ స్టేజ్ దగ్గర బీట్ డ్యూటీలో ఉండగా, వల్లభాపూర్ గ్రామం వైపు నుండి ఇసుక లోడ్‌తో ఒక ట్రాక్టర్ రాగా, అట్టి డ్రైవర్ ట్రాక్టర్‌ను అక్కడే వదిలి పరారయ్యాడు. పోలీసులు ట్రాక్టర్‌ను పరిశీలించగా ట్రాలీలో పూర్తిగా ఇసుక లోడ్ చేసి ఉండగా, ఇసుక రవాణాకు సంబంధించిన ఎటువంటి అనుమతి పత్రాలు లభించలేదు. అనంతరం ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ ఇంజిన్ నంబర్ యా-34-ు-7407, ట్రాలీ నంబర్ ు+-32-ూా-3200గా ఉన్నాయి. విచారణలో ట్రాక్టర్ డ్రైవర్ గణేష్, =/శీ తూంకుంట గ్రామం, వీపనగండ్ల మండలంగా గుర్తించారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసినందుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పానుగల్ ఎస్.ఐ. కురుమయ్య తెలిపారుపాన్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామం వల్లభాపూర్ స్టేజ్ వద్ద అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను బీట్ పోలీసులు గుర్తించారు. తేదీ 10.09.2026 న సుమారు 18:00 గంటలకు పాన్ గల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఎల్లస్వామి మరియు బాలరాజు లు వల్లభాపూర్ స్టేజ్ దగ్గర బీట్ డ్యూటీలో ఉండగా, వల్లభాపూర్ గ్రామం వైపు నుండి ఇసుక లోడ్‌తో ఒక ట్రాక్టర్ రాగా, అట్టి డ్రైవర్ ట్రాక్టర్‌ను అక్కడే వదిలి పరారయ్యాడు. పోలీసులు ట్రాక్టర్‌ను పరిశీలించగా ట్రాలీలో పూర్తిగా ఇసుక లోడ్ చేసి ఉండగా, ఇసుక రవాణాకు సంబంధించిన ఎటువంటి అనుమతి పత్రాలు లభించలేదు. అనంతరం ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ ఇంజిన్ నంబర్ యా-34-ు-7407, ట్రాలీ నంబర్ ు+-32-ూా-3200గా ఉన్నాయి. విచారణలో ట్రాక్టర్ డ్రైవర్ గణేష్, =/శీ తూంకుంట గ్రామం, వీపనగండ్ల మండలంగా గుర్తించారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసినందుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ. ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదుపాన్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామం వల్లభాపూర్ స్టేజ్ వద్ద అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను బీట్ పోలీసులు గుర్తించారు. తేదీ 10.09.2026 న సుమారు 18:00 గంటలకు పాన్ గల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఎల్లస్వామి మరియు బాలరాజు లు వల్లభాపూర్ స్టేజ్ దగ్గర బీట్ డ్యూటీలో ఉండగా, వల్లభాపూర్ గ్రామం వైపు నుండి ఇసుక లోడ్‌తో ఒక ట్రాక్టర్ రాగా, అట్టి డ్రైవర్ ట్రాక్టర్‌ను అక్కడే వదిలి పరారయ్యాడు. పోలీసులు ట్రాక్టర్‌ను పరిశీలించగా ట్రాలీలో పూర్తిగా ఇసుక లోడ్ చేసి ఉండగా, ఇసుక రవాణాకు సంబంధించిన ఎటువంటి అనుమతి పత్రాలు లభించలేదు. అనంతరం ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ ఇంజిన్ నంబర్ యా-34-ు-7407, ట్రాలీ నంబర్ ు+-32-ూా-3200గా ఉన్నాయి. విచారణలో ట్రాక్టర్ డ్రైవర్ గణేష్, =/శీ తూంకుంట గ్రామం, వీపనగండ్ల మండలంగా గుర్తించారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసినందుకు కేసు నమోదు చేసుకొని



# దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

## బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 11):**



అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో కెసిఆర్ ఫామ్ హౌస్ వద్ద జరిగిన ఘటనకు నిరసనగా శుక్రవారం అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం సమర్పించి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ శాసనసభ స్పీకర్, దళిత వర్గానికి చెందిన అగ్రనేత గడ్డం ప్రసాద్ పట్ల బిఆర్ఎస్ నాయకులు ప్రవర్తించిన తీరు కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, అది మొత్తం దళిత సమాజం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన తీవ్ర అవమానం అని అన్నారు.కెసిఆర్ ఫామ్‌హౌస్‌కు దళితులు వెళితే పసుపు నీళ్లతో శుద్ధి చేసిన సంస్కృతి బి ఆర్ ఎస్ ది.అదే అహంకార భావజాలాన్ని నేడు రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత పట్ల కూడా చూపిస్తూ, బి.ఆర్.ఎస్ నాయకులు తమ దళిత వ్యతిరేక నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని ,రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన హక్కులు, రాజ్యాంగబద్ధ పదవులను గౌరవించలేకపోవడం అంబేద్కర్ ని, ఆయన అందించిన రాజ్యాం గాన్ని ప్రత్యక్షంగా అవమా నిం చడమేనని అన్నారు,దళిత బంధు పథకం కింద 100% నిధులు ఇస్తామని చెప్పి, కమీషన్ల కోసం పథకాన్ని ధ్వంసం చేసి దళితులను తీవ్రంగా వంచించారని.తెలంగాణ వస్తే దళితుడినే మొదటి ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన మాటను నీటిమూట చేశారని,ప్రజలు తిరస్కరించి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా టిఆర్ఎస్ నాయకులలో అహంకారం తగ్గలేదని ఉన్నత స్థానాల్లో దళితులు ఉంటే జీర్ణించుకోలేని మానసిక స్థితిలో టిఆర్ఎస్ నాయకత్వం ఉందని విమర్శించారు.దళిత వర్గానికి చెందిన స్పీకర్ ని, సమాజాన్ని అవమానించిన బి ఆర్ ఎస్ నాయకులు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, రాజ్యాంగబద్ధమైన పదవులకు, దళిత ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బల్మూర్ మండల పార్టీ అధ్యక్షుడు చెల్లమల్ల రాంప్రసాద్ గౌడ్,డీసీసీ కార్యదర్శి ఖదీర్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీపతిరావు మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటయ్య, మైలారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు చందు నాయక్, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, మహమూద్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్ల స్వామి, సజ్జు, నజీర్, అల్వాల్ రెడ్డి, తాలూకా యువ నాయకులు ఆనంద్, వివిధ గ్రామాల సర్పంచులు, పద్మ, రాధాకృష్ణ, ఎల్ల స్వామి, పరమేష్,ఉప సర్పం చులు నరసింహ, వార్డ్ మెంబర్ బాలు, బాలాజీ,యువ నాయకులు సునీల్, వెంకటేశ్వర్లు, అంజి, మల్లికార్జున్, మహేష్, స్థానిక నాయకులు,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేగాంలో ఏళ్ల నాటి విద్యుత్ సమస్యకు పరిష్కారం

**- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చొరవతో పనులు ప్రారంభం**

**- ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యకు పరిష్కారంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన గ్రామ ప్రజలు**

**భైంసా సెప్టెంబర్ 11 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

భైంసా మండలం దేగాం గ్రామంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఇనుప విద్యుత్ స్తంభాల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభిస్తోంది. ఇనుప స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇనుప విద్యుత్ స్తంభాల కారణంగా వర్షాకాలలో విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉండేదని గ్రామస్థులు తెలిపారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో ఇనుప స్తంభాలకు షార్ట్ రావడంతో ప్రజలతో పాటు మూగజీవులకు కూడా ప్రమాదం పొంచి ఉండేదన్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ సిరం సుష్మారెడ్డి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరిం చేందుకు ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులకు లేఖ రాయడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో ప్రస్తుతం సిమెంట్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు ప్రారంభ మయ్యాయి. దశలవారీగా గ్రామంలోని ఇనుప స్తంభాలన్నింటినీ తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ సిరం సుష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా చూడటమే తన ధ్యేయమన్నారు. గ్రామం లోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తు న్నామని తెలిపారు. దేగాం ప్రజల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు, విద్యుత్ శాఖ అధికా రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కొత్త సిమెంట్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రారంభం కావడంతో గ్రామంలో ప్రమాదాల ముప్పు తగ్గుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్య పరిష్కారానికి నాంది పలకడంపై సంతోషం వ్యక్తం చేశారు.





# వ్యవసాయ, పశుసంపద ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**అసెంబ్లీలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి - ఆగ్రో, డైరీ పరిశ్రమలతో రైతులకు మెరుగైన మార్కెట్**

**స్థానికంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంచాలి -పశుపోషకులకు రాయితీలు, సాంకేతిక సహాయం అందించాలి**

**పశువైద్యుల నియామకం, సంచార అంబులెన్స్‌ల సంఖ్య పెంచాలి**

**నారాయణఖేడ్:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో విస్తారంగా లభించే వ్యవసాయ, పశుసంపద ఆధారంగా ఆగ్రోబేస్డ్, డైరీబేస్డ్ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అసెంబ్లీలో జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు.వ్యవసాయ, పాడి ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరగడంతోపాటు రైతులకు తమ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సదుపాయం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు పండించిన పంటలు, పాడి ఉత్పత్తులకు స్థానికంగానే విలువ జోడించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

**పశుపోషకులకు అండగా నిలవాలి**

పశువుల పెంపకం రైతులకు భారంగా మారకుండా ప్రభుత్వం రాయితీలు, అవసరమైన సాంకేతిక సహాయం, మేత, పశుపోషణకు సంబంధించిన సదుపాయాలను కల్పించాలని సంజీవరెడ్డి కోరారు. పాడి రైతులకు మరింత ప్రోత్సాహం అందిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.

**రైతులకు రాయితీలు, ప్రోత్సాహకాలు**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ పనిముట్లు, ఆయిల్‌పామ్ తోటలకు రాయితీలు, వివిధ ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. ఇదే విధంగా పాడి రైతులకు కూడా మరిన్ని ప్రోత్సాహకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**పశువైద్య సేవలు మరింత మెరుగుపరచాలి**

ఖేడ్ నియోజకవర్గంలోని రైతులు, పశుపోషకుల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పశువైద్యుల నియామకంతోపాటు సంచార పశువైద్య అంబులెన్స్‌ల సంఖ్యను పెంచాలని కోరారు. పశుపోషణకు రాయితీలు అందించి రైతులను ప్రోత్సహించాలని అన్నారు.



**స్థానిక వనరులతో పరిశ్రమలకు ప్రోత్సాహం**

నియోజకవర్గంలో లభించే వ్యవసాయ, పశుసంపద వనరులను సద్వినియోగం చేసుకునేలా ఆగ్రో, డైరీ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పరిశ్రమల ఏర్పాటుతో రైతులకు మార్కెట్ సదుపాయం, యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

## మండప నిర్వాహకులకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం సూచనలు



**సిద్దిపేట జిల్లా మీడియా టుడే బ్యూ రో హుస్నాబాద్ సెప్టెంబర్ 11**

హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండప నిర్వాహకులతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఏసీపీ సదానందం హాజరై మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల వద్ద డీజే సౌండ్స్‌కు అనుమతి లేదని, పరిమిత శబ్దంతోనే కార్యక్రమాలు నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు. గణేష్ మండపాల వివరాలను పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ తీగలు, స్విచ్ బోర్డులు, ఇతర పరికరాలు సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద రాత్రివేళ దీపాలు, విద్యుత్ అలంకరణలు ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద మంటలు, కొవ్వొత్తులు, దీపాలు ఏర్పాటు చేసినప్పుడు వాటిని నిర్లక్ష్యంగా వదిలివేయకూడదని, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగిం చేందుకు నీరు, ఇసుక వంటి వాటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండపాల వద్ద జనసమ్మర్థాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద నిర్వాహకులు, వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.

**నిమజ్జనంలోనూ నిబంధనలు తప్పనిసరి**

గణేష్ నిమజ్జనం సమయంలో కూడా డీజేలకు అనుమతి లేదని ఏసీపీ స్పష్టం చేశారు. పోలీసు శాఖ సూచించిన మార్గాలు, సమయపట్టిక ప్రకారం నిమజ్జనం నిర్వహించుకోవాలని, ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి వెళ్లే సమయంలో వాహనాలపై పరిమితికి మించి వ్యక్తులను ఎక్కించుకోవద్దని, చిన్నారులు, ఈత రాని వ్యక్తులు చెరువులు, నీటి వనరుల వద్దకు వెళ్లకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పోలీసులకు మండప నిర్వాహకులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. నిబంధన లకు విరుద్ధంగా కార్యక్రమాలు నిర్వహించినా, పోలీసుల సూచనలు పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి, శాంతి, సోదరభావంతో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఏసీపీ సదానందం సూచించారు. ఈ సమావేశంలో సీఐ శ్రీధర్, ఎస్సై లక్ష్మారెడ్డి, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి

## బిజెపి జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్ రావు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర సర్కిల్ సెప్టెంబర్ 11**




కీసర మండలంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస రావు ప్రభుత్వ అధికారులని కోరారు. సర్ ప్రక్రియ లో డ్రాఫ్ట్ లిస్టులో పెద్ద మొత్తం లో నోటీసులు రావడంతో ప్రజలు అయోమయానికి గురయ్యే ప్రమాదం ఉందని అదేవిదంగా నోటీసులు వచ్చిన వారికి సమాచారం తెలిసేలా వారి జాబితాని ప్రతిగ్రామంలో ప్రదర్శించాలని కోరారు. వచ్చిన నోటీసులకి ఎలాంటి పత్రాలు అందించాలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డబల్ ఓట్లు, చనిపోయిన ఓట్లు,అక్రమ ఓటర్ల తొలగింపు కోసం ఎలక్షన్ కమిషన్ తీసుకోచ్చిన సర్ ప్రక్రియని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు అపోహలు కల్పించడం మాని పారదర్శకంగా పూర్తయ్యేలా చూసి నిజమైన ఓటర్ల ఓటు కాపాడడంతో పాటు అక్రమ ఓట్లని తొలగించేందుకు కృషి చేయాలని కోరారు. హెల్ప్ లైన్ సెంటర్ లో కొత్త ఓటర్ల నమోదుకి ఫామ్ 6 పత్రాలు, పేరు, చిరునామా లో మార్పులు చేర్పులకి ఫామ్ 8 పత్రాలు అందించి వాటి పై ప్రజలకి అవగాహన కల్పించాలని కోరారు.

# ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని స్థానికులు ఆందోళన



**సూర్యాపేట / హుజుర్ నగర్, సెప్టెంబర్ 11. మీడియా టుడే :**

సెల్ టవర్ నిర్మాణం వల్ల ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడు తుందని ఆందోళన వ్యక్తం చేస్తూ పురపాలక సంఘం కమిషనర్, చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అయితే ఏరియా ఆసుపత్రి, నివాస ప్రాంతానికి సమీపంలో టవర్ నిర్మాణాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పురపాలక సంఘం కమిషనర్, చైర్మన్‌కు స్థానికులు లిఖితపూర్వకంగా దరఖాస్తు సమర్పించారు. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే నిర్మాణ పనుల గురించి సంబంధిత కాంట్రాక్టర్‌ను ప్రశ్నించగా, మాకు అన్ని అనుమతులు ఉన్నాయి, పనులు ఆపేది లేదు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# కేటీఆర్ చేతుల మీదుగా సీడ్ గణపతి పంపిణీ ప్రారంభం

## చిర్రా రవీందర్ యాదవ్ పై కేటీఆర్ ప్రశంసలు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 13:**



పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు వినాయక చవితి వేడుకలను ప్రకృతి హితంగా నిర్వహించాలనే లక్ష్యంతో చిర్రా రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన సీడ్ గణపతి విగ్రహాల పంపిణీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణానికి హాని కలిగించని విధంగా రూపొందించిన సీడ్ గణపతి విగ్రహాలను ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. పర్యావరణం పట్ల అవగాహనా కల్పించడం అనేది మంచి నిర్ణయం అని కేటీఆర్ కొనియాడారు.ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ పై కేటీఆర్ ప్రశంసలు కురిపించారు.వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించే దిశగా ఈ కార్యక్రమం ప్రజల్లో స్ఫూర్తిని కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయ్యింది

**పటేల్ సైనిక చర్య వల్ల కాదు మండల సహాయ కార్యదర్శి : ఎల్లంకి మహేష్**

**10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, 3 వేల గ్రామాలను విముక్తి చేసింది కమ్యూనిస్టులే**

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 11**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేంద్రంలోని వేములకొండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ పులిపలుపుల రామ లక్ష్మయ్య, కేశిరెడ్డి అనంతరెడ్డి, నీలం చెన్నయ్య, కాడి గళ్ళ సాయిలు, ఎం.డి ఖాజామైనోద్దీన్ ల అమరవీరుల స్థూపానికి పూలమల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ ఆనాటి నిజాం నిరంకుశ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టులు సెప్టెంబర్ 11 న సాయుధ పోరాటానికి రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్ధుమ్ మోహినోద్దీన్ లు పోరాటానికి పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది మృత వీరులు నేలకువరిగారు. ఆనాటి నిజాం నిరంకుశ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు నడిపిన మహత్తర పోరాటంతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన కమ్యూనిస్టులని 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ భారత్లో విలీనం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి, గ్రామ శాఖ కార్యదర్శి పులి పల్పుల మల్లేశం, తాలూకా యాదగిరి, చంద్రగిరి చంద్రయ్య, బుంగ చక్రపాణి, తాలూకా నర్సమ్మ, కాడిగాళ్ల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంకు వార్షికోత్సవ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 11:**
రాయికల్ పట్టణంలో గాయత్రి బ్యాంకు 26సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, డిపాజిటర్లు, కస్టమర్ల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు 26సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. రాయికల్ బ్రాంచ్ ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ఖాతాదారులు, డిపాజిటర్లు, కస్టమర్లు అందించిన సహకారంతో బ్యాంకు విశేష అభివృద్ధి సాధించిందని... ఇప్పటివరకు సుమారు రూ.100 కోట్ల మేర టర్నోవర్ సాధించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా కస్టమర్లకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించేందుకు కృషి చేస్తామని...బ్యాంకు అందిస్తున్న వివిధ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, డిపాజిటర్లు, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించాలి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 11:**
రాయికల్ మండలం మైతాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో మట్టి గణపతులను తయారు చేయించారు. ఇంటి వద్ద మట్టి గణపతులు పూజించి.. పర్యావరణం కాపాడాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. గ్రామంలో కూడా మట్టి వినాయకులు పూజించాలని ప్రజలు చెప్పాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వేముల మధు, ఉపాధ్యాయులు కల్వకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం, కొండూరి రజినీకాంత్, రాపర్తి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువ నిర్మించాలని వినతి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 11:**
రాయికల్ పట్టణం ఒకటవ వార్డులోని కుమ్మర శాలివాహన సేవా సంఘం సభ్యులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు మురుగు కాలువ నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ సంఘ భవనం ముందర మురికి కాలువ లేకపోవడంతో మురుగు నిలిచి దుర్వాసన వస్తుందని... కాలనీలోని నివాసాల నుంచి వచ్చే మురుగు వెళ్లేందుకు సరైన కాలువ లేకపోవడంతో నిల్వ ఉంటోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు విచారణ చేపట్టి త్వరగా మురికి కాలువను మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని కమీషనర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రసాద్, కొత్తపల్లి వినోద్, హనుమాండ్లు, గంగరాజం, శివరాజం, రాజేశం, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల అర్చకుల ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 11:**
రాయికల్ పట్టణంలోని గుడికోటలో శుక్రవారం ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఇందులో రాయికల్ అర్బన్ అధ్యక్షులుగా మంగోలి సతీష్ శర్మను, రూరల్ అధ్యక్షులుగా కాకుస్తం వెంకట కృష్ణమాచార్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆలయంలో నిత్యం ధూప దీప నైవేద్యం చేయడం వల్ల గ్రామంలో అభివృద్ధి, ప్రజలకు ఆయురారోగ్యాలు, పాడిపంటలు, సకాలంలో వర్షాలు కురుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కన్వీనర్ నాగరాజు మహేంద్ర చార్య, దేశ్ముఖ్ ఫణీంద్ర శర్మ, ప్రచార కార్యదర్శి బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఏటూరి ఆంజనేయ చారి, జిల్లా పట్టణ అధ్యక్షులు పెరంబుదూరి కిరణ్ కుమార్, వివిధ గ్రామాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు యువత దూరంగా ఉంటూ జాతీయ భావనలు పెంపొందించుకోవాలి

### వి.హెచ్.పి, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' అవగాహన సదస్సు





**రాయికల్:మీడియా టుడే: సెప్టెంబర్ 11:**
యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జాతీయభావంతో దేశ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బజరంగ్ దళ్ జగిత్యాల జిల్లా రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రణతి జూనియర్ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన, మార్గదర్శక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత ఆరోగ్యంతో పాటు వారి విద్య, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. వ్యసనాల కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన, వ్యసనరహిత యువతను అందించడమే 'నషా ముక్త్ భారత్ అభియాన్' లక్ష్యమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఎస్ఐ సైఫుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ బందెల తిరుపతి, శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ వినయ్, మండల కో-కన్వీనర్ రాజు, కళాశాల ప్రముఖ్ వరుణ్, రవి కిరణ్, ప్రశాంత్, అజయ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు లేకుండా చూడాలి

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 11:**
రాయికల్ మండలం ఒడ్డెలింగపూర్ సెక్షన్ పరిధిలోని రైతులు శుక్రవారం ఒడ్డెలింగపూర్ విద్యుత్ కేంద్రం ముందు బైఠాయించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని నిరసన చేపట్టారు. వ్యవసాయానికి ఆరు గంటల విద్యుత్ కూడా అందడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి సంఘీభావంగా నిరసనలో పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ముద్దం నారాయణ, బానోత్ రమేష్, శ్రీకాంత్, దారావత్ శ్రీనివాస్, అనుపురం రవీందర్, సుధాకర్, రమణయ్య, ముంజం చిన్నరెడ్డి, కదూర్ల భూమయ్య, అంబ్రియ నాయక్, బల్సు సురేష్, లింగారెడ్డి, జాటోత్ రాజు, లింగారెడ్డి, అల్లాల అంజిత్, అలల్లా అజయ్, అనుపురం నారాయణ, సల్లూరి వెంకటేష్, జనార్ధన్, కొత్తలా



మల్లయ్య,పల్లపు రజినీకాంత్, భూక్యా శంకర్, భూక్యా నరేష్, భూక్యా నందు,భూక్యా సంతోష్ నాయక్ మరియు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు




## ఉపాధ్యాయుల సమావేశం

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 11:**
రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎస్జీటీ టీచర్ల ఐక్యత సమావేశం జరిగింది. ఎస్జీటీల ఆత్మగౌరవం, ఐక్యత అనే అంశాలే ప్రధానంగా...నేటి ప్రస్తుత తరుణంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుల సమస్యల సాధనే లక్ష్యంగా చర్చ జరిగింది. ఇందులో మండలానికి చెందిన సుమారు 30మంది ఎస్జిటి ఉపాధ్యాయులు హాజరై భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో దొంగ జితేందర్, పల్లి రాజేందర్, పుర్రె శ్రీనివాస్, వేల్పుల గంగరాజం, తెడ్డు నరేష్, గుర్రం సత్యనారాయణ, గొల్లపల్లి రాజేశం, ఊసకోల రాము, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓలకు రూ. 20 వేల గౌరవ వేతనం ఇవ్వాలి

**సీఐటీయూ డిమాండ్ - తహసీల్దార్‌కు బిఎల్ఓల వినతిపత్రం సమర్పణ**

**16 ఏళ్లుగా వెట్టిచాకిరీ చేయించుకుంటూ గౌరవ వేతనం ఎగ్గొడతారా?**

**పనికి తగ్గ ప్రతిఫలం ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

**గరిడేపల్లి, సెప్టెంబర్ 11: మీడియా టుడే:**
గత 16 సంవత్సరాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు నమ్మకమైన వారధిగా సేవలందిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్ల (బిఎల్ఓ) పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని, తక్షణమే వారికి నెలకు రూ. 20,000 గౌరవ వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్ డిమాండ్ చేశారు. శు క్రవారం గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బిఎల్ఓలు తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.?ఈ సందర్భంగా ఎస్.కె. యాకూబ్ మాట్లాడుతూ, బిఎల్ఓలుగా విధులు నిర్వహిస్తున్న నిరుపేద కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభంలో నామమాత్రంగా ఇచ్చే రూ. 1,000 నుండి రూ. 1,500 అలవెన్స్ తప్ప, ఆ తర్వాత ఒక పైసా కూడా పెంచకుండా ప్రభుత్వం వారి శ్రమను దోచుకుంటోందని విమర్శించారు. అనేక రాజకీయ ఒత్తిళ్లు, సవాళ్ల నడుమ రోజుకు 12 గంటల పాటు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ, ప్రభుత్వ గుర్తింపు నోచుకోకపోవడం దారుణ మన్నారు. ?బిఎల్ఓల ప్రధాన డిమాండ్లు,? తక్షణ వేతనం: రోజుకు 12 గంటలు కష్టపడుతున్న ప్రతీ బిఎల్ఓకు నెలకు రూ. 20,000 గౌరవ వేతనం చెల్లించాలి.?ఉద్యోగ భద్రత: సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న బిఎల్ఓలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.?శ్రమకు తగ్గ గుర్తింపు: పని భారానికి, రాజకీయ ఒత్తిళ్లకు తగినట్లుగా పూర్తిస్థాయి సౌకర్యాలు మరియు వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి.?ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ కష్టాలను గు గుర్తించి, డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మరియు బిఎల్ఓ ప్రతినిధులు రావుల వెంకన్న గౌడ్, ఎ. ఉమ, సైదమ్మ, ఎస్. నర్సిరెడ్డి, జయమ్మ, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రెడ్డి గట్టు శేషయ్య స్తూపంకు సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ బోలగాని సత్యనారాయణ పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం భూస్వామ్య,నిరంకు శపాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర ప్రజా ఉద్యమమని అన్నారు. ఈ ప్రాంతంలో రావి నారాయణరెడ్డి రెడ్డిగటు శేషయ్య వంటి మహనీయుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ప్రజల హక్కులు, భూమి, ఉపాధి, విద్య, వైద్యం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మోటకొండూర్ మండల కార్యదర్శి కామ్రేడ్ గాదగాని మాణిక్యం మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఆలేటి బాలరాజు మోటకొండూర్ గ్రామ శాఖ సహాయ కార్యదర్శులు జీవిలికపెల్లి పాండు బీరకాయల మధు సిపిఐ పార్టీ మోటకొండూర్ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు దామెర లక్ష్మి ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పార్టీ నాయకులు బీరకాయ సిద్దుల కుమారస్వామి ఎర్ర కృష్ణయ్య జివిలికపల్లి నాగరాజు జివిలికపల్లి నరసింహులు కొరుటూరి నరసింహ ఎత్తరు యాదగిరి బుడిగే సిద్దయ్య వడ్డేబోయిన బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103